ఈనాడు

THE LARGEST CIRCULATED TELUGU DAILY

కరీంనగర్ 17-7-2019 బుధవారం సిటీ సంపుటి 45 సంచిక 338

రూ. 6-50. పేజీలు 14+16 www.eenadu.net

Karimnagar, Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru, Mumbai, Delhi

ఈఎస్‌ఐ... అవినీతికి సై

నిర్ధారణ పరీక్షల కిట్‌లలో కొను'గోల్‌మాల్'

- వినియోగంపై లెక్కాపత్రాల్లేవు
- ఈఎస్‌ఐ ఆసుపత్రుల్లో అవసరాలకు మించి కొనుగోళ్లు
- నిబంధనలకు పాతరేసిన అధికారులు
- అంతర్గత విచారణలో వెలుగులోకి
- రూ.21 కోట్లు అక్రమంగా చెల్లించినట్లు గుర్తింపు
- అనిశాతో సమగ్ర దర్యాప్తునకు ఆదేశాలు
- మూడు రోజులుగా ఈఎస్‌ఐ సంచాలకుని కార్యాలయంలో సోదాలు

ఈనాడు, హైదరాబాద్: ఈఎస్‌ఐ రాష్ట్ర కార్యాలయంలో మరో అవినీతి బాగోతం వెలుగులోకి వచ్చింది. కొందరు ఉన్న తాధికారులు చేతివాటం ప్రదర్శించారు. ఔషధ కొనుగోళ్లలో నిబంధనలకు పాతరేశారు. ఈఎస్‌ఐ ఆసుపత్రులు, డిస్పెన్సరీల్లో నిర్ధారణ పరీక్షల కిట్‌లను అవసరానికి మించి కొన్నట్లుగా అంతర్గత విచారణలో తేలింది. ప్రభుత్వ వైద్య సంస్థలకు సరఫరా చేసే ధరలకే కొనుగోలు చేయాల్సి ఉండగా.. అంతకు మించిన ధరలకు కొన్నారు. 2015-2019 వరకూ కేవలం ఈ కిట్‌ల కోసమే దాదాపు రూ.21 కోట్ల మేరకు అదనంగా చెల్లించినట్లు అంతర్గత విచారణాధికారి ప్రభుత్వానికి నివేదించారు. ఈ నేపథ్యంలో కార్మిక ఉపాధి శిక్షణ శాఖ ముఖ్యకార్యదర్శి శశాంక్ గోయల్ సమగ్ర దర్యాప్తునకు ఆదేశించారు. అవినీతి నిరోధక శాఖ(అనిశా)కు బాధ్యతలు అప్పగించారు. మూడు రోజులుగా సికింద్రాబాద్‌లోని ఈఎస్‌ఐ రాష్ట్ర కార్యాలయంలో అనిశా అధికారులు సోదాలు చేపట్టారు. మంగళవారం వలు కీలక దస్త్రాలను స్వాధీనపర్చుకున్నారు. ...మిగతా 2లో

- కేంద్ర ఔషధ గోదాములో మందులను సరఫరా చేసినప్పుడు నామాలు చేయాల్సి ఉండగా నిబంధనలను పాటించడంలేదు. అసలు ఎన్ని ఔషధాలున్నాయనే లెక్కా పత్రం కూడా సరిగ్గా నిర్వహించడంలేదు.
- కొన్ని మందులకు ఇటు కేంద్ర ఔషధ గోదాములో అటు ఈఎస్‌ఐ డిస్పెన్సరీల్లో కూడా నామాలు చేయలేదు. ఈఎస్‌ఐ సంయుక్త సంచాలకుల కార్యాలయంలో మాత్రం సమాచారం ఉంది.
- కొన్ని రకాల ఔషధాలను ఏడాదికి సరిపడేంత నిల్వనూ ఒకేసారి కొనేందుకు ఉత్తర్వులిచ్చారు. సరఫరా సంస్థ మాత్రం విడతల వారీగా సరఫరా చేసింది.

మంగళవారం దక్షిణ ముంబయిలోని డోంగ్రీ ప్రాంతం తండెల్ వీధిలో పురాతన భవనం శిథిలాల నుంచి చిన్నారిని రక్షిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

పేకమేడలా కూలిన వందేళ్ల భవనం

ముంబయిలో 11 మంది దుర్మరణం

- శిథిలాల కింద మరో 40 మంది ఉన్నట్లు అనుమానం 2లో

ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా బిశ్వభూషణ్

- ఒడిశా భాజపా నేత
- అయిదుసార్లు ఎమ్మెల్యే, ఒకసారి మంత్రిగా పనిచేసిన అనుభవం

ఈనాడు, దిల్లీ: ఆంధ్రప్రదేశ్‌కు కొత్త గవర్నర్ నియమితులయ్యారు. ఒడిశాకు చెందిన భాజపా నేత, మాజీ మంత్రి బిశ్వభూషణ్ హరిచందన్‌ను నవ్యాంధ్ర గవర్నర్‌గా నియమిస్తూ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని సెక్షన్ 7 ప్రకారం ఐదుటివరకూ ఐదురాష్ట్రాలకు ఉమ్మడి గవర్నర్‌గా నరసింహన్ కొనసాగుతూ వచ్చారు. 85 ఏళ్ల బిశ్వభూషణ్ హరిచందన్ 1971లో భారతీయ జనసంఘ్‌లో చేరి ఆ పార్టీ జాతీయ కార్యనిర్వాహక సభ్యుడిగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 1975 ఎమర్జెన్సీ సమయంలో మీసా చట్టం కింద జైలుకెళ్లారు. భాజపా ఏర్పడిన తర్వాత ఆ పార్టీలో చేరి 1980 నుంచి 1988 వరకు ఒడిశా భాజపా అధ్యక్షుడిగా పనిచేశారు. 1988లో జనతాపార్టీలో చేరి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సేవలందించారు. 1996లో తిరిగి భాజపాలో చేరారు. న్యాయ విద్యలో పట్టభద్రుడైన తయిన భాజపా-బీజేడీ సంకీర్ణ ప్రభుత్వంలో తొమ్మిదేళ్ల (రెండు పర్యాయాలు) మంత్రిగా సేవలందించారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. హరిచందన్ రచయిత కూడా. శేష ర్యుల్, ఆస్తిశిలా, రాజాప్రతాప్, మానసి, మారు బజార్ తదితర పుస్తకాలు రచించారు.

ప్రధానికి కృతజ్ఞతలు : హరిచందన్

తనకు గవర్నర్‌గా అవకాశం కల్పించినందుకు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు అమిత్ షా, ధర్మేంద్ర ప్రధాన్‌లకు హరిచందన్ కృతజ్ఞతలు తెలిపారు. ...మిగతా 2లో

జీవితాంతం టోల్ కట్టాల్సిందే

మంచి రహదారులు కావాలంటే సొమ్ము చెల్లించాలి కదా..

ఆర్టీసీ బస్సులకు మినహాయింపుపై పరిశీలన

లోక్‌సభలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి

దిల్లీ: ప్రజలకు మంచి రహదారులు కావాలంటే వాళ్లు టోల్ రుసుము కట్టాల్సిందేనని, ప్రభుత్వం వద్ద తగినన్ని నిధులు లేనందున టోల్ వ్యవస్థ కొనసాగుతుందని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. లోక్‌సభలో మంగళవారం ఆయన ఈ విషయంపై మాట్లాడారు. ...మిగతా 2లో

సీపీఎస్ రద్దుపై నీలినీడలు

- ఉద్యోగుల ఆశలపై కేంద్రం నీళ్లు
- రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయమే కీలకం

ఈనాడు, హైదరాబాద్: ప్రభుత్వ ఉద్యోగులకు ప్రస్తుతం అమల్లో ఉన్న భాగస్వామ్య పింఛను విధానాన్నే (సీపీఎస్) కొనసాగిస్తామని, 2004కి ముందున్న పాత పింఛను విధానాన్ని (ఓపీఎస్) పునరుద్ధరించేట్టే అవకాశమే లేదని కేంద్ర ప్రభుత్వం సోమవారం లోక్‌సభలో లిఖిత పూర్వకంగా ఇచ్చిన సమాధానం ఉద్యోగుల ఆశలపై నీళ్ల చల్లినట్లైంది. ఓపీఎస్ కోసం దీర్ఘకాలికంగా ఆందోళనలు, ఉద్యమాలు జరుగుతున్నా కేంద్ర నిర్ణయంలో మార్పు రాకపోవడంపై ఉద్యోగ వర్గాల్లో ఆసంతృప్తి వ్యక్తమవుతోంది.

ఇదీ విధానం

దేశంలో అయిదు దశాబ్దాలు కొనసాగిన పింఛను విధానం స్థానంలో కొత్త విధానాన్ని 2004 జనవరి నుంచి కేంద్రం అమల్లోకి తెచ్చింది. ఉద్యోగి వాటా, కేంద్రం వాటాను మార్కెట్లో పెట్టుబడిగా పెట్టి వచ్చే లాభాల ఆధారంగా పింఛను పథకాన్ని అమలు చేస్తున్నారు. ఉద్యోగులు జీతంలో పదిశాతాన్ని చెల్లిస్తుంటే, కేంద్రం లేదా రాష్ట్రం అంతే మొత్తాన్ని జమచేస్తోంది. సొమ్మును ప్రభుత్వ బాండ్లు, కార్పొరేట్ బాండ్లు, తక్కిట్లలో పెడతారు. మూడేళ్ల కనీస వ్యవధి ఉంటుంది. వ్యవధి తీరిన తర్వాత వచ్చిన మొత్తంపై పన్ను రహిత భాగాన్ని కేంద్రం 40% నుంచి 60%కి పెంచింది. సెక్షన్ 80సి కింద పన్ను మినహాయింపు ప్రయోజనాన్ని ...మిగతా 2లో

రాష్ట్రంపైనే ఆశలు

కేంద్రం నుంచి ఆశించిన స్పందన లేకపోవడంతో రాష్ట్ర నిర్ణయం కీలకంగా మారింది. ఇప్పటికే ఏపీ ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేస్తామని ప్రకటించింది. అమలు సాధ్యాసాధ్యాలపై ఒక కమిటీని నియమించింది. తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞాపనలు వచ్చినా దీనిపై ఇప్పటి వరకు స్పష్టమైన నిర్ణయం తీసుకోలేదు.

ఆకలి లోకం.. ఊబకాయం

- ప్రపంచంలో 82 కోట్ల మందికి క్షుద్బాధ
- 100 కోట్ల మంది ఊబకాయులు
- ఐక్య రాజ్య సమితి తాజా నివేదికలో వెల్లడి 9లో

తెలంగాణకు గిరిజన వర్సిటీ ఏది?

రాజ్యసభలో నిలదీసిన తెరాస ఎంపీ కేశవరావు

14లో

ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురు యువకుల దుర్మరణం

14లో

కలసిఉంటే కలదు సుఖం

- దేశంలోనే ఎక్కువమంది దంపతులున్నది ఆంధ్రప్రదేశ్‌లో 13లో
- ఐదో స్థానంలో తెలంగాణ

దేశంలో అత్యధిక సంఖ్యలో దంపతులున్న రాష్ట్రాల్లో తెలుగు రాష్ట్రాలు ముందు వరసలో నిలిచాయి. ఈ జాబితాలో తెలంగాణ ఐదో స్థానంలో నిలవగా.. ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉంది. తెలంగాణకు చెందిన మగవారిలో 48.1% ఆడవారిలో 52.1% మంది వివాహాలు చేసుకున్నవారు ఉన్నారు. అత్యధిక మంది వివాహితులున్న ఆంధ్రలో... జీవిత భాగస్వామిని కోల్పోయినవారు, లేక వారి నుంచి ఎడబాటుకు గురైనవారు (డబ్ల్యూడీఎస్) కూడా ఎక్కువే. దేశ జనాభాలో జలంటీవారు 3.7% కాగా, ఆంధ్రప్రదేశ్‌లో 5.1%, తెలంగాణలో 4.7% మంది ఉన్నారు. శాంపిల్ రిజిస్ట్రేషన్ సర్వే (ఎస్ఆర్ఎస్)-2017 గణాంకాల విశ్లేషణలో ఇలాంటి ఎన్నో ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి.

ఇదీ సంగతి!

నారుమడి కోసం నాగలి పట్టి..

పంటలు పండించేందుకు రైతన్న ఎన్ని కష్టాలైనా పడతాడనేందుకు నిదర్శనం ఈ చిత్రం. భూపాలపల్లి మండలం కొంపల్లి శివారులో మిరప నారు కోసం ఓ రైతు మంగళవారం ఇలా తన అన్న కుమారుడితో కలిసి నాగలితో దుక్కి దున్నుతూ కనిపించారు. ఇప్పటికే వర్షాలు ఆలస్యం కావడంతో.. భారమంతా వరుణ దేవుడిపై వేసి రైతులు పనుల్లో నిమగ్నమవుతున్నారు.

– ఈనాడు డిజిటల్, జయశంకర్ భూపాలపల్లి

పుర పోరుకు సమాయత్తం

నేడు మంత్రిమండలి సమావేశం 2లో

రేపు, ఎల్లుండి శాసనసభ ప్రత్యేక సమావేశాలు

ప్రెజెంట్ సార్!

- ఆగస్టు నెలంతా హాజరు మాసోత్సవం
- సర్కారు బడుల్లో విద్యార్థుల హాజరు పెంపే లక్ష్యం
- విద్యాశాఖ సమాయత్తం

ఈనాడు, హైదరాబాద్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెరగాలంటే.. తొలుత విద్యార్థుల హాజరు శాతం పెరగాలి. ఈ లక్ష్యంతో విద్యాశాఖ రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున హాజరు ఉద్యమాన్ని ప్రారంభిస్తోంది. విద్యార్థుల హాజరు ప్రాముఖ్యాన్ని వివరిస్తూ దీన్ని ఓ ఉద్యమంలా తల్లిదండ్రులకీ తీసుకెళ్లబోతోంది. ఈ కార్యక్రమానికి 'హాజరు మాసోత్సవం'గా నామకరణం చేశారు. ఆగస్టు నెలంతా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

ప్రస్తుతం సగటున రోజుకు 20-25 శాతం మంది విద్యార్థులు తరగతులకు గైర్హాజరు అవుతున్నారని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో గైర్హాజరు శాతాన్ని బాగా తగ్గించి, చదువుపై విద్యార్థుల్లో మరింత ఆసక్తి పెంచాలనేది విద్యాశాఖ ఉద్దేశం. "తమ పిల్లలు ప్రతిభావంతులు కావాలని అందరు తల్లిదండ్రులు కోరుకుంటారు. అది నెరవేరాలంటే విద్యార్థులు క్రమం తప్పకుండా బడికి రావాలి. తరగతులకు తరచూ గైర్హాజరయ్యేవారు చదువులో వెనకబడతారు" అని నిపుణులు సూచిస్తున్నారు. హాజరు ప్రాముఖ్యంపై విద్యార్థులు, తల్లిదండ్రులలో అవగాహన పెంచాలంటే ఓ ఉద్యమంలా బలంగా సమాజంలోకి తీసుకెళ్లాలని విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ బి.జనార్దన్‌రెడ్డి భావిస్తున్నారు.

- విద్యా విధానంలో మార్పులపై ఈ నెల 31 లోపు గ్రామాల్లోని విద్యావంతులు, తల్లిదండ్రులు, యువతతో చర్చిస్తారు. హాజరు మహోత్సవం కార్యక్రమాన్ని వివరిస్తారు.
- ఈ ఉద్యమంలో తల్లిదండ్రులు, స్వయం సహాయక సంఘాలు, విద్యపై పనిచేసే స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేస్తారు. రాష్ట్రవ్యాప్తంగా లక్ష ద్వాక్రా సంఘాలు పాల్గొనున్నాయి.
- విద్యార్థులు ఎందుకు బడికి రావడం లేదు. వారికి ఉన్న సమస్యలు ఏమిటనే వివరాలు సేకరిస్తారు.
- నిత్యం పాఠశాలలకు హాజరయ్యే పిల్లల పేర్లు బోర్డులపై రాసి ప్రోత్సహిస్తారు. సంవత్సరం మొత్తం హాజరైన వారికి దాతల సహాయంతో సైకిళ్లు వంటి బహుమతులు అందిస్తారు.
- ప్రతి తరగతిలో 5 ముఖ్యమైన అంశాలపై విద్యార్థులతోనే కమిటీలు ఏర్పాటు చేస్తారు. అందులో ఒకటి ఆరోగ్యం-పరిశుభ్రత. అనారోగ్య కారణాలతో విద్యార్థులు బడికి రాని పరిస్థితులు ఉంటున్నందున వారికి అవసరమైన వైద్య పరీక్షలపై దృష్టి సారిస్తారు.

మంగళవారం దక్షిణ ముంబయిలోని డోంగ్రీ ప్రాంతం తండెల్ వీధిలో పురాతన భవనం కుప్పకూలిన ప్రాంతంలో కొనసాగుతున్న సహాయక చర్యలు ★ శిథిలాల నుంచి మృతదేహాన్ని వెలికితీస్తున్న సహాయక సిబ్బంది

నేటి నుంచి రెండో విడత
వైద్య విద్య ప్రవేశాలు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రభుత్వ మైనేతర వైద్య కళాశాలల్లో కన్వీనర్ కోటాలో ఎంబీబీఎస్, బీడీఎస్ వైద్యవిద్య సీట్ల భర్తీ ప్రక్రియను బుధవారం నుంచి చేపట్టనున్నారు. కన్వీనర్ కోటాలో తొలి విడత ప్రక్రియలో ఎంబీబీఎస్ 220, బీడీఎస్ 180 సీట్లు మిగలడంతో.. ఈ సీట్లను రెండో విడతలో భర్తీ చేయనున్నారు. బుధవారం ఉదయం 8 గంటల నుంచి వెబ్‌ఆప్షన్ల ఎంపికకు అవకాశం కల్పిస్తారు. 19 మధ్యాహ్నం వరకు దర ఖాస్తుకు గడువు ఇచ్చి, అదే రోజు రాత్రి ఫలితా లను విడుదల చేస్తారు. ఈ నెల 6న ప్రకటించిన అర్హులైన అభ్యర్థుల జాబితాలో చోటు దక్కిన వారు మాత్రమే రెండో విడత ప్రవేశాలకు దర ఖాస్తు చేసుకోవాలని కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యా యయం మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. అభ్యర్థులు ప్రాధాన్య క్రమంలో వెబ్‌ఆప్ష న్లను ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది. రెండో విడ తలో సీట్లు పొందిన అభ్యర్థులు కేటాయించిన కళా శాలల్లో చేరడానికి ఈ నెల 24 వరకు తుదిగడు వుగా నిర్ణయించే అవకాశాలున్నాయి. అఖిల భారత కోటాలో మిగిలిన సీట్లను ఈ నెల 25న రాష్ట్రానికి ఇవ్వనుండటంతో.. ఆ సీట్లనూ, రెండో విడతలో మిగిలిన వాటిని కలిపి మూడో విడత ప్రవేశాల్లో భర్తీచేస్తారు. రెండో విడత కన్వీనర్ కోటా ప్రవేశాల అనంతరం యాజమాన్య కోటాలో నిర్వహిస్తారు. ఆ కోటాలో తొలి విడత తర్వాతే మూడో విడత కన్వీనర్ కోటా ప్రవేశాలు జరిగే అవకాశాలు ఉన్నాయంటున్నారు. ఈ లెక్కన వచ్చే నెల తొలివారంలో కన్వీనర్ కోటాలో మూడో విడత ప్రవేశాలు జరగవచ్చు.

ఈనాడు 1889 - 2019 మహోన్నత 150 అడుగుల ఎదుగు

శిక్షల్లో కాదు, రక్షణలో!

ప్రభుత్వాల నిజమైన అధికారం– కఠినమైన శిక్షలు విధించి, పౌరులను కట్టడి చేయటంలో ఉండదు. ఈ ప్రపంచం సాగించే దాడుల నుంచి, రక్షణ నుంచి పౌరులను ఎలాగైన రక్షించుకోవాల్సిన తపన, సామర్థ్యంలో ఉంటుంది.

– మహత్మా గాంధీ

కూలిన వందేళ్ల భవనం

ముంబయి – న్యూస్‌టుడే

దక్షిణ ముంబయిలోని డోంగ్రీ ప్రాంతంలో వందేళ్ల నాటి నాలుగంతస్తుల భవనం మంగళవారం కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో 11 మంది మృతి చెందగా, 8 మంది గాయపడ్డారు. మరో 40 మంది వరకు శిథిలాల కింద చిక్కుకున్నట్లు భావిస్తున్నారు. మృతుల్లో నలుగురు మహిళలు, ఓ చిన్నారి ఉన్నట్లు అధికారులు తెలిపారు. తండెల్ వీధిలో నిత్యం రద్దీగా ఉండే ఇరుకైన వీధిలో ఉన్న ఈ భవనంలో 10-15 వరకు కుటుంబాలు నివసిం ఉంటున్నాయి. కుప్పకూలిన అనంతరం భవనంలో కొంత భాగం అలాగే ఉండిపోయింది. పోలీసులు, అగ్నిమాపక, ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నారు. ఇరుగ్గా ఉండ టంతో పాటు, మంత్రులు సహా పలువురు రాజ కీయ నాయకులు ఆళ్లకికి చేరుకోవడంతో శిథిలా లొలగించి, సహాయక చర్యలకు ఇబ్బందులు ఎదు రయ్యాయి. దీంతో స్థానికుల మానవహారంలా ఏర్పడి ఇటుకలను, శిథిలాను తొలగించేందుకు సహకరించారు. భవనం శిథిలావస్థలో ఉన్నందున అవసరమైన చర్యలు చేపట్టాలంటూ అందులో నివ సిస్తున్నవారు చాలాకాలంగా గృహనిర్మాణ అధికారు లకు కోరుతున్నప్పటికీ పట్టించుకోలేదని కాంగ్రెస్ నేత ఒకరు ఆరోపించారు. కుప్పకూలిన భవనం దాదాపు వందేళ్ల నాటిదేనని, అయితే అది శిథిల స్థ భవనం జాబితాలో లేదని.. దాని పునర్నిర్మాణం కోసం ఓ డెవలపర్‌కు ఇచ్చినట్లు ముఖ్య మంత్రి దేవేంద్ర ఫడణవిస్ తెలిపారు.

బిడ్డలను కాపాడి.. మృత్యుఒడికి అమ్మ

బిడ్డలకోసం అమ్మ ఎంతకైనా తెగిస్తుందని మరో సారి రుజువైంది. భవనం మూడో అంతస్తులో నివాసం ఉంటున్న సాదియ తన ప్రాణాలు పణంగా పెట్టి ఇద్దరు పిల్లలను కాపాడుకున్నారు. బిడ్డలకు భోజనం తీసుకెళ్తుండగా ఆమె వంట గదిలోకి వెళ్లిన సమయంలో భవనం కదిలినట్లు అనిపిం చడంతో ఒక్కసారిగా పిల్లలను ఆళ్లుక చేర్చుకుని, తన కళ్ల మధ్యలో పెట్టుకున్నారు. అంతలోనే భవనం గగ్గోరాం కూలిపోగా.. ఓ ఇనుపచువ్వ నేరుగా వచ్చి ఆమెపై పడటంతో మృతి చెందారు. దిన్నారుతిద్దరూ సురక్షితంగా బయటపడ్డారు.

ఈఎస్ఐ... అవినీతికి సై

(మొదటి పేజీ తరువాయి)

ఈఎస్ఐ ఆసుపత్రులకు సరఫరా చేసే ఔష ధాలు, నిర్ధారణ పరీక్షల కిట్లు, రసాయనాలు, వైద్య పరికరాల కొనుగోళ్లలో అక్రమాలు చోటు చేసుకుంటున్నట్లుగా ఏడేళ్లగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. టెండరు నిబంధనలను కాలదన్ని అంతర్గత ఒప్పందాలతో ప్రత్యేకంగా 'ఎంపిక' చేసిన సంస్థలకే అప్పగిస్తున్నారనే ఆరోపణలు మూడేళ్ల కిందట బయటకొచ్చాయి. ఇదే విషయాన్ని ఈ ఏడాది ఫిబ్రవరిలో నిమ్స్ వర్గాలు ధ్రువీకరించాయి. 2016-17, 2017-18, 2018-19 సంవత్సరాలలో ఎటువంటి టెండర్ కమిటీలను ఏర్పాటు చేయకుండా ఔషధాల కొన్నారని నిమ్స్ నివేదిక స్పష్టం చేసింది. బహి రంగ విపణి కంటే ఎక్కువ ధర పెట్టి ఔషధా లను కొంటున్నారని పేర్కొంది. ఈ నేపథ్యం లోనే నగర్‌నగర్ ఈఎస్ఐ ఆసుపత్రిలో స్పెష లిస్టుగ్రేడ్ సివిల్ సర్జన్ డాక్టర్ సి.గీతను ప్రత్యేక విచారణాధికారిగా ప్రభుత్వం నియమించింది. అంతర్గత విచారణ చేపట్టిన ఆమె నిర్ధారణ పరీక్షల కిట్‌ల కొనుగోలులో అక్రమాలు చోటు చేసుకున్నట్లుగా గుర్తించారు. మే 27న నివేది కను అందజేశారు. సంబంధిత సరఫరా సంస్థ లపై, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకో వాలని సిఫారసు చేశారు.

- ప్రభుత్వ ఆసుపత్రులకు నిర్ధారణ పరీక్షల కోసం కిట్‌లను, రసాయనాలను సరఫర చేస్తున్న తెలంగాణ రాష్ట్ర వైద్యసేవల మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ(టీఎస్ఎంఐఎస్ డీసీ) నిర్ధారించిన టెండర్ ధరల కంటే ఈఎస్ఐ ఆసుపత్రుల కోసం కొనుగోలు చేసిన ధరలు అధికంగా ఉన్నాయి.
- 'ట్రోపోనిన్' కిట్‌ను గుండె రక్తనాళాల్లో పూడి కలు ఏర్పడి గుండెపోటు సంకేతాలు వెలువ డినప్పుడు.. అత్యవసరంగా పరీక్షించడానికి వినియోగిస్తారు. అలాగే 'హెచ్‌బీఏ1సీ' కిట్‌ను 'హెమోగ్లోబిన్ ఏ1' అనే కలేయ ఇన్‌ఫె క్షన్‌ను గుర్తించడానికి వాడతారు. అత్యంత అరిదైన, అతి ముఖ్యమైన ఈ పరీక్షలను సాధారణంగా ఆసుపత్రుల్లోనే చేస్తుంటారు. డిస్పెన్సరీల్లో చేయరు. వీటి కొనుగోళ్లలోనూ అక్రమాలకు పాల్పడ్డారు.
- కేవలం రంగుకోసం సంబంధంలేని కార్యా యంలో మాత్రమే నిర్ధారణ పరీక్షల కిట్‌ల కొనుగోలు, నిల్వ సమాచారాన్ని పొందుపర్చి, క్షేత్రస్థాయిలో, కేంద్ర గోదాములోనే సంబంధిత సమాచారాన్ని పొందుపర్చలేదు.
- 2015-16 నుంచి 2017-18 వరకూ మూడే ళ్లలో హైదరాబాద్ సంయుక్త సంచాలకుల పరిధిలో సుమారు రూ.15 కోట్లు, వరంగల్ సంయుక్త సంచాలకుల పరిధిలో సుమారు రూ.11.86 లక్షల విలువైన ఔషధాల కొనుగో ళ్లలో అధిక మొత్తాలను గుర్తించినట్లుగా నివే దికలో పొందుపర్చారు.

మచ్చుకు కొన్ని కేంద్రాల్లో..

- ఉదాహరణకు శామీర్‌పేట ఈఎస్ఐ డిస్పెన్సరీకి 28.07.2015లో 20 ట్రోపోనిన్ కిట్లు, 15.10.2016లో 10 కిట్‌లను సరఫరా చేశారు. ఇక్కడ ట్రోపోనిన్ కిట్‌లను ఎన్నడూ వినియోగించలేదని ఈ డిస్పెన్సరీలో పనిచేసే ల్యాబ్ టెక్నీషి యన్ వెల్లడించారు. సమాచార హక్కుకింద లోనూ వినియోగించినట్లుగా సమాచారం చేయలేదు. అయితే అదే ల్యాబ్ టెక్నీషి యన్ 2016 జూన్, జులైల్లో 'ట్రోపోనిన్' కిట్‌లను వైద్యశిబిరాల్లో వినియోగించి నట్లు పేర్కొన్నారు. సాధారణంగా వైద్య శిబిరాల్లో ఈ కిట్‌లను వినియోగించరు.
- కోహెడ డిస్పెన్సరీలో 2016 ఏప్రిల్‌లో 24 హెచ్‌బీఏ1 ఏజీ కిట్‌లను, ఆదే ఏడాది మేలో 74 కిట్‌లను సరఫర చేయగా.. అన్నింటినీ వినియోగించగు గానీ ఒక్కదాని సమాచారమూ లేదు.
- బడీఏ బొల్లారంలోని ఈఎస్ఐ డిస్పెన్సరీకి 20 ట్రోపోనిన్ కిట్‌లను సరఫరా చేయగా.. వీటిని కూడా వైద్య శిబిరా ల్లోనే వినియోగించినట్లుగా అధికి వైద్యాధికారి పేర్కొన్నారు.
- బొంతపల్లి ఈఎస్ఐ డిస్పెన్సరీలోనూ 2015లో కేవలం 15 రోజుల వ్యవధిలో రెండు విడతలుగా మొత్తం 70 ట్రోపో నిన్ కిట్‌లను సరఫర చేయగా.. ఒక్క దాని వినియోగం కూడా వినిమయ సమాచార హక్కుకింద లేదు.
- చర్లపల్లి, జవీరాబాద్, మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్, కాటేదాన్, శామీర్ పేట, బడీఏ బొల్లారం, బొంతపల్లి, సదా శివపేట తదితర ఈఎస్ఐ డిస్పెన్సరీల్లో సాధారణంగా రోజూ వచ్చే ఓపీ సేవల కంటే అధికంగా నిర్ధారణ పరీక్షల కిట్‌లను వినియోగించారు.

సీపీఎస్ రద్దుపై నీలినీడలు

(మొదటి పేజీ తరువాయి)

పొందుపరిచి అనుమతించింది. జబీవల బడ్జెట్‌లో కేంద్రం తన వాటాను 14 శాతా నికి పెంచింది.

కొత్త పింఛను విధానాన్ని మొదటి నుంచి ఉద్యోగులు వ్యతిరేకిస్తున్నారు. అని ళ్రిలలో ఉన్న మార్కెట్‌లో పెట్టుబడుల రూపేణా పింఛను సొమ్మును పెట్టడం భావ్యం కాదని వాదిస్తున్నారు. సీపీఎస్ రద్దు చేయాలని అనేక రాజకీయ పార్టీలతో పాటు ఇటీవల ఉద్యమాలు జరుగుతున్నాయి. వీరు సీపీఎస్ రద్దు కోసం అన్ని రాజకీయ పార్టీ లను అభ్యర్థిస్తున్నారు. తెలంగాణలో భాజపా సీపీఎస్ రద్దుకు మద్దతు ఇచ్చింది. కానీ కేంద్రం తాజాగా ప్రస్తుత విధానం కొనసాగిస్తామనే స్పష్టం చేయడంతో ఉద్యో గులు నిరాశ చెందారు. దేశంలో ప్రస్తుతం ఈ పథకం కింద 40 లక్షల మంది ఉద్యో గులున్నారు.

కేంద్రం వైఖరి బాధాకరం

దేశవ్యాప్తంగా వ్యతిరేకత ఉన్నా కేంద్ర ప్రభుత్వం సీపీఎస్ రద్దుకు ముందుకు రాక పోవడం బాధాకరం. లక్షల మంది ఉద్యో గుల మనోభావాలకు అనుగుణంగా కేంద్రం వ్యవహరించాలి.

-కారం రవీందర్‌రెడ్డి, టీఎస్‌పీటీఎ అధ్యక్షుడు

అధ్యయనం అవసరం

సీపీఎస్ విధానాన్ని కేంద్రం పునఃసమీక్షించాలి. దీనివల్ల జరిగే పరిణామాలను పరిశీలించాలి. జాతీయ స్థాయిలో ఒక కమిటీ ద్వారా అధ్యయనం చేయించాలి. ఉద్యోగులకు ఏది మేలో దానిని అమలు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ సమస్య పరిష్కారానికి ముందుకు రావాలి. ఇప్పటికే ఉద్యోగ సంఘాల బకాస తరపున సీఎంకు విన్నవించాం.

– వి.మమత, టీజీటీ అధ్యక్షురాలు

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి

సీపీఎస్ రద్దుపై కేంద్రం చేతులెత్తేసినందున రాష్ట్ర ప్రభుత్వం దీనిపై నిర్ణయం తీసుకోవాలి. ఈ విధానం ఉద్యో గులకు ఆర్థిక భరోసా లేకుండా చేస్తోంది.

– పద్మాదారి, తెలంగాణ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు

నీరు కరవై.. చదువు దూరమై..

ఆదిలాబాద్ జిల్లా కేంద్రం.. కొలాం ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఏర్పడిన తీవ్ర నీటి కటకట విద్యార్థులకు శాపంగా మారింది. పాఠశాల పునఃప్రారంభం నుంచే నీటి సమస్య ఉండటంతో ఉపాధ్యాయులు సొంత ప్రవేశాలు కల్పించలేదు. కొందరు విద్యార్థులు వేరే పాఠశాలకు వెళ్లారు. ఇక్కడ 438 మంది ఉండగా 310 మంది చదువుకుంటున్నారు. మిగతా 128 మంది విద్యార్థులు నీటి సమస్య కారణంగా ఇంటి బాట పట్టారు. నిత్యం పాఠశాలకు ప్రత్యామ్నాయంగా ట్యాంకర్‌తో నీరు తెప్పిస్తూ సరిపోవడం లేదు. పాఠశాలలో రోజూ 25 వేల లీటర్ల నీరు అవసరమవుతుంది. ప్రస్తుతం 12 వేల లీటర్ల నీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నారు. నిత్యం కాలకృత్యాలు తీర్చుకునేందుకు, స్నానం చేసేందుకు ఇబ్బందిగా ఉండని విద్యార్థులు ఆవేదన వెలుబుచ్చుతున్నారు.

-న్యూస్‌టుడే, ఆదిలాబాద్ గ్రామీణం

ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా బిశ్వభూషణ్

(మొదటి పేజీ తరువాయి)

భువనేశ్వర్‌లోని తన నివాస భవనంలో విలేకరు లతో మాట్లాడుతూ.. ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య సన్నిహిత సంబంధాలున్నాయని, పొరుగు రాష్ట్ర గవర్నర్‌గా ఉభయ ప్రాంతాల మధ్య స్నేహబంధం పెంచేందుకు తాను కట్టుబ డతానని చెప్పారు. ఒడిశాకు ప్రధాని మోదీ అపార ప్రాధాన్యం కల్పించడం ఆనందకరం ఉందని భువన చెప్పారు.

నేతల కితీమాంత్ల వల్లనే..

తీయన నియామకంతో ఆంధ్రప్రదేశ్, తెలంగా ణల మధ్య ఉన్న మరో బంధం తెగిపోయింది. పదేళ్లకు మించకుండా హైదరాబాద్ ఉమ్మడి రాజ ధానిగా ఉండటానికి విభజన చట్టంలోని సెక్షన్ 5(1) అవకాశం కల్పించింది. అలాగే ఆంధ్రప్రదే శ్‌లో ప్రత్యేక హైకోర్టు ఏర్పడేవరకూ హైదరాబా ద్‌లో ఉన్న హైకోర్టే ఇరురాష్ట్రాలకు ఉమ్మడిగా సేవలందించే అవకాశాన్ని సెక్షన్ 30(1) కల్పించి చింది. 2016లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరా బాద్ నుంచి పూర్తిగా అమరావతికి తరలిపో వడం, 2019 జనవరి 1 నుంచి అమరావతి కేంద్రంగా ప్రత్యేక హైకోర్టు ఏర్పడటంతో ఆ రెండు అంశాలు మూసిపోయాయి. ఆంధ్రప్రదేశ్ పాలన అమరావతికి వచ్చినప్పుడే కొత్తరాష్ట్రానికి ప్రత్యేక గవర్నర్‌ను నియమించాలని అప్పటి భాజపా అధ్యక్షుడు కంభంపాటి హరిబాబు అప్పటి హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు లేఖరా శారు. చంద్రబాబు ఎన్డీయే బాగస్వామిగా ఉన్న పుడే ఆయన ఆ మేరకు డిమాండ్‌చేశారు. మోదీ ప్రభుత్వం రెండోసారి కేంద్రంలో అధికారం చేప ట్టిన తర్వాత భాజపా తెలంగాణ అధ్యక్షుడు కె. లక్ష్మణ్ రెండురాష్ట్రాలకు ఇద్దరు వేర్వేరు గవర్నర్లు ఉండాలని డిమాండ్ చేశారు. వీరందరి డిమాం ఫ్లను దృష్టిలో పెట్టుకొని కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక గవర్నర్‌ను నియమించింది.

ఛత్తీస్‌గఢ్ గవర్నర్‌గా అనసూయ ఉయికె

ఛత్తీస్‌గఢ్ గవర్నర్‌గా మధ్యప్రదేశ్ భాజపా నేత అనసూయ ఉయికె నియమితులయ్యారు. ఆ రాష్ట్రానికి గవర్నర్‌గా ఉన్న బలరాంజీ టాండన్ 2018 ఆగస్టు 14న కన్నుమూయడంతో మధ్యప్రదేశ్ గవర్నర్ ఆనందీబెన్‌పటేల్‌కు ఇన్ ర్జి బాధ్యతలు అప్పగించారు. గత 11 నెల లుగా ఆమె ఇరురాష్ట్రాల గవర్నర్‌గా వ్యవహ రిస్తూ వచ్చారు. సోమవారం హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్‌గా భాజపా సీనియర్‌నేత కల్‌రాజ్‌మిశ్రా నియమించిన, అప్పటి గవర్నర్ ఆచార్య దేవ వ్రత్‌ను గుజరాత్‌కు బదిలీచేశారు. దీంతో రెండు రోజుల్లో నలుగురు గవర్నర్ల నియామకం జరిగినట్లయింది.

వెంకయ్యనాయుడు అభినందనలు

ఆంధ్రప్రదేశ్ నూతన గవర్నర్‌గా నియమి తులైన బిశ్వభూషణ్ హరిచందన్‌కు ఉపరా ష్ట్రపతి వెంకయ్యనాయుడు అభినందనలు తెలిపారు. "ఒడిశాకు మంచి ఆయన న్యాయవాదిగా, కవిగా, రాష్ట్రమంత్రిగా నాకు సుపరిచితులు, మంచి మిత్రులు. అలాంటి వ్యక్తి ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా నియమితులు కావడం ఆనందదాయకం" అని వెంకయ్యనా యుడు ట్వీటర్‌లో పేర్కొన్నారు.

మాతృకేడర్‌కు ఇద్దరు ఉన్నతాధికారులు

దిల్లీ: ప్రధాన మంత్రి కార్యాలయం(పీఎంఓ), క్యాబినెట్ సెక్రటేరియట్ నుంచి ఇద్దరు ఐఏఎస్ అధికారులను వారి మాతృకేడర్‌కు బదిలీ చేశారు. డిజ్యూటేషన్ గడువు పూర్తి కాక ముందే ఈ ఇరువురు అధికారులను వెనక్కి పంపారు. పీఎంఓ కార్యాలయంలో డిప్యూటీ కార్యదర్శిగా విధులు నిర్వహించి గత ఏడాది సంచాలకుడిగా పదోన్నతి పొందిన బ్రిజేశ్ పాండేను సొంత కేడర్ అయిన త్రిపురకు పంపారు. మరో ఐఏఎస్ అధికారి గ్యానేశ్ భారతి క్యాబినెట్ సెక్రటేరియట్‌లో సంయుక్త కార్యదర్శిగా ఉన్నారు. ఆయనను కేంద్రపాలిత కేడర్‌కు పంపారు.

శ్రీలంకకు యుద్ధనౌకను బహూకరించిన చైనా

బీజింగ్: హిందూ మహాసముద్రంలో వ్యూహా త్మకంగా కీలకమైన శ్రీలంకతో ద్వైపాక్షిక సంబం ధాలను బలోపేతం చేసుకోవడంపై చైనా దృష్టి సారించినట్లు కనిపిస్తోంది. తాజాగా లంకకు ఓ యుద్ధ నౌకను చైనా బహూమతిగా అందజే సింది. 'జీ625' గా పిలుస్తున్న సదరు యుద్ధనౌక గతవారమే కొలంబో చేరుకుంది.

జీవితాంతం టోల్ కట్టాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

దేశంలోని వివిధ ప్రాంతాల్లో టోల్ వసూలుపై కొందరు సభ్యులు ఆందోళన వ్యక్తం చేయగా గడ్కరీ సమాధానమిస్తూ.. సొరుర్లం ఉన్న ప్రాంతాల నుంచి టోల్ తీసుకని, గ్రామాలు.. కొండ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి ఆ నిధులు వెచ్చిస్తున్నామని చెప్పారు. 'టోల్' అనేది జీవి తాంతం ఉంటుంది. కొత్తగా పెరగొచ్చు లేదా తగ్గొచ్చు. టోల్ వ్యవస్థ ప్రవేశపెట్టింది నేను' అని ఆయన తెలిపారు. రోడ్ల నిర్మాణానికి భూసేకరణే ప్రధాన సమస్య అని, దీనికి రాష్ట్ర ప్రభుత్వాలు ఒక పరిష్కార మార్గం చూడాలని సూచించారు. గడి చిన ఆయిదేళ్లలో ప్రముఖంగా 40 వేల కిలోమీటర్ల జాతీయ రహదారులు నిర్మించినట్లు తెలిపారు. దిల్లీ నుంచి ముంబయికి 12 గంటల్లో వెళ్లేలా కొత్త హరిత ఎక్స్‌ప్రెస్‌వేను త్వరలో చేపడతామని, ఇది ఎక్కువగా రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్రలోని వెనుకబడిన గిరిజన ప్రాంతాల మీదుగా వెళ్తుందని, భూసేకరణలో రూ. 16వేల కోట్లు ఆదా అవుతా యని మంత్రి చెప్పారు. 'అమెరికా దగుక దేశం కాబట్టి ఇళ్లుడ రోడ్లు బాగోవడం కాదు, రోడ్లు బాగు న్నాయి కాబట్టే అమెరికా ధనిక దేశం అయింది' అని ఆ దేశ మాజీ అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెనడీ చెప్పిన విషయాన్ని గడ్కరీ ప్రస్తావించారు. సూక్ష్మ బస్సులు, రాష్ట్ర రవాణా సంస్థల బస్సులకు టోల్ మినహాయింపు ఇవ్వగలమేమో పరిశీలిస్తా మని- సభ్యులు చేసిన ఒక విన్నపానికి సమాధా నంగా చెప్పారు. దేశంలో 25 లక్షల మంది డ్రైవర్ల అవసరమని, అందువల్ల ప్రతిరాష్ట్రంలో ఒక డ్రైవింగ్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు.

సాంకేతిక లోపంపై కొనసాగుతున్న పరీక్షలు

న్యూస్‌టుడే, శ్రీహరికోట: భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్ షార్‌లోని రెండో ప్రయోగ వేదికపై పరీక్షలు కొనసాగ తున్నాయి. జీశాటిఎడీ-మార్క్ 3(ఎం1 వాహకనౌ కలో ఏర్పడిన సాంకేతిక లోపాన్ని గుర్తించే పనిలో చంద్రయాన్-2 పర్యవేక్షక శాస్త్రవేత్తలు నిమగ్నమ యారు. వాహక నౌకలోని ద్రవ నైట్రోజన్ ఉష్ణో దంపని తమిళనాడులోని ఎల్‌పీఎస్‌సీ కేంద్ర శాస్త్ర వేత్తలు ఇప్పటికే పరీక్షలు చేశారు. ద్రవోదజ కాబట్టి ఇళ్లుడ రోడ్లు బాగోవడం కాదు, రోడ్లు బాగు న్నాయి కాబట్టే అమెరికా ధనిక దేశం అయింది' అని ఆ దేశ మాజీ అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెనడీ చెప్పిన విషయాన్ని గడ్కరీ ప్రస్తావించారు. సూక్ష్మ బస్సులు, రాష్ట్ర రవాణా సంస్థల బస్సులకు టోల్ మినహాయింపు ఇవ్వగలమేమో పరిశీలిస్తా మని- సభ్యులు చేసిన ఒక విన్నపానికి సమాధా నంగా చెప్పారు. దేశంలో 25 లక్షల మంది డ్రైవర్ల అవసరమని, అందువల్ల ప్రతిరాష్ట్రంలో ఒక డ్రైవింగ్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు.

పుర పోరుకు సమాయత్తం

- నేడు మంత్రిమండలి సమావేశం

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో పురపా లక ఎన్నికలకు ప్రభుత్వం సమాయత్తమవు తోంది. నగరాలు, పట్టణాల్లో నుపరిపాలనకు ఉద్దేశించిన కొత్త పురపాలక చట్టం ముసా యిదా ఆమోదానికి బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు ప్రగతిభవన్‌లో ముఖ్య మంత్రి కేసీఆర్ అధ్యక్షతన మంత్రిమండలి సమావేశం జరగనుంది. ఈ నెల 18, 19 తేదీల్లో జరిగే శాసనసభ, మండలి ప్రత్యేక సమావేశాల్లో ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశ పెట్టే ఆమోదం పొందుతుంది. ఆ వెంటనే పుర పాలక ఎన్నికల షెడ్యూలు వెలువడే అవకాశం ఉంది. మంత్రిమండలి భేటీలో పురపాలక చట్టం పూర్వాపరాలను సీఎం కేసీఆర్ మంత్రి వర్గ సహచరులకు వివరించనున్నారు. కొత్త పురపాలక ముసాయిదాతో పాటు రాష్ట్రంలో నెలకొన్న దుర్భిక్ష పరిస్థితులపైనా సీఎం చర్చిం చనున్నారు. రైతు రుణమాఫీ కమిషన్ చట్ట సవరణకు ఆమోదం తెలుపుతారు. పంచాయతీ రాజ్ పాలకవర్గాల పదవీ బాధ్యతల స్వీకరణ తేదీలపై, జీవన్ నవరణ, బోధన ప్రైవేటు వయోపరిమితి పెంపుపై ఖారీసేపున అర్డినెన్స్‌లను ఆమోదిస్తారు. కొత్త శాసనసభ నిర్మాణం కోసం ఎర్రమంజిల్‌లోని జలసౌధ స్థలాన్ని కూడా చేర్చే అంశంతో పాటు పురపాలక సంఘాలు, నగర పాలక సంస్థల్లో అభివృద్ధి పనులు, ఇతర అంశాలను చర్చిస్తారు. ప్రవేట్, ప్రయివేట్ భాగస్వామ్యంలో ఇళ్ల నిర్మించే కొత్త ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ విధానాన్ని ఆమోదించే అవకాశం ఉంది.

ముందస్తు ప్రక్రియ పూర్తి

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో పురపాలక ఎన్నికల నిర్వహణకు అవసరమైన ముందస్తు ప్రక్రియను పురపాలక శాఖ, రాష్ట్ర ఎన్నిక సంఘం పూర్తి చేశాయి. ఓటర్ల జాబితాల తుది ప్రచురణ, వార్డుల వర్గీకరణ, వార్డుల వారీగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్ల గుర్తింపు ప్రక్రియ మంగళవారంతో ముగిసింది. ప్రభుత్వం రిజర్వేషన్లకు సంబంధించి ఉత్తర్వులిస్తే దీనికి అనుగుణంగా రిజర్వేషన్లను ఖారారు చేస్తారు. కొత్తచట్టం ఆమోదం అనంతరం రిజర్వేషన్లను ఖారారు చేయనున్నారు. పోలింగ్ కేంద్రాలను ఈ నెల 21న ఖారారు చేస్తారు. బ్యాలెట్ పత్రాలతో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు.

హైకోర్టులో 3 లోక్‌సభ స్థానాల కేసులు

లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి హైకో ర్టులో ఉన్న కేసుల వివరాలను ఇవ్వాలని కేంద్ర ఎన్నికల సంఘం హైకోర్టు రిజిస్ట్రార్‌ను కోరింది. పోటీ చేసిన అభ్యర్థులు, రాజకీయ పార్టీలు దాఖలు చేసిన మూడు కేసులు హైకోర్టులో ఉన్నట్లు తెలి పారు. అవి జహీరాబాద్, చేవెళ్ల, మహబూబ్‌నగర్ లోక్‌సభ స్థానాల కేసులుగా పేర్కొన్నారు.

సమాన పనికి సమాన వేతనమివ్వండి

- మంత్రికి నిమ్స్ రెసిడెంట్ వైద్యుల వినతి

ఈనాడు, హైదరాబాద్: నిమ్స్‌లో సూపర్ స్పెషాలిటీ కోర్సులో డీఎం, ఎంసీహెచ్ అభ్యసి స్తున్న వైద్యులకు అందజేస్తున్న ఉపకార వేతనం మాదిరిగానే డీఎన్‌బీ అభ్యసిస్తున్న వైద్యులకూ అంతే మొత్తంలో చెల్లించాలని నిమ్స్ రెసిడెంట్ వైద్యుల సంఘం కోరింది. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలంది. ఈ మేరకు నిమ్స్ రెసిడెంట్ వైద్యుల సంఘం జనరల్ సె.శ్రీనివాస్ తదితరులు మంగళవారం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తుటల రాజేందర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.

భూసేకరణపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలి

ఈనాడు, దిల్లీ: హైదరాబాద్ చుట్టూ ప్రాంతీయ వలయ రహదారి నిర్మాణానికి సంబం ధించి తెలంగాణ ప్రభుత్వం భూసేకరణపై దృష్టి సారించాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలి పారు. మంగళవారం లోక్‌సభలో జాతీయ రహ దారుల శాఖ బడ్జెట్ పద్దులపై చర్చకు కేంద్ర మంత్రి సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా తెరాస లోక్‌సభాపక్షనేత నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఆత్యుత్తమ నగరాల్లో హైదరాబాద్ ఒకటన్నారు. నగర విస్తరణకు ముంబయి, కోల్‌కతా, చెన్నైల తర్వాత ఎక్కువ అవ కాశముందని గుర్తుచేశారు. హైదరాబాద్ చుట్టూ ప్రాంతీయ వలయ రహదారి నిర్మాణం చేపట్టా లిన ఆవశ్యకతను వివరించారు. రహదారి భద్రత బిల్లు తీసుకురావాలని కేంద్రమంత్రిని నామా కోరారు. దీనికి కేంద్రమంత్రి పై విధంగా స్పందించారు. నామా నాగేశ్వరరావు ప్రశ్న అనం తరం సభాపతి ఓం బిర్లా స్పందిస్తూ.. సభ్యుడు ప్రశ్న అడిగినట్లుగా లేదని డిమాండ్ చేస్తున్న ట్లుగా ఉందని వ్యాఖ్యానించారు.

గ్రహం అనుగ్రహం

17-7-2019 బుధవారం

శ్రీ విరోధి నామ సంవత్సరం, దక్షిణాయనం
గ్రీష్మ ఋతువు, ఆషాఢ మాసం, బహుళ పక్ష
పాడ్యమి: తె. 3.00 తదుపరి విదియ
ఉత్తరాషాఢ నక్షత్రం: రా. 10.20 తదుపరి శ్రవణ
అమృత ఘడియలు

భవిష్యత్తుకు నీళ్లొదలాల్సిందే

ఇలా వినియోగిస్తే.. రాబోయేతరాలకు నీళ్లుండవు • సమూహాలుగా భూగర్భ జలాల వినియోగం ఉండాలి • రూ.15 ఖర్చుతో వెయ్యి లీటర్ల నీరు శుద్ధి చేయొచ్చు

ఇతర దేశాల్లో ప్రభుత్వ ఆధ్వర్యంలోనే బోరు తవ్వకాలు • ప్రజలు, ప్రభుత్వం ఉమ్మడిగా నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలి • డబ్బా నీళ్లు అత్యంత ప్రమాదకరం

ఈనాడు 'ముఖాముఖి'లో అధ్యయనవేత్త, ఏడీజీఐ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ కేఱు సీతారాం

ఈనాడు, హైదరాబాద్: ఎడాపెడా భూగర్భ జలాల తోడకం.. నీటి వనరుల కబ్జాతీత.. కావాల్సినంత అందుబాటులో లేకపోవడం.. లాంటి సమస్యలను దేశం ఎదుర్కొంటుందని నీటి వనరుల సంరక్షణపై అధ్యయనవేత్త, 'ది యూనివర్సిటీ ఆఫ్ టోక్యో' ఆచార్యుడు, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఇన్‌స్టిట్యూట్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ కేఱు సీతారాం తెలిపారు. పరిస్థితి ఇంగో ఇలా గానే కొనసాగితే భవిష్యత్తు తరాలకు నీళ్లుండవని హెచ్చరించారు. ఆర్‌ఓ ప్లాంట్‌లలో వృథాగా పోతున్న నీరు అత్యంత ప్రమాదకరమన్నారు. విజయవంతమైన నీటి నిర్వహణ విధానాలను అందరూ పాటించాలని సూచించారు. ప్రభుత్వం.. ప్రజలు కలిసి పనిచేస్తేనే ఫలితాలు సాధ్యమన్నారు. తమిళనాడుకు చెందిన సీతారాం జపాన్ రాజధాని టోక్యోలో స్థిరపడ్డారు. అనంతపురంలో సత్యసాయి తాగు నీటి పథకంపై అధ్యయనం చేశారు. ఆనేక రంగాల్లో పని శోధనలు చేసిన ఆయన హైదరాబాద్ వచ్చిన సంద ర్భంగా.. నీటి సంరక్షణ విధానాలు, లోపాలు, అసువరిం చాల్సిన మార్పులు, వనరుల నిర్వహణపై 'ఈనాడు' ముఖాముఖిలో అభిప్రాయాలను పంచుకున్నారు.

■మానవాళి ముందున్న సవాళ్లలో తాగునీరూ ఒకటి? దీనికి పరిష్కారం ఏంటి?

జతకాలంలో నీళ్ల కావాలి. మన దేశంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. భూగర్భ జలం అవిరైపో తోంది. ప్రపంచంలో చాలా దేశాల్లోనూ నీటి సమస్య ఉంది. సింగపూర్ కూడా తొలుత నీటి కోసం మలేసియా ఆధారపడింది. వాననీటిని ప్రత్యేక డ్రైనేజీ వ్యవస్థల ద్వారా జలాశయాలకు తరలించి అవసరాలు తీర్చుకుం టోంది. మన నగరాల్లోనూ వాన నీటిని నిల్వ చేసుకో వడం, వినియోగాన్ని పెంచడంపై దృష్టిసారించాలి. ఇదొక్కటే పరిష్కార మార్గం.

■తాగునీటికి ఆర్‌ఓ కేంద్రాలపైనే ప్రజలు చూస్తున్నారు కదా?

ఇవ్వడు జలం వ్యాపారమైపోయింది. ఎక్కడ చూసినా ఆర్‌ఓ కేంద్రాలే కనిపిస్తున్నాయి. డబ్బా నీళ్ల అత్యంత ప్రమాదకరం. ఆ నీళ్లలో ఖనిజలవణాలు పూర్తిగా తొలగిస్తారు. రూ.15తో కిలో వీటర్ (వెయ్యి లీటర్లు) సాధారణ నీటిని శుద్ధిచేయొచ్చు. సముద్ర నీటి శుద్ధికి రూ.200 వరకు ఖర్చు అవుతుంది. పిల్ల ఫ్యాన్స్‌లో కిలో లీటర్‌కు రూ.15కే అందిస్తున్నారు. మన వద్ద ప్రస్తుతం 20 లీటర్ల డబ్బా నీళ్లకు రూ.25 దాకా చెల్లించి డబ్బును వృథా చేసుకుంటున్నారు.

■ఇష్టారీతిన జరుగుతున్న భూగర్భ జలాల తోడకాన్ని ఏలా నియంత్రించాలి?

బోరు వేసుకుని తోడుకుంటాం మా ఇష్టం అనే పద్ధతి పోవాలి. దీన్ని తప్పకుండా క్రమబద్ధీకరించాలి. ప్రభుత్వ ఆధ్వర్యంలోనే బోరు తవ్వేలా పద్ధతులు రావాలి. సామూహికంగా బోరు బావులొంచేలా చూడాలి. ఎడాపెడా నీటిని తోడితే భవిష్యత్తుకు వనరు లేవీ ఉండవు. ఇతర దేశాల్లో బోరు వేయడం, నిర్వహణ ప్రభుత్వం చేతిలో ఉంటుంది.

■నీటి వనరుల సంరక్షణ, వినియోగం సక్రమంగా ఉండాలంటే ఏం చేయాలి?

ఇతర దేశాల్లో మాదిరిగా ప్రజలు, పాలకులు ఉమ్మ డిగా బాధ్యత తీసుకోవాలి. చిన్నచిన్న సమూహాలుగా కలిసి నీటి పొదుపు, సంరక్షణకు చర్యలు తీసుకోవాలి. నీటిని శుద్ధి చేసి సరఫరా చేస్తే అయ్యే వ్యయాన్ని ప్రజల నుంచి తీసుకోవాలి.

■చాలా చోట్ల నీటికి డబ్బులు చెల్లించేందుకు ప్రజలు ముందుకు రారన్న ప్రచారం ఉంది కదా?

మొబైల్ ఫోన్ సేవలు సక్రమంగా ఉండబట్టే డబ్బులు వేసుకుని మరీ వినియోగిస్తున్నాం కదా. అదే తీరులో నీటి సరఫరాపై ప్రజల్లో నమ్మకం కలిగించాలి. శుద్ధి చేసిన నీటితో ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందనే విశ్వాసం ప్రజల్లో కలగాలి. అవసరమైతే ప్రైవేటు భాగ స్వామ్యంతో సేవలు అందించే ఏర్పాట్లు చేయాలి. దీంతో నీటి వృథా కూడా తగ్గుతుంది. డబ్బులు వెళ్లి స్తారు కాబట్టి అవసరం వరకే వినియోగిస్తారు.

■నీటి సంరక్షణకు ఏయే మార్గాలు అనుసరణీయం?

జపాన్, చైనా, బంగ్లాదేశ్, కాంబోడియా, సింగపూర్ తది తర దేశాల్లో మేఘాల పద్ధతులు అమల్లో ఉన్నాయి. వాన నీటిని జలాశయాలకు తరలించి తిరిగి శుద్ధిచేసి సరఫరా చేయొచ్చు. దీనికోసం ప్రత్యేక డ్రైనేజీ వ్యవస్థ ఉండాలి. హైదరాబాద్ లాంటి పెద్ద నగరాల్లో నీటి అవసరాలు తీరాలంటే ప్రత్యేక వ్యవస్థ అవసరం. వాన నీరు ఎక్కడిక క్కడ భూగర్భంలో ఇంకేలా చేయాలి. వ్యక్తిగతంగా ప్రజలు గృహాల్లోనైనా, పార్కుల్లో ప్రాంతాల్లో నిల్వ చేసు కుని వినియోగించుకోవచ్చు.

■జల కాలుష్యాన్ని ఎలా అరికట్టాలి?

నీటి వనరులు కలుషితమైపోతున్నాయి. డ్రైనేజీ నీళ్లతో చెరువులను నింపుతున్నారు. పరిశ్రమల నుంచి వెలువడే నీరు, రసాయనాలను భూగర్భంలోకి పంపిస్తున్నారు. వీటిని రీసైక్లింగ్ చేసేలా చూడాలి. వరంగల్ జిల్లాలో ఒక చెరువు కాలుష్యమవుతుంటడాన్ని గుర్తించి చర్యలు చేపడు తున్నారు. ఇలా అన్నిచోట్లా గుర్తించి చర్యలు తీసుకోవాలి. నీటి అవసరాలు, శుద్ధి చేస్తున్న తీరును పాఠశాలల్లో విద్యా ర్థులకు చూపించి అవగాహన పెంచాలి.

■మిషన్ భగీరథ పథకం ఎలా ఉందంటారు?

ఈ పథకంపై నేను అధ్యయనం చేయలేదు. అయినా, ప్రభుత్వమే ప్రజలకు శుద్ధి చేసి తాగునీటిని అందిస్తే అంతకన్నా మంచి పని ఏముంటుంది.

పైరు తడవాలంటే సాహసించాల్సిందే

కరీంనగర్ జిల్లా రామడుగు మండలం తిరుమలాపూర్ (శ్రీరాంసాగర్ వరదకాలువ) కాలువలో బావులు తవ్వుకొని పైపుల ద్వారా నీటిని రైతులు పొలాలకు అందిస్తున్నారు. బావుల్లో నీరు తగ్గే కొద్దీ మోటారు ఆపి, కాలువలోకి దిగి పైకి పెట్కాల్సిందే. రోజుకు ఇలా నాలుగైదు సార్లు లోపలికి దిగి పైకి వస్తుంటారు. 20 మీటర్ల లోతున్న వరద కాలువలోకి పైపుల సాయంతో లోపలికి దిగి గుంటలో నీటి మట్టం చూసి తగ్గితే వెంటనే పైకి వచ్చి పైన ఉన్న స్విచ్‌ను ఆపడం వారికి నిత్యకృత్యం. వయసుతో సంబంధం లేకుండా వృద్ధులు సైతం ఇలా చేయాల్సి వస్తోంది. ఇది ప్రమాదకరమని తెలిసినా తమ పంటను కాపాడుకునేం దుకు రైతులు పడుతున్న ఇబ్బందులివి. కిలోమీటర్ల కొద్దీ ఉన్న వరదకా లువలో వేలాది బావులున్నాయి. కాళేశ్వరం నీళ్లు ఎప్పుడు వచ్చి, తమ కష్టాలు తీరుస్తాయోనని రైతులు కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు.

-ఈనాడు, కరీంనగర్

పురపాలక సంఘాల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి: తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణలో జరిగే పురపాలక సంఘాల ఎన్నికల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ విధానం అమలు చేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ కోరారు. బుధవారం జరిగే మంత్రిమండలి సమావేశంలో దీనిపై తీర్మానం చేయాలని ఆయన కోరారు. మంగళవారం ఆయన హైదరాబాద్‌లో విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుత పురపాలక చట్టంలో 33 శాతం రిజర్వేషన్లు ఉన్నాయని, వాటిని యథాతథంగా అమలు చేయాలని ఆయన కోరారు.

సిమెంట్ రవాణాదారులు కావలెను

తెలంగాణలోని కేంద్రాల నుంచి గొర్రెపోగు / కరీంనగర్ / జగిత్యాల / మంచిర్యాల / నిజామాబాద్ / నిర్మల్ / వరంగల్ / కామారెడ్డి / మహబూబ్‌నగర్) రెండుకు రవాణా చేయడానికి ప్రేమఖ సిమెంట్ తరపెనీకి రవాణాదారులు కావలెను. తగిన వివరాలకు దిగువ నంబరులో 10 మెట్రిక్ టన్నులు.

సంప్రదించండి: 9133798777

SNIST SREENIDHI INSTITUTE OF SCIENCE AND TECHNOLOGY
College Campus: Yamnampet, Ghatkesar, Hyderabad - 501 301
Phone: 96406 66612, www.sreenidhi.edu.in
INSTITUTIONAL SPOT ADMISSIONS INTO B.TECH II YEAR UNDER LATERAL ENTRY (TSECET-2019)
Branches: CIV, EEE, Mech, ECE, CSE, IT, ECM
DATE 20.07.2019 AT 11.30 AM AT COLLEGE CAMPUS
Candidates who are attending for Institutional Spot Admission must bring all originals, tuition fee and other services fee. For exact vacancy details, tuition fee and other fee details, please see the website www.sreenidhi.edu.in on 19.07.2019 or Contact 9848768681, 9951506283.
Please Note that the students who are admitted in the Institutional Spot Admissions are not eligible for tuition fee reimbursement.
Date: 16.07.2019 Sd/-Secretary / Correspondent

బదిలీల కోసం ఒప్పంద అధ్యాపకుల ధర్నా

ఇంటర్ బోర్డు కమిషనర్‌కు మినత

గన్‌పౌండి, న్యూస్‌టుడే: తక్షణం బదిలీలు చేపట్టా లని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కళాశా లల కాంట్రాక్టు అధ్యాపకుల మంగళవారం ఇంటర్మీడి యట్ బోర్డు కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వ హించారు. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ధర్నాకు ప్రారంభించి మాట్లాడారు. కాంట్రాక్టు అధ్యాపకులు ఆనేక ఏళ్ల ఒకే చోట పందల కి.మీ.దూరంలో పని చేస్తుండటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఏడైనా కార ణాల వల్ల బదిలీలు చేపట్టకుంటే మరో ఉద్యమం చేపడ తామన్నారు. అనంతరం నర్సిరెడ్డి, సంఘ ప్రతినిధులు ఇంటర్‌బోర్డు కమిషనర్ �ళాకోష్‌ను కలిసి వినతిపత్రం సమ ర్పించారు. తనకు 31 తర్వాత బదిలీలు చేపడతామని కమిషనర్ హామీఇచ్చినట్లు సంఘ ప్రతినిధులు తెలిపారు.

ఉపాధ్యాయుల సిఫార్సు బదిలీలు షురూ

పైరవీ బదిలీలు నిలివివేయాలి: యూఎస్‌పీసీ

ఈనాడు, హైదరాబాద్: ఉపాధ్యాయుల సిఫార్సు బదిలీలు ఈ విద్యా సంవత్సరమూ మొదలయ్యాయి. సీఎం కార్యాలయం సిఫార్సు మేరకు సోమవారం 15 మంది బదిలీకి విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులు విడు దల చేసినట్లు సమాచారం. ఒక జిల్లాలోనే మరో ప్రాంతానికి, ఓ జిల్లా నుంచి మరో జిల్లాకు ఈ బదిలీలు జరిగాయి. కొత్తగూడెం నుంచి రంగారెడ్డికి, జగి త్యాల నుంచి కరీంనగర్‌కు, నిర్మల్ నుంచి ఆదిలాబా ద్‌కు, సిరిసిల్ల జిల్లాలో అంతర్గత బదిలీలు జరిగాయి. బదిలీ అయిన ఉపాధ్యాయులు పాఠశాలల్లో చేరేవరకూ ఎవరికీ సమాచారం తెలియకుండా గుట్టుగా ఉత్త ర్వులిచ్చారని ఉపాధ్యాయ సంఘాలు పేర్కొంటు న్నాయి. సుమారు 400 మంది ఉపాధ్యాయులు అంతర్ జిల్లా బదిలీల కోసం బదిళ్లుగా ఎదురుచూస్తున్నారని, వారి విషయంలో మాత్రం ప్రభుత్వం ఎందుకు నిర్ణయం తీసుకోవడంలేదని ప్రశ్నిస్తున్నాయి.

పారదర్శక కౌన్సెలింగ్ విధానాన్ని అమలుచేయ చేస్తూ ప్రభుత్వమే నేరుగా బదిలీలు జరపడాన్ని ఖండిస్తున్నట్లు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యూఎస్‌పీసీ) పేర్కొంది. పలుకుబడి కలిగి పైరవీ చేసుకున్న వారిని కోరుకున్న బోటకు బదిలీ చేయడం ఏం న్యాయమంటూ కమిటీ నేతలు రావ రవి(యూటీఎఫ్), పై ఆళ్లకమార్, మైస శ్రీనివాసులు(టీటీఎఫ్), రమణకంరెడ్డి, లింగా రెడ్డి(డీటీఎఫ్) విద్యాశాఖ కార్యదర్శి జనార్దన్‌రెడ్డిని కలిసి నిరసన తెలిపారు. పైరవీ బదిలీలను రద్దు చేసి అంతర్ జిల్లా బదిలీలకు కాలపట్టిక ఖన్నాలని కోరారు. సీఎంలో ఆదేశాల మేరకు పరిమితి సంఖ్యలోనే బదిలీలు జరిపా మని, అవసరమైన వారికి అంతర్ జిల్లా బదిలీలు నిర్వ హించడానికి చర్యలు తీసుకుంటామని జనార్దన్‌రెడ్డి చెప్పా రని సంఘాల నేతలు తెలిపారు.

ఉపాధ్యాయులకు గుర్తింపు కార్డులు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖ పరిధిలో పనిచేసే ఉపాధ్యాయులకు రెండ్రోజుల్లో గుర్తింపు కార్డులు ఖన్నసున్నారు. పలు రాష్ట్రాల్లో శాశ్వత ఉపాధ్యాయులు నెల వారీగా కొంత డబ్బులు ఇచ్చి యువతులను నియమించుకుంటున్నారని కేంద్ర మానవ వనరుల శాఖ దృష్టికి వచ్చింది. అందుకే ప్రతి పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల పొటోలు, పేర్లు బహిరంగంగా కనిపించేలా ఉండాలని రెండుమాసాల సంఖ్యలోనుగా కేంద్రం రాష్ట్రాలను కోరుతోంది. ఈ క్రమంలో గుర్తింపు కార్డుల జారీకి రాష్ట్రం ముగ్గురుతో పింది. రాష్ట్రంలో సుమారు 1.43 లక్షల మంది రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్(ఆర్‌ఎఫ్‌ఐడీ) సాంకేతి కతతో గుర్తింపు కార్డులు ఖన్నసున్నారు. ఒక్కో కార్డుకు రూ.50 చొప్పున వ్యయం కానుంది.

ఉపాధి హామీ పనిదినాలను పెంచాలి

- గ్రామీణాభివృద్ధికి తెలంగాణకు కేటాయింపులేవీ?
- తెరాస లోక్‌సభాపక్ష ఉప నేత కొత్త ప్రభాకర్‌రెడ్డి

ఈనాడు, దిల్లీ: "తెలంగాణ వంటి వెనుకబడిన రాష్ట్రాల్లో గ్రామీణ ప్రాంతంలో ప్రతి కుటుంబానికి లబ్ధి కలిగేందుకు ఉపాధిహామీ పనిదినాలను 100 నుంచి 150కు పెంచాలని తెరాస లోక్‌సభాపక్ష ఉప నేత కొత్త ప్రభాకర్‌రెడ్డి కోరారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ పద్దులపై లోక్‌సభలో మంగళవారం జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. ప్రతి ఇంటికి తాగునీటిని అందించే మిషన్ భగీరథ పూర్తయ్యే దశలో ఉంది. ఈ పథకానికి రూ.24 వేల కోట్లు కేటాయించాలని నీతి ఆయోగ్ సూచించినా కేంద్రం ఒక్క రూపాయి కూడా విడుదల చేయ లేదు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజనకు ఆశించినంతగా నిధుల కేటాయింపు లేకపోవడంతో తెలంగాణలో ఈ పథకం పెద్దగా పురోగతిలో లేదు. ఈ పథకానికి నిధుల కేటాయింపు పెంచాలి. గ్రామీణాభివృద్ధికి 2018-19 రూ.1.84 లక్షల కోట్లు, 2019-20 బడ్జెట్‌లో 1.91 లక్షల కోట్లు కేటాయించినా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కేటాయింపులు చేయలేదు. రాష్ట్రంలో పేదల అభివృద్ధి, సంక్షేమం కోసం పథకాల అమలుకు కేటాయింపులు పెంచాలి. నా మెడక్ నియోజకవర్గం పరిధిలో మంజూరు చేసిన అయిదు వాటర్ షెడ్ల పనులు చేపట్టాలి' అని కొత్త ప్రభాకర్‌రెడ్డి కోరారు.

విపక్ష నేతలు ప్రగతి నిరోధకులు

తెరాస ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ధ్వజం

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణలో విపక్ష పార్టీల నేతలు ప్రగతి నిరోధకులుగా మారారని, ప్రతీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమానికి అడ్డు పడుతూ దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని తెరాస శాసనమండలి సభ్యుడు కర్నె ప్రభాకర్ ధ్వజమెత్తారు. మంగళవారం తెరాస శాసనసభ పాక్షిక కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగా ణకు మణిహారంగా నిర్మించతలపెట్టిన కాళేశ్వరం, శాసనసభ భవనా లను ఆపాలని గవర్నర్‌కు వారు కోరడం సిగ్గు చేటన్నారు.

చంద్రశేఖరునికి 'విశ్వంభర' పురస్కారం

౭౫న సినారె జయంతి సభలో ప్రదానం

నారాయణగూడ, న్యూస్‌టుడే: జ్ఞానపీఠ పురస్కార గ్రహీత డాక్టర్ సి.నారాయణరెడ్డి పేరిట ఆయన కుటుంబ ట్రస్టు (సుశీలా నారాయణరెడ్డి) నెలకొల్పిన 'విశ్వంభర' పుర స్కారానికి ప్రముఖ కన్నడ కవి, జ్ఞానపీఠ విజేత, కేంద్ర సాహిత్య అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ చంద్రశేఖర కంబార ఎంపికయ్యారు. ఈ నెల 29న హైదరాబాద్‌లోని జేఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగే సినారె 88వ జయంతి ఉత్సవంలో..జాతీయ పురస్కారాన్ని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ప్రదానం చేస్తారని ట్రస్టు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జూకు చెన్నయ్య ప్రకటించారు.

ఆదివాసీల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం

సీపీఐ (మావోయిస్టు) అధికార ప్రతినిధి జగన్

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: హరితహారం పేరుతో ఆదివాసీలను అడవుల నుంచి వెళ్లగొడుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని సీపీఐ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ పిలుపు నిచ్చారు. పోడు భూములకు పట్టాలు ఇస్తామని వాగ్దానం చేసి, అధికా రంలోకి వచ్చిన తెరాస ప్రభుత్వం ఇప్పుడు ఆదివాసీల హక్కులను కాల రాస్తోందని విమర్శించారు. దేశవ్యాప్తంగా పెల్లుబికిన నిరసన నేపథ్యంలో సుప్రీంకోర్టు తన తీర్పును తాత్కాలికంగా వాయిదా వేసుకున్నప్పటికీ తెలంగాణ ప్రభుత్వం మాత్రం ఆదివాసీల విషయంలో కర్కశంగా వ్యవ హరిస్తోందన్నారు. ఆనేక కాలువ్యవ కారక పరిశ్రమలు, పిని పాదుల ప్రాజెక్టుల కారణంగా పర్యావరణానికి పెనుముప్పు తలెత్తినప్పటికీ పట్టిం చుకోకుండా, ఆదివాసీల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తూ ఇబ్బందులు పెడుతోందన్నారు. ఈ విధ్వంసాన్ని ఆపి ఆదివాసీల హక్కుల కోసం చేసే పోరాటానికి ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలని జగన్ పిలుపునిచ్చారు.

సీఎస్ ఎస్.కె.జోషికి వినతిపత్రం ఇస్తున్న భాజపా నేతలు దత్తాత్రేయ, చిత్రంలో సంకినేని వెంకటేశ్వరరావు, పేమేందర్‌రెడ్డి, రాజాసింగ్, డీకే అరుణ, చింతల రామచంద్రారెడ్డి తదితరులు

రైతుల్ని ఆదుకోవడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం

స్పందించాలంటూ సీఎస్‌కు భాజపా విజ్ఞప్తి

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణలో రైతాంగం తీవ్ర దుర్భిక్ష పరిస్థితుల్ని ఎదుర్కొంటోందని, వీరిని ఆదుకోవడంలో తెరాస ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరిస్తోందని భారతీయ జనతా పార్టీ విమర్శించింది. రైతాంగ దుస్థితిపై రాష్ట్ర ప్రభుత్వం నివేదిక ఇస్తే కేంద్ర ప్రభుత్వం నుంచి సహాయం అందేందుకు కృషి చేస్తామని పేర్కొంది. కేంద్ర మాజీమంత్రి బండారు దత్తాత్రేయ నేతృత్వంలోని భాజపా ప్రతినిధి బృందం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.కె. జోషిని సచివాలయంలో మంగళవారం కలిసి వినతిపత్రం సమర్పిం చింది. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం తక్ష ణమే స్పందించాలని విజ్ఞప్తి చేసింది.

LIC HFL LIC HOUSING FINANCE LTD
Presents
SUPERB 30
Home Loan 8.40% Onwards
For home loans log on to www.lichousing.com or place a missed call on 84228 32132 or contact nearest Area office

బాలికల పాలిట బూచోడు

- చిన్నారులపై సెక్యూరిటీగార్డు ఘాతుకాలు
- సీసీ కెమెరాల ఫుటేజీతో వెలుగులోకి

కావడిగూడ, న్యూస్‌టుడే: చిన్నారులపై అఘాయిత్యా లకు పాల్పడుతున్న ఓ సెక్యూరిటీ గార్డును మైలార్‌దేవ్ పుపల్లి పోలీసులు ఆరెస్టు చేసిన మతన ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. రాజస్థాన్‌కు చెందిన సుశీల్‌కుమార్ సింగ్(38) రాజేంద్రనగర్‌లో స్థిరపడ్డాడు. హసన్‌నగర్ బస్తీలో నివాసముంటూ కాటేదాన్ పారిశ్రామికవాడలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. శని, ఆదివారాల్లో ఆతడికి సెలవు ఉండటంతో బస్తీల్లో తిరిగేవాడు. ఒంట రిగా ఆడుకుంటున్న చిన్నారులను పసిగట్టి వారికి చాక్లెట్లు ఇచ్చి ఎత్తుకుని నిర్మానుష్య ప్రదేశాల్లోకి తీసు కెళ్లి ఆఘాయిత్యాలకు పాల్పడేవాడు. తరువాత వారిని ఆక్కడే వదిలి ఎలాంటి ఆధారాలు లేకుండా జాగ్రత్తలు తీసుకుని ఆక్కడినుంచి వెళ్లిపోయేవాడు. ఇలా కొంతకా లంగా కాటేదాన్, మైలార్‌దేవ్‌పల్లి, హసన్‌నగర్, శాస్త్రి పురం, నేతాజీనగర్, బుద్వేల్ రైల్వేస్టేషన్ బస్తీల్లో కొందరి బాలికలపై కామాంధుడు తీర్చుకున్నాడు. ఓ బాలికతో బలాగే ప్రవర్తించిన క్రమంలో కొందరు చూసి ఆతనిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయా ప్రాంతాల్లో సీసీ కెమెరాల పుటేజీలు పరిశీలించిన పోలీ సులకు సుశీల్ చిన్నారులను బుజ్జగించి తీసుకెళుతున్న దృశ్యాలు చిక్కాయి. దీంతో ఆతనిపై సైబరాబాద్ కమి షనర్ ఆదేశాల మేరకు సీమా సెట్టారు. ఆనంతరం నిందితుడిని పట్టుకుని రిమాండ్‌కు తరలించారు.

చాక్లెట్ల కోసం వెళ్తే... అఘాయిత్యం!

కేరళ: దారుణం పాలక్కుడ్ జిల్లాలో ఓ తినుబం దారాల దుశాజదారుడు 59 మంది బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. విషయం తెలిసి పోలీసులు కేసు పెట్టడంతో ఊరు విడిచి పరార యాడు. త్రితాలా గ్రామంలో 57 ఏళ్ల కృష్ణన్ తిను బండారాలు విక్రయిస్తుంటాడు. సమీపంలోని ప్రాథ మిక పాఠశాల ఉండటంతో... విరామ సమయంలో చిన్నారులు ఆతనివద్దకు వచ్చి చాక్లెట్లు కొనుక్కొనే వారు. ఇలా తన వద్దకు వచ్చిన 59 మంది బాలిక లపై కృష్ణన్ లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు! వారిలో ఆరుగురు ప్రవర్తించడమే కాకుండా... విష యాన్ని ఎవరికీ చెప్పవద్దని బెదిరించేవాడు. కానీ గత గురువారం ఆతని పాపం పండింది. ఓ బాలిక ధైర్యం కూడగట్టుకుని ఆసలు విషయం ఉపాధ్యాయ లకు చెప్పేసింది. దీంతో వారు ఆరా తీయడంతో మిగతా బాలికలూ తమ గోసను వినిపించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సామాజిక కార్యకర్తలు కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పరా రైన నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

- ఈటీవీ భారత్

ఆర్థిక పరిస్థితులపై శ్వేతపత్రం విడుదల చేయాలి: షబ్బీర్ అలీ

హైదరాబాద్, న్యూస్‌టుడే: వర్షాభావ పరిస్థితులతో రాష్ట్రంలో కరవు తాండవిస్తోందనీ.. సీఎం కేసీఆర్ తనకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని మాజీ మంత్రి షబ్బీర్‌అలీ విమర్శించారు. వ్యవసాయ అనుబంధ శాఖల మీద సమీక్షించకుండా ముగ్గురిపై ఎన్కికలకే ప్రాధాన్యత ఇస్తు న్నారని మండిపడ్డారు. మంగళవారం గాంధీభవన్‌లో షబ్బీర్‌అలీ మాట్లాడుతూ..ముగ్గురిపట్లపై సవరణ కోసం ఏర్పాటు చేస్తున్న ఆసెంబ్లీ ప్రత్యేక సమావేశాలను కసీసం వారం రోజుల పాటు నిర్వహించి వివిధ అంశా లపై చర్చించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం లక్ష 80వేల కోట్లు అప్పుల్లో ఉందని కేంద్ర ఆర్థిక మంత్రి చేసిన వ్యాఖ్యలు నేపథ్యంలో రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పాడియాబారెట్ దరఖాస్తులు లక్ష 30వేల వరకు పెండింగ్‌లో ఉన్నాయని, ఎంఎం ఏం చూసి తెరాసకు మద్దతిస్తుందని నిలదీ శారు. తనందర్భంగా కరవు ఛీత్రపై 'ఈనాడు'లో ప్రచు రితమైన ప్రత్యేక కథనాన్ని మీడియాకు చూపించారు.

సాంత్వన కేంద్రాల కోసం ప్రణాళికలు రూపొందించండి: సీఎస్

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: దీర్ఘకాలం చికిత్స అనంతరం మానసిక ఆనారోగ్య సమస్యల నుంచి బయ టపడిన వారి కోసం మానసిక సాంత్వన కేంద్రాల(హాల్స్ వే హోమ్స్) ఏర్పాటుకు అవసరమైన ప్రణాళికను 15 రోజులో రూపొందించాలని సీఎస్ ఎస్‌కే జోషి అధికా రులను ఆదేశించారు. సచివాలయంలో మంగళవారం మాన సిక వైద్యానికి సంబంధించి సీఎస్ అధ్యక్షతన పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. సీఎస్ మాట్లాడుతూ.. సుదీర్ఘకాల మాదకద్రవ్యాలను ఆనుసరించి హాల్స్ వే హోమ్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు ఎలగద్ద ఆసుపత్రిని సందర్శించి నిర్మాణ సమానాను రూపొందించడంతోపాటు, నిర్వహణ జఖనవరమైనా నిధుల వివరాలను సమర్పించాలన్నారు. మానసిక ఆరోగ్య వైద్యుల, పారామెడికల్ సిబ్బందికి శిక్షణ ఇవ్వనానికి కార్యాచరణను సిద్ధం చేయాలన్నారు. జిల్లాల్లో మెంటల్‌హెల్త్ బోర్డుల ఏర్పాటుకు అనుమతి కోరుతూ హైకోర్టు రిజిస్ట్రార్‌కు లేఖ రాయాలని చెప్పారు.

కలిసి వృద్ధి పొందుదాం
వడ్డీ 9.70% ప్ర.సం.* వరకు
సెక్యూర్డ్ ఎన్‌సీడీల పబ్లిక్ ఇష్యూ
క్రిసిల్ ద్వారా 'CRISIL AA+/Stable'
కేర్ ద్వారా 'CARE AA+;Stable'
ఇండియా రేటింగ్స్ ద్వారా 'IND AA+; Outlook Stable'
అని రేటింగ్ చేయబడింది
• భారతదేశపు సువ్యవస్థిత క్షేత్రంలో FTB మరియు SRTOలకు ప్రీ-ఓన్డ్ కమర్షియల్ వెహికిల్స్ కోసం ఫైనాన్సింగ్ సమకూర్చేదుకు అన్నిటి కన్నా పెద్ద యాసెట్ ఫైనాన్సింగ్ NBFCలలో ఒకటైన దాని నుండి ట్రేడెబుల్ NCDలు
• దేశవాసులకు NCDల వడ్డీపై ఆదిలోనే పన్ను మినహాయింపు లేదు
• ముందు వచ్చిన వారికి ముందు ఎలాట్‌మెంట్ చేయబడుతుంది*
• కనీస అభ్యర్థన ₹10,000*
• జీస్థ్ పాపురుకు 0.25% అదనంగా*
• అభ్యర్థనలు ASBA మోడ్ ద్వారా మాత్రమే*
SHRIRAM Transport Finance Company Limited
A WINNING RELATIONSHIP
ఇష్యూ 17 జూలై నుండ

ఈనాడు
మత్తు వదలాలి!

మనుషుల్ని మత్తులో ముంచి నిలువునా చిత్తుచేసి మద్యమహమ్మారి ఎంతటి మహావిషాదం సృష్టించగలదో ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికాంశాలు నిరుడు కళ్లకు కట్టాయి. దేశదేశాల్లో రెండు వందలకుపైగా రోగాలకు ఉత్ప్రేరకంగా మారిన మద్య రక్కసి 13 కోట్ల 26లక్షల సంవత్సరాల ప్రయోజనకర జీవనాన్ని కాటేసిందన్న విశ్లేషణలు అప్పట్లో గగ్గోలు పుట్టించాయి. ఇండియాలో మద్యం వినిమ 2026 సంవత్సరం నాటికి అయిదు లక్షల కోట్ల రూపాయలకు మించనుందన్న అంచనాలూ వెలుగుచూశాయి. 'అంతర్జాతీయ ఔషధ విధాన జర్నల్'లో ప్రచురితమైన తాజా అధ్యయనం మరింత భీతావహ దృశ్యాన్ని ఆవిష్కరిస్తోంది. 2011 లగాయతు 2050 సంవత్సరం వరకు మద్యం కారణంగా భారత్ కనీసం 25 కోట్ల 80లక్షల సంవత్సరాల ప్రయోజనకర జీవనాన్ని కోల్పోనుందని, ఆర్థికంగా ఏటా స్థూల దేశీయోత్పత్తి(జీడీపీ)లో 1.45శాతం మేర నష్టం వాటిల్లుతుందన్న గణాంకాలు బెంబేలెత్తిస్తున్నాయి. మద్యం విక్రయాలపై పన్ను రాబడులను గణించిన ఆల్కహాల్ సంబంధిత అనారోగ్యాల మూలాన ఇతరత్రా జాతి చెల్లించాల్సి వచ్చే మ్యూల్య ఎకాయికి రూ.97.89 లక్షలకోట్లన్న ప్రాథమిక అంచనా ప్రభుత్వాల కళ్ల తెరిపించాలి. ఏటికేడు ఎక్సైజ్ సుంకాల బాదుడు పెరుగుతున్నా, దేశీయంగా మద్య వినియోగంలో 38శాతందాకా వార్షిక వృద్ధిరేటు- వ్యసనం తాలూకు మహోరగ్గడ శక్తిని, అంతకుమించి సర్కార్ల కక్కుర్తిని చాటుతోంది. తాగుడు జోరెత్తే కొద్ది కాలేయ వ్యాధులు, క్యాన్సర్లు, రహదారి ప్రమాదాలు పెచ్చరిల్లుతున్నట్లు వివిధ అధ్యయనాలు వెల్లడిస్తున్నా- 'గిరాకీ హేతుబద్ధీకరణ' అంశాన్నే ప్రస్తావిస్తున్న ప్రభుత్వాలు, ప్రత్యేక పద్ధుగా లిక్కర్ ఆదాయాన్ని ముద్దుచేస్తున్నాయి. తద్వారా కోట్లాది కుటుంబాల్లో ఆరని కన్నీటి కాష్టాల్ని ప్రజ్వరిల్లజేస్తున్నాయి.

భారత రాజ్యాంగంలోని నలభై ఏడో అధికరణ 'దేశంలో లిక్కర్ వినియోగం క్రమేణా తగ్గుతూపోయి- అంతిమంగా నిషేధం లాంటి పరిస్థితి నెలకొనేలా చూడటం ప్రభుత్వాల విధి'గా పేర్కొంటోంది. ఆ సూత్ర పరగమపనం పడిపోయిందన్న ఆవేదనతో సర్వోన్నత న్యాయస్థానమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు రాజ్యాంగ విహిత బాధ్యతను పదేపదే గుర్తుచేసినా ఒరిగిందేముంది? 1997-98లో ఉమ్మడి ఏపీ ఎక్సైజ్ ఆదాయం వెయ్యి కోట్ల రూపాయలుగా నమోదైంది. రెండు దశాబ్దాల తరవాత ఉభయ తెలుగు రాష్ట్రాల ఎక్సైజ్ రాబడి రూ.30వేల కోట్లకు పైబడింది. పొరుగున కర్ణాటక పదకొండేళ్ల వ్యవధిలో మద్య విక్రయాల్లో 77 శాతం, రెవెన్యూలో 273 శాతం 'విశేష' వృద్ధిని సాధించింది. మద్యం జాతి కింద చేతనైనంత రాబట్టడంలో రాష్ట్రాల మధ్య పోటాపోటీ పర్యవసానంగా- దేశ జనాభాలో ఆల్కహాల్ వినియోగదారులు దాదాపు పదిహేను శాతానికి విస్తరించారు. మద్యానికి బానిసలైన అయిదు కోట్ల 70 లక్షలమందిలో మూడు కోట్ల 20 లక్షల మందికి అత్యవసర వైద్యసేవలందించాల్సి ఉందని ఎన్‌డీటీవీ (జాతీయ డ్రగ్ డిపెండెన్స్ చికిత్సా కేంద్రం) ఇటీవలి సర్వే సృష్టీకరించింది. మరో ఏడెనిమిది శాతం జనాభా విస్తృతస్థాయిలో మాదక ద్రవ్యసేవనంతో జోగుతోందనీ అది దిగ్భ్రాంతికర వాస్తవాన్ని బహిరంగపరిచింది. 2005 సంవత్సరం నాటికి దేశంలో 2.4 లీటర్లకు లిక్కర్ తలసరి వినియోగం తరవాతి అయిదేళ్లలో 4.3 లీటర్లకు, 2016లో 5.7 లీటర్లకు ఎగబాకింది. చత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, పంజాబ్, అరుణాచల్ ప్రదేశ్, గోవా మద్యసేవనంలో రికార్డుల బద్దలుగొడుతున్నాయి. యూపీ, ఏపీ, తమిళనాడు, మధ్యప్రదేశ్ వంటివి ఆల్కహాల్ సంబంధిత సమస్యల నిలయాలవుతుండగా- సూదుల ద్వారా మాదక ద్రవ్యాలకు అలవాటుపడ్డవారి జాబితాలో ఉభయ తెలుగు రాష్ట్రాలు నాలుగైదు స్థానాల్లో కొలువుతీరడం భీతావహ ఆందోళనకరంగా ఉంది. ఒక్కముక్కలో, ఇది జాతికి పెను ఉత్పాతమే!

పదమూడేళ్ల క్రితం సాక్షాత్తు సర్వోన్నత న్యాయస్థానమే 'రోగగ్రస్త జాతిని కాదు మనం కోరుకునేది' అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు దిశానిర్దేశం చేసినా- మత్తు పానీయాలకు, మాదక ద్రవ్యాలకు బానిసలై దేశంలో రోజూ సగటున పదిమంది ఆత్మహత్యకు పాల్పడే దురవస్థ ఎందుకు దాపురించినట్టు? లిక్కర్ రాబడిపై ప్రభుత్వాల ఎనలేని మక్కువ కోట్లాది కుటుంబాల ఆర్థిక స్థితిగతుల్ని, తలకిందులు చేసి అశాంతి, అభద్రతల్ని రాజేస్తుండగానిమా, పర్యవేక్షణ కొల్లబోయి మాదక శక్తుల విజృంభణతో ఆసంఖ్యాక తల్లిదండ్రుల కంటి దీపాలు కొడిగట్టిపోతున్నాయి. వ్యవస్థాగతమై వర్ధిల్లుతున్న అలసత్వమే మాదక ముఠాల ఉరవడికి ఎరువవుతోంది. దేశవ్యాప్తంగా గంజాయి దాక్లెట్లకు, సింథటిక్ డ్రగ్స్‌కు అలవాటుపడిన వారెందరో, విద్యార్థులే లక్ష్యంగా మాయవలలు విసురుతున్న ముఠాల ఆనుపానులు ఏ మేరకు విస్తరించాయో, ఆన్‌లైన్ కొనుగోళ్ల సంస్కృతి మారుమూల పల్లెలకూ ఎంతగా చొచ్చుకుపోయిందో ఇప్పటికే సరైన లెక్కలు లేవు. 2023నాటికి మాదక ద్రవ్యాల గిరాకీని తగ్గించేందుకు నిరుడు జాతీయ కార్యాచరణ ప్రకటించామంటున్న కేంద్రం, రాబడి మత్తులో జోగుతున్న రాష్ట్ర ప్రభుత్వాలు ఇకనైనా నిద్ర అభినయించడం మాని మేలుకోవాలి. దేశంలో తాలిసారి లిక్కర్ దుని మరిగే వయసు 12.3 ఏళ్లకు పడిపోయిందని, మాదక ద్రవ్యాల నెట్టింట్లో అందుబాటులోకి వస్తున్నాయి. సస్తబారత్ కోసం, ఆరోగ్యకర సమాజాల నిర్మాణం నిజి అలవాటుగా కబ్జుబాటు చాటుతున్న ప్రభుత్వాలు- మద్యప్రవాహాలు ఇల్లాళ్ల పసుపుతాళ్లను తెంచేస్తున్నా కిమ్మనకుండా ఉపేక్షించడమేమిటి? నవయువ శక్తులుగా ఎదిగి ఆక్కరకు రావాల్సిన రేపటితరం మత్తుకు లోబడుతున్నా అవి చేష్టలు దక్కి మౌనంగా చూస్తుండడమేమిటి? ప్రభుత్వాలు రాబడి మత్తును వదిలించుకొని, మాదక మారీచులపై ఉక్కుపాదం మోపితేనే- విషాద పరంపరకు ముగింపు, దేశానికి భవిష్యత్తు!

సమూల మార్పులతో సాగు బాగు

తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు వ్యవసాయరంగానికి పెద్దపీట వేస్తున్నట్లు పలుమార్లు ప్రకటించాయి. 2019-20 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్లో వ్యవసాయ, అనుబంద రంగాలకు రూ.28,866 కోట్లు కేటాయించారు. నిరుటితో పోలిస్తే వ్యవసాయ, సహకార మార్కెటింగ్‌కు 81.51 శాతం, పశుసంరక్ష, మత్స్య శాఖలకు 9.71 శాతం చొప్పున ప్రభుత్వం కేటాయింపులు పెంచింది. తెలంగాణలో ఈ ఏడాది ప్రవేశపెట్టిన ఆనామకు బడ్జెట్లో వ్యవసాయ రంగానికి రూ.20,017 కోట్లు కేటాయించారు. అంతకుముందు ఏడాది ఈ రంగానికి కేటాయించింది రూ.15,788 కోట్లు. రాష్ట్రంలో ఆహార పంటల ఉత్పాదకతను, రైతు ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా పలు మార్లు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. రైతుకు తక్షణం చేయూత ఇచ్చేందుకు రైతుబంధు పథకం కింద ఎకరానికి ఒక్కో పంటకాలానికి రూ.5,000 ఇస్తున్నారు. రుణమాఫీ పథకాన్ని ఆమలు చేస్తున్నారు.

బడ్జెట్లలో నిధుల కేటాయింపులవల్ల ఎక్కువగా ఆ సంవత్సరానికి సరిపడా అవసరాలు తీరవచ్చు. దీర్ఘకాలంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు ఏం చేయాలన్నది మాత్రం మూలాలకు వెళ్లి ఆలోచించి. సాగు సంక్షోభ పరిస్థితుల్లో ఉన్న తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాల ముందు వ్యవసాయ రంగాన్ని సవాలుగా నిలిచింది. ఆహార భద్రత, గ్రామీణ సమగ్ర వికాసం, రైతు ఆర్థిక పురోగతికి మూలసూత్రం- వ్యవసాయ రంగ ఆభివృద్ధి. సాగుకు ప్రభుత్వాలు పెద్దపీట వేసినప్పుడే ఆర్థిక సమతుల్యత సాధ్యమవుతుందన్నది నిర్వివాదం. సంవత్సరాలుగా ఇస్తున్న రుణమాఫీలు, సబ్సిడీలు రైతును ఆర్థికంగా దిగజార్చాయే తప్ప, వారికి పైసా ఉపయోగపడలేదు. ఈ రంగంలో ఇప్పుడు విప్లవాత్మక మార్పులు రావాలి. వ్యవసాయం ఒక పరిశ్రమగా మారాలి. కేంద్ర ప్రభుత్వంకన్నా, రాష్ట్రాలు తీసుకునే చర్యలే వ్యవసాయ రంగ పురోగతిని వేగవంతం చేయగలవు.

- ప్రభుత్వాలకు సవాలుగా వ్యవసాయ రంగం
- సమగ్ర విధానం- విప్లవాత్మక మార్పులు అనివార్యం
- పరిశ్రమగా సేద్యం... సాంకేతికతకు ప్రాధాన్యం

సలహా వ్యవస్థలు అవసరం

అన్నదాతకు వ్యవసాయ, సాంకేతిక సలహాలిచ్చే వ్యవస్థను సంపూర్ణంగా సంస్థరించాలి. కాల్‌సెంటర్, చరవాణి, అంతర్జాలం ద్వారా సలహా ఇచ్చే వ్యవస్థలను స్థాపించాలి. పొలాలు, వీధులను ద్వారా కూడా సలహాలివ్వాలి. ఆర్థులైన శాస్త్రవేత్తలను ఈ వ్యవస్థలో భాగస్వాములుగా చేస్తే రైతులకు నాణ్యమైన సమాచారం లభిస్తుంది. ద్రాక్ష వంటి పంటల్లో ఉన్న హేతుబద్ధ వత్తడి ఆన్ని పంటలకూ విస్తరించవచ్చు. దీనివల్ల వలితాలమీద దృష్టి ఉంచే వ్యవస్థ ఏర్పడుతుంది. రాష్ట్రాల్లో ఉన్న కృషి విజ్ఞాన కేంద్రాలు ఈ పనికి బాగా ఉపయోగపడతాయి. అగ్రోగ్రంగంలో '108' లాగా వ్యవసాయ రంగంలో ఒక సంకాట సలహా పథకం మొదలుపెట్టవచ్చు. రైతు వీరికి ఫోన్ చేస్తే తక్షణం ఈ వాహనం పొలానికి చేరుకునేలా వ్యవసాయ అంబులెన్స్‌లను ఏర్పాటు చేయాలి. అందులో సహచారులతో పాటు, నేల సార పరీక్ష వ్యవసాయ ఉత్పత్తి నాణ్యత పరీక్ష చేసే ప్రయోగశాలలు అందుబాటులో ఉండాలి. ప్రతి రైతు పొలంలో నేలసారాన్ని పరీక్ష చేసి కంప్యూటరీకరించాలి.

నూనె గింజలకు ప్రోత్సాహం

వరిసాగు తగ్గిస్తే నీటి వినియోగం తక్కువవుతుంది. నారు పోసే బదులు నేరుగా విత్తనాలు నాటే పద్ధతి అవలంబించవచ్చు. దీనివల్ల రైతుల లాభాలు పెరుగుతాయి. సాస్యా, ధాన్యాల్లో పప్పుదినుసుల సాగు పెంచాలి. నూనె గింజ పంటలు ఎక్కువగా పండించడం, వేరుశనగ, సోయా, నువ్వులను ఎక్కువగా ప్రోత్సహించడం అవశ్యకం. కూరగాయల సాగు పెంచడానికి అన్ని సదుపాయాలతో ప్రత్యేక జోన్ల ఏర్పాటు చెయ్యాలి. మొక్కజొన్న సాగు విస్తీర్ణం పెరగాలి. పత్తిని దానికి అనువైన భూముల్లో పండిస్తేనే రైతుకు మంచి లాభాలని స్తుంది. నీటి పారుదల, భూసారం తక్కువగా ఉన్న భూముల్లను పత్తి పంటకు వినియోగించకూడదు.

నాణ్యమైన పశుమేత పంటలపై దృష్టి కేంద్రీకరిస్తే పాల ఉత్పత్తి పెంచవచ్చు. రాష్ట్ర స్థాయిలో నిపుణులతో ఒక సంస్థను ఏర్పాటు చేసి, ఏ పంట ఎంత భూమిలో పండించాలనేది ప్రతి ఏటా నిర్ధారించి, రైతులకు సలహా ఇచ్చే బాధ్యతను ఆ సంస్థకు అప్పగించాలి. మన రాష్ట్రాల్లో వాణిజ్యపరంగా రైతులకు లాభదాయకంగా ఉండే పంటలు పండించి, ఆ పరిశ్రమలు నెలకొల్పగలిగే విధంగా వ్యూహరచన చేయాలని ప్రోత్సహించాలి. ఈ వ్యాపారాలకు అనువైన ప్రత్యేక విధానాలను అమలుచేసినప్పుడే ఇది సంభవం.

రైతులతో పంటలవారీగా సంమూలు ఏర్పర చుకుని వాటిలో మరింతగా శోభిల్లేటట్లుగా శ్రద్ధి చేయాలి. అప్పుడే మన చదువుకొక అర్థం ఏర్పడుతుంది.

చదువు పూర్తవేసుకొని ఓ పట్టాను పొందేందుకు నిర్ధారిత కాలం చాలు. చదువు వల్ల మంచి లక్షణాలు పూర్తిగా పొందడానికే చాలా సమయం పడుతుంది. మానవ జీవితమంతా పరచుకోగల విస్తీర్ణం ఉండే చదువుల సారానికి. కొందరికే తృరగా ఒంటపడుతుంది. మరికొందరికే జీవితకాలంలోనూ మనసుకెక్కదు.

ఓ ఘటన, వ్యక్తితో పరిచయం, ఒక చర్చ మనకు కొత్తపాఠాన్ని నేర్పవచ్చు. ఓ ధర్మాన్ని, సత్యాన్ని బోధపవచ్చు. మన అస్తిత్వ ప్రాయాలను మార్చివచ్చు. వాటిని చూసే కోణంలో ఓ కొత్తచూపునివ్వనూవచ్చు. 'ఇది నావ బాగా తెలుసు. నాదే సరైన ఆలోచన. నేను చెప్పిందే సరైనది' అన్న అహంకారపూరిత ఆలోచనలను కొన్ని సందర్భాలు తోసిరాజని మనల్ని దిగ్భ్రాంతుల చేయవచ్చు.

దేనినైనా గణించి తక్కువ సమయంలో చెప్పగలవాడిగా లబ్ధప్రతిష్ఠుడైన ఓ పండితుడిలో గర్వం పొడచూపింది. ఓ గ్రామ పాలిమేరల్లో తారసపడిన నిరక్షరాస్యుడైన పశువుల కాపరితో తన శక్తిని గురించి గొప్పలు చెప్పసాగాడు. ఆయనతో మాట్లాడుతూ ఆ పశువుల కాపరి తన అరచేతిలోకి ఇసుకను తీసుకుని, అరచేతిని మూసి 'అయ్యా, ఈ ఇసుకను గణించి ఎంతుందో చెప్పగలరా?' అన్నాడు. ఆ ప్రశ్న ఆ గణితజ్ఞుని నిర్ఘాంతపరిచింది.

నిర్వాణపోరా తనమేకే చూస్తున్న ఆ పండితుడితో ఆ నిరక్షరకుక్షి- 'ఇది గుప్పెడు ఇసుక. బొటనవేలుకు, చూపుడువేలుకు మధ్య ఉన్న ఇసుకను చిటికెడని, రెండు అరచేతుల్లో ఉంటే, దోనెడు అని అంటారు సామీ!' అని వివరించాడు. తన అహంకారానికి సిగ్గుపడుతూ, ఆ కాపరి లోకజ్ఞానానికి అబ్బుర పడ్డాడా మహాగణితుడు.

జీవితంలో ఎదురయ్యే అనేక అనుభవాలు మనకెంతో నేర్పుతాయి. తారసపడే వ్యక్తులు మనకన్నా జ్ఞానవంతులు కావచ్చు. ఐవి మనకు తెలిసిన ఓ విషయాన్నో, ధర్మాన్నో, సత్యాన్నో కొత్తరీతిలో ఆవిష్కరించవచ్చు. తెలియరానిది అద్భుతంగా చెప్పవచ్చు. ఎందరో మహానుభావులు త్యాగయ్య అనబలో ఆరుమిదే! నేర్చుకోవడం అనేది ఒక నిర్ధిత కాలానికి పరిమితం కాదు. మనలో తనన ఉన్నంతకాలం అది కొనసాగుతూనే ఉండాలి!

- బొడ్డపాటి చంద్రశేఖర్

ఎగుమతులకు పెద్దపీట

వ్యవసాయ పట్టభద్రులు, డిప్లొమా చేసినవారిని గ్రామాల్లో వ్యవసాయ సేవా కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహించాలి. ఈ కేంద్రాల్లో సాంకేతిక సలహాలు, పాలంలో ఉపయోగించే భారీ యంత్రాలను సులభంగా అద్దెకిచ్చే ఏర్పాట్లు, వివిధ వ్యవసాయ పనులను డబ్బు తీసుకుని చేయించిపెట్టే సదుపాయాలు ఉండాలి. విత్తనాలు, ఎరువులు, కీటనాశక మందులు అమ్మకం, బ్యాంకులు, బీమా సంస్థలు, అంతర్జాల సేవలను రైతుకు అందించడం; ఉత్పత్తిని విభజించడంలో సహాయపడటం వ్యవసాయాభివృద్ధికి సోపానాలవుతాయి. వ్యవసాయోత్పత్తుల అమ్మకంలో సమగ్ర మార్పులు చేసి, కొనుగోళ్లలో ప్రైవేటు రంగానికి చోటు కల్పించి, ఎగుమతులకు ప్రోత్సాహమివ్వాలి. రాష్ట్రంలో అన్ని మార్కెట్ యార్డులను కేంద్ర ప్రభుత్వ కార్యక్రమం పరిధిలోకి తేవాలి. వ్యవసాయ రంగంలో సాంకేతిక మార్పులు అందించగలిగే అంతర సంస్థలకు ప్రోత్సాహం కల్పించాలి. ఇండుకోసం రూ.100 కోట్ల నిధిని ఏర్పాటు చెయ్యాలి. గ్రామస్థాయిలో సేకరించిన వివరాలను 'బిగ్‌డేటా'గా అనుసంధానించే సంస్థను ఏర్పాటు చేసి, దానిలవ్ల రైతులకు లాభం చేకూరేలా చూడాలి.

నిల్వలో ఆధునిక పద్ధతులు

వ్యవసాయోత్పత్తుల నిల్వ వ్యవస్థలను ప్రైవేటు రంగంలో నెలకొల్పాలి. దీనివల్ల గిడ్డంగుల్లో చిల్లర వర్తకం, ఆహార శుద్ధి రంగాలకు ఉపయోగపడేలా అవసరమైన ఆధునిక సరఫరా పద్ధతులు, సాంకేతికతను ఉపయోగించడం ప్రయోజనకరం. ఉత్పత్తిని పొలాల్లోనే నిల్వ చేసే విధానాలు రావాలి. ఇందుకోసం సాధారణ, శీతల గిడ్డంగులు అవసరం. 'సైలో' (ఖారీయిత్తుల ధాన్యం నిల్వకు ఉపకరించే వ్యవస్థ)లలో నిల్వ చేయడం ఉత్తమం. దీనివల్ల నిల్వలో వ్యవసాయ ఉత్పత్తులు పాడైపోవటం బాగా తగ్గిపోతుంది. నిల్వ ఉంచి ఉత్పత్తిపై రుణ సదుపాయం ఏర్పాటు చేయవచ్చు.

సమగ్ర విధానమేదీ?

రాష్ట్రానికి ఒక సమగ్ర వ్యవసాయ విధానాన్ని రూపొందించి ప్రకటించాలి. దీనిపై ఆన్ని రాజకీయ పార్టీల మధ్య ఒక ఆవగాహన కల్పిస్తే అందరికీ పథకం పట్ల స్పష్టత వస్తుంది. ముఖ్యమంత్రి నేతృత్వంలో రాష్ట్ర స్థాయి వ్యవసాయ మండలి ఏర్పాటు అవసరం. దీనిలో శాస్త్రవేత్తలు, వ్యవసాయ ఆర్థికరంగ నిపుణులు, పంటలవారీ ప్రతినిధులు సభ్యులుగా ఉండాలి. సేద్యం, రైతు సంబంధిత విధి విధానాలకు దిశానిర్దేశం చెయ్యాలి. ఈ మండలి నిర్ధారణలను ఆన్ని జిల్లాల్లో పకర్షదీనీ అమలు చేసేందుకు ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో అధికారుల కమిటీని నియమించాలి. మన రాష్ట్రాల్లో ఏ పంటలు పండించాలి, ఏ పంటలకు సంబంధించి ఇతర రాష్ట్రాలతో పోటీపడగల సమర్థత ఉంది, దేశంలో ఏ పంటలకు గిరాకీ-సరఫరాల మధ్య ఎక్కువ అంతరం ఉంది. .. తదితరాలను దృష్టిలో ఉంచుకుని నిర్ధరయాలు తీసుకోవడం శ్రేయస్కరం.

ఎటు చూసినా కష్టకాలం

కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ప్రస్తుతం అగమ్యగోచరంగా తయారైంది. కర్ణాటకలో కాంగ్రెస్-జనతాదళ్(ఎస్) కూటమికి చెందిన 16 మంది శాసనసభ్యులు తమ పదవులకు రాజీనామాలు సమర్పించడంతో అధ్యక్ష కుమారస్వామి ప్రభుత్వం మనుగడ అనుమానాస్పదంగా మారింది. తిరుగుబాటు సభ్యుల్లో 13మంది శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీకి చెందినవారే కావడమన్నది ఆ పార్టీ క్రమంగా ప్రాభవం కోల్పోతుండడానికి నిదర్శనం. ఆసెంబ్లీ ఎన్నికల తరవాత జేడీ (ఎస్) నాయకుడు హెచ్.డి.కుమారస్వామికి మద్దతు పలికి ఆయనకు ముఖ్యమంత్రి పీఠం కట్టబెట్టింది మొదలు- కర్ణాటక కాంగ్రెస్ పెద్దలు ఏనాడూ ఆయనను కుదురుకోనివ్వలేదు. ఎన్నికల తరవాత ఎట్టి పరిస్థితుల్లోనూ భాజపాకు అధికారం దక్కుకుండా జేడీ(ఎస్)కు అంతకు దక్కించుకున్న స్థానాల్లో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ హఠాత్తుడిగా మద్దతు పలికింది. రాజకీయ వ్యూహకౌశలంలో ఈ సర్దుబాటు బాగానే కనిపించినా- క్షేత్రస్థాయి ఎన్నికల పోరాటంలో ఆప్పటివరకూ ఒకరిపై మరొకరు దుమ్మెత్తిపోసుకున్న నాయకులంతా పైస్థాయిలో జరిగిన ఒప్పందానుసారం ఉన్న పళంగా కలిసికట్టుగా మనిచేయడం కుదరలేదు. పైపెచ్చు కాంగ్రెస్ నాయకుడు సిద్ధరామయ్య ఏ దశలోనూ కుమార స్వామి ప్రభుత్వానికి హృదయపూర్వక మద్దతు అందించలేదు. సార్వత్రిక ఎన్నికల్లో కర్ణాటకలో మొత్తం 28 సీట్లకుగాను భాజపా 25 స్థానాల్లో విజయకేతనం ఎగరవేయగా- జేడీ(ఎస్), కాంగ్రెస్‌లు కేవలం ఒక్క స్థానంతో సరిపెట్టుకున్నాయి. కర్ణాటక కాంగ్రెస్ శాసనసభ్యుల్లో చాలా పార్టీ నాయకత్వ సామర్థ్యంపై అనుమానాలు పెంచిన పలితాలవి. ప్రస్తుతం కర్ణాటకలో నెలకొన్న రాజకీయ సంక్షోభానికి కారణమిదే!

దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో కాంగ్రెస్ దేగంగా బలం కోల్పోతోంది. తెలంగాణలో కిందటి నెల 12 మంది కాంగ్రెస్ శాసనసభ్యులు ఒక్కపెట్టున పార్టీ మారి తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్)లో చేరారు. అంతకు కొన్ని నెలల ముందు జరిగిన ఆసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ కేవలం 19 స్థానాల్లో విజయం సాధించింది. తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించిన ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆ తర వాత తన శాసనసభ్యత్వానికి రాజీనామా చేయడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ సభ్యుల సంఖ్య 18కి పడిపోయింది. మూడింట రెండొంతుల మంది సభ్యులు వేరుకుంటే పెడితే అది పార్టీ పిరాయింపుల చట్టం పరిధి కిందన రాదు. ఆ నిబంధనను ఉపయోగించుకుంటూ 18మంది సభ్యులు తమ పార్టీని వీడకుండా నిలువరించేందుకు కమల్‌నాథ్ ఎప్పటికిప్పుడు అందరితోనూ సమావేశాలు నిర్వహిస్తూ సకల జాగ్రత్తలూ తీసుకుంటున్నారు.

ఎట్టిపరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ కోటలు టీటలు వారుతున్నాయి. ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో భాజపా కళ్ల చెదిరే విజయం సాధించడంతో వివిధ పార్టీలకు చెందిన సభ్యులు సహజంగానే అటువైపు దృష్టి సారిస్తున్నారు. మరోవంక పార్లమెంటు ఎన్నికల ఫలితాలు వెలువడిన రెండో రోజే ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ తన పదవికి రాజీనామా సమర్పించడంతో శ్రేణులు అయోమయంలో పడ్డాయి. ఆప్పటివరకూ దిశానిర్దేశం చేసే నాయకుడిని ఎంపిక చేయకపోవడంతో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తల్లో నైతిక స్థైర్యం సడలితోందన్నది కాదనలేని వాస్తవం. మరోవంక కర్ణాటక వంటిచోట్ల 80 ఆసెంబ్లీ సీట్లలో విజయం సాధించి కూడా, 87మంది సభ్యులున్న జేడీ(ఎస్)తో పోలిస్తే సంకీర్ణ ప్రభుత్వంలో తమ సభ్యులకు సరైన ప్రాతినిధ్యం దక్కలేదన్న ఆవేదన కాంగ్రెస్ నాయకుల్లో ఉంది. సార్వత్రిక ఎన్నికల్లో భాజపా ఘన విజయంతో- కాంగ్రెస్ సభ్యుల్లో అంతకాలం గూడుకట్టుకున్న అసంతృప్తి ఒక్కసారిగా పెల్లుబికింది. ప్రస్తుతం కర్ణాటకలో నెలకొన్న రాజకీయ సంక్షోభం ఏ మలుపు తిరుగుతుందన్న దాన్నిబట్టి- వివిధ రాష్ట్రాల్లో కాంగ్రెస్ భవిష్యత్తు ఆధారపడి ఉంది.

- వీరేంద్రకపూర్

తరుగుతున్న కాంగ్రెస్ ప్రాభవం

ఈనాడు లేఖలు

ప్రభుత్వ ఆస్పత్రులను ఆధునికీకరించండి

తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వసుపత్రుల పరిస్థితి దయనీయంగా ఉంది. తెలంగాణ రాష్ట్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రా(పీహెచ్‌సీ)లకు మందుల సరఫరా నత్తనడకగా సాగుతోంది. గ్రామీణ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నో జిల్లాల్లో పీహెచ్‌సీలు శిథిలావస్థలో ఉన్నాయి. రెండు రాష్ట్రాల్లోనూ వైద్యుల అందుబాటులో అంతంతమాత్రమే. ప్రభుత్వాలు వైద్యారోగ్య రంగంలో ఎన్నెన్నో పథకాలను ప్రకటిస్తున్నా ఆ ఫలాలేవీ ఆట్టడుగు వర్గాల ప్రజలకు చేరువ కావడం లేదు. సామాన్యులకు నాణ్యమైన వైద్యం అందడం లేదు. రోగం ముదరకముందే గుర్తించి, సరైన చికిత్స అందజేయాలి. గ్రామీణ ప్రాంతాల్లోని ఆస్పత్రుల్లో ఆయినీ వైద్య సదుపాయాలు కల్పించి, వైద్యులు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడగిలిగితే ప్రజారోగ్యం విషయంలో లక్ష్యాలు నెరవేరుతాయి.

- ధార్ల హనీష్ అమీర్‌పేట, హైదరాబాద్

పులులకు పొంచి ఉన్న ముప్పు

తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం యరేనియం నిల్వల ఆత్మపై సర్వే చేయడానికి సిద్ధమవుతోంది. ఇదే జరిగితే దక్షిణ తెలంగాణలోని ఏక్రకై పెద్దపులుల ఆభయారణ్యం ఆప్రమాదపు కనుమరుగవుతుంది. ఇటీవలే తినవలవల ఒక పెద్దపులి, రెండు పిల్లలు మరణించాయి. ఆ ఉదంతాన్ని మరవకముందే ప్రభుత్వం చేసిన ఈ ప్రకటన రాష్ట్రంలో అందోళన కలిగిస్తోంది. గుజరాత్‌లో సైనింగ్, రేడియేషన్ వల్ల ఆసియా సింహాలు మృత్యువాత పడుతున్నాయి. యురేనియం తవ్వకాలు ఇప్పటికే కేంద్రం ఆటమిక్ మినరల్ డైరెక్టరేట్‌లకు సూత్రధారుల ఆనుమతినివ్వడంపై పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కృష్ణా నదీతీరం దగ్గరగా ఉందంటూ యురేనియం తవ్వకాలతో జనిష్టత్తులో పర్యావరణం, వన్యప్రాణులతో పాటు, స్థానిక మనుగడకూ ముప్పు వాటిల్లనుంది. క్షేత్రస్థాయిలో ఈ సమస్యలను అధ్యయనం చేసి, పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే.

- బి.ప్రవీణ్, గీసుకొండ, వరంగల్ జిల్లా

జీవితాంతం...

ఒక విశ్వవిద్యాలయ విద్యార్థి తన ఆచార్యుడి దగ్గరకు వెళ్లి 'నా చదువు పూర్తి అయింది. ఆశీర్వదించండి' అన్నాడు. దానికాయన 'ఆవునా? నాది ఇంకా పూర్తి కాలేదు' అన్నాడు ఆశ్చర్యంగా. విద్యార్థి మాటలు అతడి అపరిపక్వ స్థితిని, ఆచార్యుడి మాటలు ఆయన పరిపక్వ స్థాయిని తెలియజేస్తాయి. ఒక నిర్ధిత కాలంలో విశ్వవిద్యాలయం నుంచి ఓ పట్టా పొందడానికి అవసరమైన చదువును పూర్తి చేశానన్నది విద్యార్థి భావమైతే, జీవితాంతం ఈ చదువు కొనసాగుతూనే ఉండాలన్నది ఆచార్యుల తలంపు.

విద్యాలయం నుంచి పొందే పట్టాలు జీవనోపాధికి అవసరమైన ఉద్యోగాన్నిస్తాయి. అది మనం ఆర్థికంగా నిలబడటానికి. సమాజంలో గౌరవప్రదమైన జీవనం సాగించడానికి ఓ ఆలంబనవుతుంది.

చదువు మనకు జ్ఞానాన్నిస్తుంది. వినయం విద్యేయలు వస్తాయి. యుక్తాయుక్త విచక్షణను, పరిశీలనా శక్తిని ప్రసాదిస్తుంది. విజ్ఞానాన్ని ఇస్తుంది. మన నడవడికను దిద్దుకునేందుకు స్మార్థంలో పయనించేటందుకు దోహదపడుతుంది. నాగరికతను నేర్పి, హృదయ సంస్కారాన్ని పెంచుతుంది. సంజ్ఞ స్తంగా చదువుల సారమిది.

ఈ సారాన్ని (మన) జీవితమనే నదిలో ప్రవహింపజేయాలి. జీవనగమనంలో చదువులలో ఒనగూడిన వాటినన్నింటినీ ఆచరించాలి. నిరంతరం వాటిని మెరుగుపరచుకుంటూ ముందుకు సాగాలి. నవీన సంస్కారాన్ని వీటితో మరింతగా శోభిల్లేటట్లుగా శ్రద్ధి చేయాలి. అప్పుడే మన చదువుకొక అర్థం ఏర

మొదటి 'ట్యాంక్' ప్రింటర్

గ్యాడ్జెట్ గురూ

ఇంట్లో.. ఆఫీసులో ఎక్కడైనా ప్రింటర్‌లో టోనర్ అయిపోతే మార్చడం కొంచెం కష్టమే. అవగాహన ఉంటే తప్ప.. ముందుగా ఎలాంటి అవగాహన లేకుండానే క్షణాల్లో లేజర్ ప్రింటర్‌ని రీఫిల్ చేసేలా హెచ్‌పీ కంపెనీ తొలిసారి 'లేజర్ ట్యాంక్ ప్రింటర్'ని అందుబాటులోకి తెచ్చింది. దీంతో ప్రింటర్ టోనర్‌ని క్షణాల్లో లోడ్ చేయొచ్చు. నిమిషానికి 20పేజీలు ప్రింట్ చేయగలదు. ఒకసారి టోనర్‌ని లోడ్ చేస్తే సుమారు 5000పేజీలు ప్రింట్ తీసుకోవచ్చు. హెచ్‌పీ రూపొందించిన ప్రత్యేక యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకుని ఎక్కడి నుంచైనా ప్రింట్‌లు తీసుకోవచ్చు. మూడు రకాల వేరియంట్స్‌ని హెచ్‌పీ అందిస్తోంది. వాటి ధరలు రూ.13,599 నుంచి ప్రారంభం.

స్మార్ట్ 'ఫిట్'

తక్కువ బడ్జెట్‌లో స్మార్ట్ ఫీచర్లతో లెనోవా కంపెనీ కొత్త ఫిట్‌నెస్ బ్యాండ్‌ని మార్కెట్‌లోకి తెచ్చింది. 0.87 అంగుళాల ఓఎల్‌ఈడీ తాకేతెరతో అపరేట్ చేయొచ్చు. ఒకసారి ఛార్జ్ చేస్తే 20 రోజుల పాటు పని చేస్తుంది. బ్యాటరీ సామర్థ్యం 100ఎంఏహెచ్. పరుగు, నడక, సైక్లింగ్ తదితర వ్యాయామాలు చేస్తున్నప్పుడు ట్రాక్ చేస్తుంది. ఎంత కష్టపడ్డారో చెబుతుంది. మెసేజ్‌లు, వాయిస్‌కాల్స్‌ని బ్యాండ్ నుంచే యాక్సెస్ చేయొచ్చు. నిద్రిస్తున్న సమయంలో 'ఫేస్ మానిటరింగ్ సిస్టం' ఎంత సమయం గాఢ నిద్రలో ఉన్నారో ట్రాక్ చేసి చెబుతుంది. 24 గంటలూ గుండె లయని గమనిస్తుంది. అంతే కాకుండా చాలా సమయం కూర్చొని పనిచేస్తే 'ఎక్కువ సమయం కూర్చున్నారు. కాసేపు నడవండి' అని సూచిస్తుంది కూడా.. స్మార్ట్ ఫోన్ల లెనోవా సంబంధిత యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకుంటే చాలు ఈ ఫీచర్లన్నింటినీ వినియోగించుకోవచ్చు. ధర రూ 1,499

నీ ముఖమే నేకోరుతున్నా..



డెబిట్ కార్డులు, క్రెడిట్ కార్డుల మోతలేదు. గుర్తింపు పత్రాలు, యునిక్ నంబర్లని చూపించాల్సిన జంఝాటం లేదు..
మీరు చూస్తే చాలు!
ఓ నవ్వు రువ్వితే చాలు!
షాపింగ్ చేయాలనుకున్నా, సినిమా టిక్కెట్ కొనుక్కోవాలన్నా, హోటల్‌లో తినాలనుకున్నా, ఓ ఓరచూపు విసిరితే సరి. బిల్లు కట్టేసినట్టే! ఎయిర్‌పోర్టులో, బ్యాంకులో మీ ముఖమే మీ పాస్‌వర్డ్. వాహ్.. అద్భుతమైన పరిజ్ఞానం కదా?
ఇంకొంచెం ముందుకెళితే...
ప్రపంచంలో ఏమూలకి వెళ్లినా మిమ్మల్ని గమనించే కెమెరాల కళ్లు నీడలా మీ వెంటే ఉంటాయి. ఆఫీసులో పనిమానేసి నిద్రపోయినా, కారు డ్రైవింగ్‌లో అప్రమత్తంగా లేకపోయినా, సరైన ఆధారం లేకుండా దేశం విడిచి వెళ్లాలనుకున్నా మీ ముఖమే మిమ్మల్ని పట్టిస్తుంది.
ఫేస్ రికగ్నిషన్ ఇప్పుడో సరికొత్త విప్లవం. అయితే గోప్యత లేకపోవడం 'ప్రైవసీ క్రైసిస్' వంటివి మన ముందున్న సవాళ్లు..

ప్రమాదాలు జరగకుండా: వాహనదారుడు నిద్రలేమితో ఉన్నా, నిద్రపుగా డ్రైవింగ్ చేస్తున్నా.. ఆ విషయాన్ని గుర్తించి అప్రమత్తం చేయడానికి జపాన్‌లోని స్టార్టప్ కంపెనీలు ఎఫ్ఆర్ సాయంతో కొన్ని యాప్‌లు తయారుచేశాయి. కొత్తతరం ఎస్‌యూవీ వాహనాల్లో ఈ ఎఫ్ఆర్‌తో పనిచేసే ఫీచర్లని ప్రవేశపెట్టి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాయి.

రాబోయే ఒలింపిక్స్‌లో సైతం క్రీడాకారులు, ప్రేక్షకులు కాకుండా ఆసాంఘిక శక్తులు, అనుమతి లేనివారు మైదానాల్లో ప్రవేశించకుండా ఉండేందుకు ఐడీ కార్డులని కాకుండా ఈ ఫేస్ రికగ్నిషన్ విధానాన్ని వాడుకోవాలని చూస్తోంది జపాన్ ప్రభుత్వం.

వ్యాధులని వేగంగా పసిగట్టేస్తాయి: జన్యుపరమైన వ్యాధులని నిర్ధారణ చేసేందుకు పట్టే సమయాన్ని తగ్గించడానికి ఎఫ్ఆర్ విధానం సమర్థంగా పనిచేస్తుందట. జన్యుపరమైన వ్యాధులున్న వారి చిత్రాలను సేకరించి వాటిని నమూనా చిత్రాలుగా తీసుకుంటారు. కృత్రిమ మేధస్సుతో పనిచేసే కెమెరాలు వాటితో పోల్చి చూస్తూ.. చాలా తేలిగ్గా, వేగవంతంగా కొత్తవారిలో వ్యాధి నిర్ధారణ చేస్తాయి.

పోలీస్ వాహనాలకు: పోలీస్ వాహనాలకు అమర్చిన ఎఫ్ఆర్ కెమెరాలు.... చుట్టుపక్కల ఎవరైనా నేరగాళ్లు ఉంటే వారిని అప్పటికే తమ వద్ద ఉన్న డేటాతో పోల్చిచూసుకుని ఆ సమాచారాన్ని పోలీసులకు తెలియజేస్తాయి. ఒకే చోట నేరగాళ్లు ఎక్కువమంది ఉంటే అప్పుడే నేరం జరిగే అవకాశం ఉందనే విషయాన్ని ముందుగానే తెలియజేస్తాయి.

అక్రమ వలసలకు అడ్డుకట్ట: మనుషుల అక్రమరవాణా, అమ్మాయిలపై వేధింపులు... మిస్సింగ్ కేసులు. వీటికి ఫేస్ రికగ్నిషన్‌తో సమర్థంగా అడ్డుకట్ట వేసే ప్రయత్నం చేస్తున్నాయి కొన్ని స్టార్టప్ సంస్థలు. తప్పిపోయిన అమ్మాయి ఫొటో లేదా... వీడియోని సేకరించి ఫేస్ ప్రింట్ లీయడం ద్వారా... ఆన్‌లైన్‌లో లేదా ప్రపంచంలో ఎక్కడున్నా ఆ అమ్మాయిని గుర్తించవచ్చు. ఒక దేశం నుంచి మరొక దేశానికి లేదా ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి అక్రమంగా తరలిస్తున్నప్పుడు ఎఫ్ఆర్ ద్వారా తేలికగా అడ్డుకట్ట వేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. మన దేశంలో ఇప్పటికే ఈ ఫేస్ రికగ్నిషన్ విధానం ద్వారా కొన్ని మిస్సింగ్ కేసుల్లో విజయం సాధించారు.

పనిచేసే చోట నిద్రపోతే
పని ప్రదేశాల్లో ఉండేవారిని నిరంతరం ఈ ఎఫ్ఆర్ కెమెరాలు పసిగట్టేస్తుంటాయి. ఉద్యోగుల్లోని నిద్ర, సంతోషం, అలసట వంటి భావోద్వేగాలని, ముఖకవళికలని నిరంతరం గమనిస్తూ ఉంటాయి. నిద్రపోయే వారిని తట్టిలేపడానికి కూడా పరికరాలని తయారు చేస్తున్నాయి కొన్ని సంస్థలు.

గోప్యత మాటేంటి?: మనం ఎక్కడి నుంచి ఎక్కడకు వెళ్లాం. ఎవరితో మాట్లాడాం. మన బంధువులు... మన స్నేహితులు అందరి గురించి ఆరాతీస్తాయి ఈ కెమెరాలు. ఆఖరుకి మనం పబ్లిక్ టాయిలెట్లని ఎన్నిసార్లు వాడుకున్నాం అనే విషయాన్ని కూడా లెక్కగట్టి చెబుతాయి. మన అనుమతి లేకుండా మనల్ని స్కాన్ చేయడం, మనపై నిమా వేయడం అనేది మన గోప్యతకు భంగం కలిగించడమే కదా! అలా సేకరించిన డేటాని సంస్థలు మంచి కోసమే వాడతాయా.. లేక మనకు ఇబ్బంది కలిగించే అంశాలు కూడా ఉంటాయా? అసలు మన అనుమతితోనే మన డేటాని తీసుకుంటున్నాయా లేక ఎక్కడ నుంచి ఈ డేటాని సేకరిస్తున్నాయి. ఇవన్నీ మన ముందున్న ప్రశ్నలు. అప్పటికయితే ఈ విషయాలపై పూర్తి సమాధానం లేదు కాబట్టి... సామాజిక మాధ్యమాల్లో ప్రతి సందర్భాన్ని సమాయి చేయకపోవడం, కాస్త అప్రమత్తంగా వ్యవహరించడమే మంచిది.

చైనాలో... 'అక్కడా' వదలరు
అత్యధిక జనాభాగల చైనా తమ దేశంలో నేరాలు తగ్గించడానికి, పౌరులకు భద్రత పెంచడానికి ఎఫ్ఆర్ విధానాన్ని విరివిగా ఉపయోగిస్తోంది. వచ్చే ఏడాది 40 కోట్ల కెమెరాలని దేశమంతటా ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉంది. తమ దగ్గర ఉన్న డేటాతో.. ఎఫ్ఆర్ కెమెరాలు పౌరుల చర్యలని పోల్చిచూస్తూ వారిపై నిఘా ఉంచుతాయి. వివిధ సందర్భాల్లో పౌరుల ప్రవర్తనని నమోదు చేస్తుంటాయి. కెమెరా ఇచ్చిన వివరాల ఆధారంగా పౌరులకు 'సోషల్ క్రెడిట్ స్కోర్' ఇస్తుంది అక్కడి ప్రభుత్వం. పౌరుల్లో సత్ప్రవర్తన పెంచడమే ఈ సోషల్ క్రెడిట్ స్కోర్ లక్ష్యం అని అంటోంది. కేఫేలు, రెస్టారెంట్లు మొదలుకుని... పబ్లిక్ టాయిలెట్లలో సైతం ఈ కెమెరాల నిఘా ఉంటుంది. ఎవరైనా పరిమితికి మించి టాయిలెట్ పేపరుని వాడాలనుకుంటే ఒకసారి ఫేస్ టర్నింగ్ ఇచ్చుకోవాల్సిందే. ఒక వేళ ఇష్టానుసారం వాడితే వాళ్లపైన చెడ్డ పౌరుడనే ముద్ర వేస్తుంది.

ఎలా గుర్తిస్తారు?
మనం వేలిముద్రలని స్కాన్ చేసినట్టుగా... కెమెరాల సాయంతో ముఖాన్ని వివిధ భంగిమల్లో స్కాన్ చేస్తారు. ముక్కు, పెదవులు, కనుబొమలు, గడ్డం, ముఖంలో ఇతర వంపులని ముఖ్య కేంద్రాలుగా పరిగణించి నోడల్ పాయింట్స్‌ని గుర్తిస్తుంది కెమెరా. 80శాతం పైగా ఉండే ఈ బిందువుల ఆధారంగా మన ఫేస్ ప్రింట్ తయారవుతుంది. ఇలా గుర్తించిన చిత్రాలకి ఆయా వ్యక్తుల వయసు, లింగికత, దేశం, ఇతర సామాజిక వివరాలు జతచేస్తే వారిని ఎక్కడున్నా క్షణాల్లో గుర్తుపట్టేయొచ్చు. నిన్నటివరకూ ఫేస్‌బుక్, ఫోన్ అన్‌లాక్ వంటి ప్రయోజనాలకు మాత్రమే పరిమితం అయిన ఈ పరిజ్ఞానాన్ని ప్రపంచవ్యాప్తంగా ఎటువంటి ప్రయోజనాల కోసం వాడాలనుకుంటున్నారో చూద్దాం.

భద్రకు భద్రత
అమెరికాలో ఇప్పటికే ఇళ్ల, ఆఫీసులకు ఈ కృత్రిమ మేధస్సుతో పనిచేసే ఎఫ్ఆర్ కెమెరాలను భద్రత కోసం అమర్చుకున్నారు. ఐవి ఆపరిచితులు ప్రవేశిస్తే ఆ సమాచారాన్ని ఇట్టే తెలియజేస్తాయి.

వారెవ్వా వైర్‌లెస్ ఛార్జర్లు

ఛార్జర్ ఎక్కడుందో వెతుక్కోవడం.. పోర్టుకి సరిగ్గా పిన్ చేయడం.. ప్లగ్‌కి అడాప్టర్ పెట్టడం.. ఆ రోజులు పోయాయ్! ఇప్పుడంతా వైర్‌లెస్ ఛార్జింగ్. ఫోన్‌ని తీసుకెళ్లి స్టాండ్‌పై పెడితే చాలు.. ఛార్జ్ అయిపోతుంది. కొత్తగా మార్కెట్‌లోకి వచ్చిన ఫై ఎండ్ ఫోన్‌లన్నీ వైర్‌లెస్ ఛార్జింగ్‌ని సపోర్టు చేసేవే! దీంతో భిన్నమైన వైర్‌లెస్ ఛార్జర్లు పుట్టుకొస్తున్నాయి. విక్నాలజీ ప్రియులు మెచ్చిన కొన్ని ఇవిగోండి..

స్టాండే.. కాని ఛార్జర్

Nomad Wireless Charging Stand Desk Charger
ఐఫోన్ యూజర్ల కోసం ప్రత్యేకంగా డిజైన్ చేసిన స్టార్డ్ వైర్‌లెస్ ఛార్జర్. ఐఫోన్ 8 మోడల్ తర్వాత ఆస్సి వర్షన్లకి ఇది సపోర్ట్ చేస్తుంది. ఫోన్‌లో వీడియో లేదా ఇతర కంటెంట్‌ని చూడ్డానికి వీలుగా స్టాండ్ ఛార్జ్‌ని రీడిజైన్ చేశారు. ప్రయాణ సమయంలో సౌకర్యవంతంగా వాడుకోవచ్చు. 7.5 వాట్ల జెపాసిటీతో ఐఫోన్స్‌కి ఛార్జ్ చేసుకోవచ్చు. ఆండ్రాయిడ్ ఫోన్లనీ సపోర్టు చేస్తుంది.
ధర రూ. 7350

స్పీకర్ కూడా...

iBTW23
చూస్తుంటే ఇదేదో బ్లూటూత్ స్పీకర్ బాక్సులా ఉందే అనుకుంటున్నారా? మీరు ఊహించింది కరెక్టేగానీ.. అంతకుమించి మరో సౌకర్యం కూడా ఉంది. అదేంటంటే దీనిపైన ఫోన్ ఉంచితే వైర్‌లెస్‌గా ఫోన్ ఛార్జ్ అవుతుంది. అంతేకాదు.. ఫోన్‌తో జతకట్టి అలారంలా పని చేస్తుంది. బిల్ట్‌ఇన్‌గా ఏర్పాటు చేసిన మైక్‌తో ఫోన్ కాల్స్ మాట్లాడొచ్చు. ఐఓఎస్ 8 తర్వాత మోడళ్లను సపోర్టు చేస్తుంది.
ధర రూ. 9,999

తెల్లగా అల్లుకుంటుంది..

Huawei CP60 Wireless Quick Charger
నాజూకుగా తిరిదిద్దిన వైర్‌లెస్ ఛార్జింగ్ ప్యాడ్ ఇది. చూడటానికి గుండ్రని ఆకారంలో ఉంది ఫోన్‌తో జతకట్టి వైర్‌లెస్‌గా ఛార్జ్ చేస్తుంది. 15వాట్ల వరకు ఛార్జ్ చేసుకోవచ్చు. దీనికి గల మరో ప్రత్యేకత ఏంటంటే బయటి వాతావరణాన్ని బట్టి అవుట్ పుట్ పవర్‌ని నియంత్రించుకుంటుంది. తక్కువ బడ్జెట్‌లోనే ఆన్‌లైన్ అంగళ్లలో అందుబాటులో ఉంది.
ధర రూ.3,999

వైర్‌లెస్ పవర్‌బ్యాంకు

Ambrane PW-11 10000 mAh
బయటికి వెళ్తే పవర్ బ్యాంకు ఉండాల్సిందే. కొన్నిసార్లు పవర్‌బ్యాంకు పెట్టుకుంటారుగానీ.. కేబుల్ మర్చిపోతారు. అలాంటప్పుడు ఎలా? పవర్ బ్యాంకు కూడా వైర్‌లెస్‌గా ఛార్జింగ్ చేస్తే సరిపోతుంది. అలాంటిదే ఇది. దీని సామర్థ్యం 10,000 ఎంఏహెచ్. 'క్యూ ఛార్జింగ్ టెక్నాలజీ'తో ఇది ఫోన్‌ని వైర్‌లెస్‌గా ఛార్జ్ చేస్తుంది. రెండు పోర్టులు ఉన్నాయి. దీన్ని ఫుల్ ఛార్జ్ చేయడానికి పట్టే సమయం 8 గంటలు. డిజిటల్ డిస్‌ప్లేతో పవర్ బ్యాంకు సామర్థ్యాన్ని తెలుసుకోవచ్చు.
ధర రూ.1,999

పెన్ స్టాండ్ కూడా...

XECH WIRELESS CHARGER PEN STAND
ఆఫీసులో లేదా ఇంట్లో బల్లపై పెన్ స్టాండ్ ఉంచుకుంటాం. పక్కనే కచ్చితంగా ఛార్జర్ లేదా పవర్ బ్యాంకు ఉంటాయి. వాటన్నింటినీ ఒక్కటిగా చేసి వాడుకుంటే బాగుంటుంది కదూ! ఇక్కడ కనిపించే వైర్‌లెస్ ఛార్జర్ అలాంటిదే. పోన్‌ని స్టాండ్‌కి పెడితే చాలు. ఛార్జ్ అవుతుంది. వెనకే ఉన్న స్టాండులో పెన్‌లు, పెన్సిళ్లు పెట్టుకోవచ్చు.

తాజా

అదిరే కెమెరా కళ్లు

ముందు, వెనకా ఒకే సామర్థ్యం కూడిన కెమెరాలతో తక్కువ బడ్జెట్‌లో స్మార్ట్ ఫోన్‌ని విడుదల చేసింది ఐటెల్‌కిన్. పేరు 'హాట్ 7'. తెర పరిమాణం 6.2 అంగుళాలు. 4జీబీ ర్యామ్. 64జీబీ ఇంటర్నల్ మెమొరీ. కావాలంటే 256 జీబీ వరకూ మెమొరీని పెంచుకోవచ్చు. బ్యాటరీ సామర్థ్యం 4000ఎంఏహెచ్. ముందు, వెనకా రెండు కెమెరాల సామర్థ్యం (13, 2 మెగాపిక్సల్) ఒక్కటే. కృత్రిమ మేధస్సు (ఏఐ) సపోర్టుతో ఫొటోలను ఆకట్టుకులా మార్చేస్తుంది. అందుకు తగినట్టుగా 8 రకాల కెమెరా మోడ్స్‌ని ఎంపిక చేసుకోవచ్చు. ఆండ్రాయిడ్ 9.0 ఓఎస్‌తో పని చేస్తుంది.
ధర రూ 7,999

స్మార్ట్ 'హోమ్'

పటుంబం మొత్తం సరదాగా ఏడైనా విహారానికి, దూర ప్రాంతాలకు వెళ్లేటపుడు ఇంటికి తాళం వేసి ఆస్సి జాగ్రత్తలు తీసుకుంటాం. కానీ, తిరిగి వచ్చేంత వరకూ హోం సెక్యూరిటీ గురించి ఆలోచిస్తూనే ఉంటాం. ఆ ధ్యాసని పదిలేసి నిశ్చింతగా ఉండేందుకు 'ఇన్ 300 వీడియో డోర్ ఫోన్'ని సెట్ చేసుకుంటే సరి. కెమెరా, మైక్ ఉన్న చిన్నపాటి డోర్ బెల్‌ను గుమ్మం పక్కనే అమర్చితే చాలు. మీరు లేనప్పుడు ఇంటికి ఎవరెవరు వచ్చి వెళ్తున్నారో తెలుసుకోవచ్చు. వారితో మాట్లాడొచ్చు. ఒకవేళ బందులువుల్లెతే ఇంటి తాళం తెరవచ్చు. వ్యవస్థ మొత్తం ఇంటర్నెట్ ఆధారంగా స్మార్ట్ ఫోన్‌ని కనెక్ట్ అయ్యి పని చేస్తుంది. మొత్తం ఆపరేషన్‌ని యాజర్ ఫ్రెండ్లీగా చేసేందుకు ప్రత్యేక యాప్‌ని ఇన్‌స్టాల్ చేసుకోవాలి.
ధర రూ 60,000

సెక్యూరిటీ

తాళం వేసి ఊరెళ్లేప్పుడు ఇంటిపై.. పార్క్ చేసి లోపలికి వెళ్లేప్పుడు కారుపై..ఓ కన్నేసి ఉంచే ప్రత్యేక వ్యవస్థ ఉంటే రిలాక్స్‌గా పని చేసుకోవచ్చు కదా! అయితే, వీటి గురించి కచ్చితంగా తెలుసుకోవాలి..

ఒకటి ఇంటికి.. మరోటి కారుకి

డ్యాష్‌బోర్డుపై కెమెరా కన్ను..

కారు వాడుతున్నప్పుడు సెక్యూరిటీ పరమైన జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి. ప్రయాణాల్లో అనుకోని యాక్సిడెంట్లు... దాడులూ జరగొచ్చు. అలాంటప్పుడు వెళ్లే ప్రయాణాన్ని మూడో కంటితో కనిపెడుతూ సాగితే! పార్క్ చేసి తిరిగి వచ్చే వరకూ కారుకి ఓ కంట కనిపెట్టే నిమా వ్యవస్థ ఉంటే! AUKEY Dash కెమెరాతో సాధ్యమే. రిజల్యూషన్ 1080 పిక్సల్స్. ఇది కారు డ్యాష్‌బోర్డుపై కూర్చుని 170డిగ్రీల కోణంలో నిమా చేస్తుంది. కారు లోపల, బయట ఏం జరుగుతోందో 1080పిక్సల్‌తో రికార్డు చేస్తుంది.. కారు పార్క్ చేసి వెళ్లాక చుట్టుపక్కల ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరుగుతున్నట్లు అనిపిస్తే అలర్ట్ మెసేజ్‌లు పంపుతుంది. రాత్రి సమయాల్లోనూ నాణ్యమైన వీడియోను తీస్తుంది. మొత్తం సౌకర్యాల్ని సులభంగా వాడేందుకు ప్రత్యేక యాప్‌ని ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకోవాలి.
ధర రూ. 4,200

ఈనాడు సినిమా

నటించడం కాదు... జీవించారు అనే మాటలు అప్పుడప్పుడు వినిపిస్తుంటాయి. లక్ష్మి నటన చూసిన ప్రతిసారీ ఆ మాట ప్రేక్షకుల నోట అప్రయత్నంగా రావాల్సిందే. తెరపై పాత్ర కనిపించాలి తప్ప... తాను కాదన్నట్టుగా పాత్రల్లో ఒదిగిపోతుంటారు లక్ష్మి. ఆమెది కంపష్ట సినీ ప్రయాణం. కథానాయికగా దక్షిణాదితో పాటు హిందీలోనూ ఓ వెలుగు వెలిగారు. ప్రస్తుతం క్యారెక్టర్ నటిగా గుర్తుండే పాత్రలు చేస్తున్నారు. ఆమె ఇటీవల 'ఓ బేబీ'లో నటించి, ప్రేక్షకుల హృదయాల్ని మరోమారు తడిమారు. ఈ సందర్భంగా లక్ష్మితో 'ఈనాడు సినిమా' ముచ్చటించింది.

లక్ష్మి

సినిమాలు కూడా ఇంట్లో చూస్తే ఎలా?

'ఓ బేబీ'లో మీ పాత్రకి ఈ స్థాయి స్పందని ఊహించారా?

సినిమా ఇలా ఉండాలని దర్శకనిర్మాతలు బలంగా తీర్మానించుకొన్నారు కాబట్టే ఈ విజయం, ఈ స్పందన. నాపై నమ్మకంతో అవకాశం ఇచ్చారు. ఇది సమష్టి విజయం.

'మిథునం' తర్వాత ఎక్కువ సినిమాలు చేయలేదు, కారణమేంటి?

ఒకే తరహా పాత్రలు రావడమే కారణం. 'నిన్నే పెళ్లాడతా' తర్వాత అందరూ అలాంటి పాత్రల తోనే వచ్చారు. 'మురారి' తర్వాత మళ్లీ అలాంటి పాత్రలే. 'మిథునం' తర్వాతా అంతే. కొన్నిసార్లు మాత్రం నాలో భిన్న రకాల ప్రతిభ ఉందని నమ్మి అలాంటి పాత్రలు చేసే అవకాశాన్నిస్తుంటారు. అప్పుడే 'మిథునం', 'ఓ బేబీ' లాంటి సినిమాల్లో కనిపిస్తుంటా.

'ఓ బేబీ'లో మీ పాత్రలా మీవా జీవితంలో మెచ్చి చెళ్లే అవకాశం వస్తే ఏం చేస్తారు?

నేను తొలి అవకాశంలోనే బాగా బతికాను. నాకే కొరతా లేదు. నా జీవితంలో ఇది వద్దూ, అది వద్దూ అని కొట్టేసి మళ్లీ రాయాలని కోరుకునే ఇక నేను నేను కాదు. కాకపోతే చాలా మంది జీవితాలు 'ఓ బేబీ'లో నా పాత్రకి దగ్గరగా ఉంటాయి. వాళ్లలో చాలా ప్రతిభ ఉంటుంది. కానీ రకరకాల కారణాలతో వాళ్ల జీవితంలో చేయాలనుకొన్నది చేయలేరు. నా తరానిదీ ఇదే కథ. కానీ నేను ఏది కావాలనుకున్నానో, అదే అయ్యాను.

ఇదివరకటిలాగా కుటుంబ చిత్రాలు వస్తున్నాయి. ఇది ఎలాంటి పరిణామం?

అది మంచి పరిణామం. విదేశాల్లో సొంత వాళ్లను కూడా పేర్లతో పిలుస్తారు. కానీ మన దేశంలో ఇతరులని కూడా తాతయ్య, బామ్మ, బాబాయ్, పెళ్లి అని ఆప్యాయంగా పిలుస్తారు. భావి తరాలు మాత్రం అలాంటి అనుబంధాల్ని పోగొట్టుకొంటున్నాయి. ఇలాంటి సినిమాలు వచ్చి విలువల గొప్పతనాన్ని చెబుతున్నాయి.

మీ హావభావాలను అనుకరించడంలో సమంతకు సంచాలు ఇచ్చారా?

నాకే ఎవరైనా సలహాలు ఇవ్వాలి తప్ప, నేను ఇవ్వడమా? ఒక రోజు సెట్‌కి వచ్చి అలా నిలబడి నన్ను చూస్తూ ఉంది. 'మీరు ఇలా కాళ్ళు ఊపుకుంటూ నిలుచున్నారు. నేనూ అలా నిలుచుంటా' అంది. తనకు నేర్పుకోవాలనే పట్టుదల ఉంది.

ఇప్పుడొస్తున్న సినిమాలు చూస్తుంటారా?

అన్ని సినిమాలు థియేటర్‌లోనే చూస్తుంటా. ఇంట్లో అయితే అవాంతరాలు వస్తుంటాయి. అరగంటకోసారి ఎవరో ఒకరు నీళ్లు కావాలని అంటారు. అక్కడ సినిమా ఆపేయాల్సిందే. అదే థియేటర్‌కి వెళితే అలాంటి గొడవ ఉండదు. నేను థియేటర్‌కి వెళుతున్నానంటే నాతోపాటు పిల్లలు వస్తుంటారు. తిరిగి వచ్చేటప్పుడు ఆ సినిమాల గురించే చర్చింతా. అదొక కొత్త ప్రపంచంలోకి వెళ్లొచ్చినట్టు ఉంటుంది. సినిమా చూడట మంటే జనం మధ్యకి వెళ్లినట్టే. లోకం ఎలా మారిపోయిందో అంటపుడే తెలుస్తుంది. సినిమాలు కూడా ఇంట్లో చూశామంటే ఇక మనం ఒక చోట ఉండి పోయినట్టే. సామాన్య ప్రేక్షకుడికి ఓ సినిమా నచ్చిందంటే నాకు నచ్చినట్టే.

"సినిమాలో అక్షరగా కాదు.. అతిరిగానే కనిపించాలి. నాది చిన్నవయసు. కాబట్టి ఈ పాత్రను పండించడం కాస్త కష్టమే. అందుకే అమ్మ సలహాల్ని తీసుకున్నా. చాలా కసరత్తులూ చేశాను" అంటోంది కమల్ హాసన్ రెండో కుమార్తె అక్షరహాసన్. ఆమె 'మిస్టర్ కేకే' విశేషాలతో పాటు కెరీర్ సంగతుల్నీ చెప్పారు.

నాన్నలాగే నటనతో పాటు దర్శకత్వం చేస్తా

అక్షర హాసన్

"ఇందులో నా పాత్ర పేరు ఆతిరి. ప్రేక్షకుల్ని ఆకట్టుకునే మంచి పాత్ర. ఇందులో నేను కొన్ని సన్నివేశాల్లో గర్భిణిగా కనిపించాల్సి వచ్చింది. ఇవి చేయడం చిన్నవయసులో ఉన్న నాకు కాస్త ఇబ్బంది అనిపించింది. అవి ఎలా చేయాలి? ఏవిధంగా నటించి ప్రేక్షకుల్ని మెప్పించాలనేవి నా మదిలోని ప్రశ్నలు. ఈ సమయంలో జీవితంలోనూ, నటిగానూ అనుభవం ఉన్న అమ్మ సారిక సలహాలు తీసుకున్నాను. అవి నాకెంతగానో ఉపయోగపడ్డాయి.

ఈ విషయంలో దర్శకుడు ఎంతో సహకారం అందించారు. ఓ పాత్రని పండించడానికి నాన్న ఎన్నో జాగ్రత్తలు తీసుకునేవారు. ఆయనను ప్రేరణగా తీసుకున్నాను. అమ్మానాన్నలకి నాపై నమ్మకం ఉంది కాబట్టే ప్రోత్సహించారు. విక్రమ్ చాలా సహకరించారు. ఆయన నుంచి చాలా విషయాలు తెలుసుకున్నాను".

● "ఇంతకుముందు అమితాబ్‌బచ్చన్ గారితో 'షమితాబ్'లో చేయడమూ నాకు కలిసొచ్చింది. అప్పుడు ఆయన చాలా బాగా మాట్లాడేవారు. తెలియని విషయాలు చెప్పేవారు. ఆయన నుంచి నటనలో కిటుకులు నేర్చుకున్నాను. ఆమితాబ్ ప్రోత్సాహం వల్లనే నాలో ఉన్న బెరుకుతనం పోయింది. పట్టుదలతో సాధించాన్ని అలవాటుగా చేసుకున్నాను. అందులో బాగానే చేశాను అని పేరు వచ్చింది. తర్వాత బాలీవుడ్‌లో అవకాశాలు రాలేదు. వచ్చిన తమిళ సినిమాలు చేస్తున్నాను".

● "మా ఇంట్లో అందరం కళాకారులమే. కానీ నటన గురించి పెద్దగా మాట్లాడుకోం. అందరూ కలిసున్నప్పుడు కుటుంబ విషయాలే మాట్లాడుకుంటాం. నాకు కొన్ని నిర్దిష్టమైన అభిప్రాయాలు, ఆలోచనలు ఉన్నాయి. వాటిని ఆచరణలో పెట్టేందుకు పెద్దల సహకారం ఉంది. నాన్నలా దర్శకత్వం చేయాలని ఉంది. రెండు కథలు సిద్ధం చేస్తున్నాను. నాన్నకి నా కథ నచ్చి, ఆస్క్ కుదిరితే మా సంస్థ లోనే దర్శకురాలిగా సినిమా తీస్తా"

నేను భారతీయ నటుణ్ని

విక్రమ్

"నేను తెలుగువాడినైనా, భారతీయ నటుడ్ని. భాషాభేదం లేదు. నేను అందరివాడిని. నాకు అంతా కావాలి. మంచి కథ లభిస్తే తెలుగులోనూ ఓ చిత్రం చేయడానికి సిద్ధమే' అంటున్నారు విక్రమ్. తను నటించిన 'మిస్టర్ కేకే' విశేషాలతో పాటు పలు ఆసక్తికర విషయాల్ని పంచుకున్నారు.

"మిస్టర్ కేకే ఒకరోజులో జరిగే కథ. ఈ చిత్రంలో నా గెటప్ ఎంతో స్టైలిష్‌గా ఉంటుంది. నా సిసీ జీవితంలోనే గొప్ప పాత్రగా మిగిలిపోతుంది. అకస్మాత్తుగా పోరాటాలు, అత్యున్నతమైన సాంకేతిక విలువలతో ఈ చిత్రాన్ని తీర్చిదిద్దారు దర్శకుడు రాజేష్. కొన్ని సన్నివేశాల కోసం చాలా రిస్క్ చేశాం. అది చూశాక ప్రేక్షకులు వావ్ అంటే అదంతా తేలిగ్గా మర్చిపోతాం. 'ట్రైలాసిక్', 'గేమ్ ఆఫ్ థ్రోన్స్', 'బాహుబలి' లాగా ఇందులోని థ్రిల్లింగ్ అంశాల్ని చూశాక ప్రేక్షకులకు నేటివిటీ అనే మాట గుర్తుకురాదు. కేకే పాత్రని కమల్ హాసన్ చేయాలి. కానీ ఆయన రాజకీయాల్లో బిజీగా ఉన్నందున మీతో చేయించారా" అని దర్శకుడు నాతో చెప్పారు. అందుకే ఈ పాత్రను సవాల్‌గా తీసుకున్నా. అది చూసి కమల్‌గారు మెచ్చుకోవడం సంతోషం కలిగించింది".

● నా ప్రతి సినిమా ప్రేక్షకులకు చేరువ కావాలి. మంచి మనుషుల్ని సంపాదించాలి. ఆయితే ఏ నటుడికీ వయసుగా ఖచ్చితమైన స్టార్డం ఇవ్వడం సాధ్యం కాదు. 'సేతు' తర్వాతనే నాకు హీరో విజయాలున్నాయి. మంచి పేరొచ్చే పాత్రలూ దక్కాయి. దేశమంతటా నా గురించి మాట్లాడుకునే సినిమాలు వచ్చాయి. అంతర్జాతీయంగానూ గుర్తింపు వచ్చింది. దేశమంతా గొప్పగా చెప్పుకునే నటుల జాబితాలో నాకూ చోటు దక్కాలనే నేను ఎప్పుడూ కోరుకుంటా".

● "నాకు ఓ హాలీవుడ్ చిత్రంలో అవకాశం వచ్చిన మాట నిజమే. అప్పుడు చేసే సినిమా నా జీవితంలో మైలు రాయిగా నిలవాలి. కానీ నాకు వచ్చిన హాలీవుడ్ అవకాశం ఆ స్థాయిలో లేదు. అందుకే వదులుకున్నాను. తొలినాళ్లలో తెలుగులో నటించినా మంచి విజయాలు దక్కలేదు. తర్వాత తమిళ, మలయాళ, హిందీ భాషల్లో నటించాను. నా చిత్రాలు అన్ని భాషల్లోనూ అనువాదం

విక్రమ్ కథానాయకుడిగా నటించిన చిత్రం 'మిస్టర్ కేకే'. తమిళ చిత్రం 'కదరమ్ కొండన్'కి అనువాద రూపమిది. అక్షర హాసన్, అభహాసన్ కీలక పాత్రధారులు. రాజేష్ ఎం.సెల్వా దర్శకుడు. టి.నరేష్‌కుమార్, టి.శ్రీధర్ ఈ నెల 19న తెలుగులో విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లో విలేకరులతో సంభాషించారు విక్రమ్, అక్షరహాసన్.

అందుకే నగ్నంగా నటించా!

అమలా పాల్

'ఇద్దరమ్మాయిలతో', 'నాయక్' చిత్రాలతో ఆకట్టుకుంది అమలా పాల్. అయితే ఆ తరవాత తెలుగులో ఎక్కువగా కనిపించలేదు. తమిళ, కన్నడ, మలయాళ చిత్రాలకే పరిమితమైంది. "తెలుగు చిత్రసీమ నాకు రెండో ఇల్లు. ఇక్కడ మరిన్ని సినిమాలు చేయాలనుంది. మంచి అవకాశాలు కోసం చూస్తున్నా" అంటోంది అమలా పాల్. తను నటించిన 'ఆమె' ఈ వారమే విడుదలవుతోంది. ఈ సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లో విలేకరులతో మాట్లాడింది అమలా పాల్.

తెలుగులో చాలా విరామం వచ్చేసినట్టుంది?

అవును. తమిళ్ నుంచి అవకాశాలు వచ్చాయి. కానీ నాకు నచ్చలేదు. అందుకే చేయలేదు. ఈలోగా మిగిలిన భాషల్లో కొత్త తరహా కథలు నాకు తారసపడ్డాయి. వాటితో బిజీ అయ్యాను.

మీరు తెలుగులో సినిమా ఒప్పు కోవాలంటే ఏ అంశాలు ఉండాలి?

కథానాయికగా నా పాత్ర కొత్తగా ఉండాలనుకుంటాను. కథ కొత్తగా లేకపోయినా సెట్లో ఏదో ఒకటి నేర్చుకునే అవకాశం ఉన్నా నేను నటించడానికి సిద్ధమే. ఒకే తరహా పాత్రలు చేస్తూ కూర్చుంటే నటిగా నేను ఎదగలేను. అలాగని నేను కమర్షియల్ చిత్రాలకు దూరం అనుకోవడం లేదు. ఆ తరహా కథలంటే నాకు ఇష్టమే. తెలుగులో నేను చేసిన సినిమాలు అవే కదా! కాకపోతే ఇప్పుడు ప్రేక్షకుల అభిరుచి మారింది. కథానాయక అంటే తెల్లగా, అందంగా ఉండాలనే ధోరణికి అర్థం లేదిప్పుడు. 'ఇద్దరమ్మాయిలతో' తరవాత నాకొచ్చిన అవకాశాల్ని సరిగా ఉపయోగించుకోలేదు అనిపిస్తోంది. ఆ సమయంలో కొన్ని తప్పులుదుగులు చేశాను. మెల్లమెల్లగా నేర్చుకున్నాను. ఇప్పుడు ఎలాంటి సినిమాల్లో నటించాలన్న విషయంలో నాకంటూ ఓ స్పష్టత ఉంది.

ఓ సన్నివేశంలో నగ్నంగానూ నటించారు కదా? అంత ధైర్యం ఎందుకు చేశారు?

కథ డిమాండ్ చేసింది. కావాలని ఇరికించిన సన్నివేశం కాదు. ట్రిప్టిక్ చదువు తున్నప్పుడు నేను షాక్‌కి గురయ్యాను. దర్శకుణ్ణి పిలిచి మాట్లాడాను. ఆ సన్నివేశం ఎంత అవసరమో తను వివరించాడు. నటిగా నాకు సవాల్‌గా అనిపించింది. అందుకే నగ్నంగా నటించే ధైర్యం చేయగలిగాను. ఎంచుకుంటున్నారు. నాకూ ఆ తరహా సినిమాలు చేయాలని ఉంది. కథని నడిపించే పాత్రలాభ్రమే కాదు. ఆ కథలో భాగమున్న మంచి పాత్రలైనా చేయడానికి నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. తమిళ్ 'మహానటి', 'ఓ బేబీ' సినిమాలు చూశా. బాగా నచ్చాయి.

'ఆమె'లో మీరు కేరుకున్న అన్ని అంశాలూ ఉన్నాయా?

పుష్కలంగా ఉన్నాయి. ఈ మధ్య చాలా కథలు విన్నా. ఏవీ నాలో ఉత్సాహం నింపలేదు. కానీ 'ఆమె' కథ వినగానే 'తప్పకుండా చేయాలి' అనిపించింది. సాంకేతికంగానూ ఈ సినిమా ఉన్నతంగా ఉంటుంది. థ్రిల్ సౌండ్ టెక్నాలజీతో సినిమా థ్రిల్ చేశాం. దాంతో డబ్బింగ్ చెప్పే అవసరం తప్పింది. ప్రతి మాట, ప్రతి స్పందన నిజాయతీగా కనిపిస్తాయి.

బాగా సన్నబడిపోయారు.. ఈ పాత్ర కోసమేనా?

అవును. నాకు జిమ్‌కి వెళ్లి వ్యాయామాలు చేయడం ఇష్టం ఉండదు. యోగా చేస్తుంటాను. శాకాహారిని. కాబట్టి బరువు తగ్గడం కష్టమనిపించలేదు.

నిర్మాతగానూ మారుతున్నారట?

తెలుగు, తమిళ భాషల్లో ఓ సినిమా చేస్తున్నా. చాలా కొత్త కథ అది. ఆ కథ కోసమే నిర్మాతగా మారాను. అయితే దర్శకత్వ ఆలోచనలు మాత్రం లేవు.

మీ పాత్రలు అన్నీ ఎంచుకుంటున్నారు. నాకూ ఆ తరహా సినిమాలు చేయాలని ఉంది. కథని నడిపించే పాత్రలాభ్రమే కాదు. ఆ కథలో భాగమున్న మంచి పాత్రలైనా చేయడానికి నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. తమిళ్ 'మహానటి', 'ఓ బేబీ' సినిమాలు చూశా. బాగా నచ్చాయి.

'ఆమె'లో మీరు కేరుకున్న అన్ని అంశాలూ ఉన్నాయా?

పుష్కలంగా ఉన్నాయి. ఈ మధ్య చాలా కథలు విన్నా. ఏవీ నాలో ఉత్సాహం నింపలేదు. కానీ 'ఆమె' కథ వినగానే 'తప్పకుండా చేయాలి' అనిపించింది. సాంకేతికంగానూ ఈ సినిమా ఉన్నతంగా ఉంటుంది. థ్రిల్ సౌండ్ టెక్నాలజీతో సినిమా థ్రిల్ చేశాం. దాంతో డబ్బింగ్ చెప్పే అవసరం తప్పింది. ప్రతి మాట, ప్రతి స్పందన నిజాయతీగా కనిపిస్తాయి.

బాగా సన్నబడిపోయారు.. ఈ పాత్ర కోసమేనా?

అవును. నాకు జిమ్‌కి వెళ్లి వ్యాయామాలు చేయడం ఇష్టం ఉండదు. యోగా చేస్తుంటాను. శాకాహారిని. కాబట్టి బరువు తగ్గడం కష్టమనిపించలేదు.

నిర్మాతగానూ మారుతున్నారట?

తెలుగు, తమిళ భాషల్లో ఓ సినిమా చేస్తున్నా. చాలా కొత్త కథ అది. ఆ కథ కోసమే నిర్మాతగా మారాను. అయితే దర్శకత్వ ఆలోచనలు మాత్రం లేవు.

సమంత, నమిత లాంటి వారు నాయిక ప్రాధాన్యం ఉన్న చిత్రాలే చేస్తున్నారు. మీరూ అదే బాటలో నడుస్తారా?

వాళ్లకు మంచి పాత్రలు వస్తున్నాయి. మంచి కథల్ని

వసుంధర



కనుచూపుమేర మంచు పర్వతాలు... లోతైన లోయలు. 130 కిలోమీటర్ల వేగంతో వీస్తున్న గాలులు... మైనస్ 40 డిగ్రీల చలి. ఏ సమయంలో నైనా తుపాను లేదా భూకంపం రావొచ్చు. ఎటునుంచైనా ప్రమాదం చుట్టుముట్టొచ్చు. ఈ వాతావరణంలో అపర్ణాకుమార్ 45 కేజీల బరువును వీపున మోస్తూ ఒంటరిగా అడుగులేసింది. ఈ సమస్యల్ని అధిగమించి డెనాలీ శిఖరం అధిరోహించింది. అదొక్కటే కాదు... మరో ఆరు అత్యంత ఎత్తైన పర్వతశ్రేణులు ఎక్కి, సప్త శిఖరాల ఛాలెంజ్‌ని పూర్తిచేసి దేశంలోనే మొదటి ఐపీఎస్ అధికారిణిగా గుర్తింపు తెచ్చుకుంది.

సప్త శిఖరాలకు సవాల్ విసిరా!

ఆలోచన ఎలా... ఆపర్ణది బెంగళూరు. చిన్నప్పుడే తండ్రి చనిపోవడంతో తల్లి ఉద్యోగం చేస్తూ కూతుర్ని పెంచింది. డిగ్రీ తరువాత ఎల్ ఎల్‌బీ పూర్తిచేసిన అపర్ణ జేఎస్ కావాలనుకుంది. సివిల్స్ రాసి 2002 బ్యాచ్‌లో శిక్షణ పొంది కాడర్- టెజిట్ సరిహద్దుల్లో పనిచేయడం మొదలుపెట్టింది. 2013లో ఉత్తరప్రదేశ్, మొరాదాబాద్‌లో ట్రెయినీ డెప్యూటీ కమిషనర్‌గా పనిచేసింది. అక్కడంతా పర్వతప్రాంతాలే. అక్కడే ఆమెకు పర్వతారోహణపై ఆసక్తి పెరిగింది. ఆటల్ బిహారీ వాజ్‌పేయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మౌంటెనీరింగ్ అండ్ ఎలైడ్ స్పోర్ట్స్‌లో చేరి అడ్వాన్స్‌డ్ మౌంటెనీరింగ్ కోర్సు పూర్తి చేసింది. ఎత్తైన పర్వత శిఖరాలను అధిరోహించాలనుకుంది. 'పర్వతాలెక్కడం కాదు, నీకు నువ్వే ఒక ఛాలెంజ్ పెట్టుకుని సాధించు' అని తోటి అధికారి చెప్పడంతో ఆ ప్రయత్నాలు మొదలుపెట్టింది.

పిల్లలున్నా... పర్వతారోహణలో భాగంగా 'సెవెన్ సమ్మిట్ ఛాలెంజ్' పేరుతో... ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన పర్వతాలను ఎక్కాలని 2013లో లక్ష్యం పెట్టుకుంది అపర్ణ. ఏడు ఖండాల్లో ఏడు పర్వతాలున్నాయిమరి. అప్పటికే ఆమెకు ఇద్దరు పిల్లలు. కుటుంబబాధ్యతలతోపాటు వీటిలు నిర్వర్తిస్తున్నా, లక్ష్యాన్ని సాధించేందుకు సిద్ధమైంది. కుటుంబసభ్యులు, భర్త సంజయ్‌కుమార్ ప్రోత్సహించినా దీన్ని పూర్తి చేయడానికి ఆరేళ్లు పట్టింది. ప్రత్యేక శిక్షణ తీసుకోవడం ప్రారంభించింది. ఉదయం నాలుగు గంటలకు వ్యాయామం కోసం జిమ్‌కి వెళ్లేది. పిల్లలు తొమ్మిదింటికి బడికి వెళ్లాక ట్రెక్కింగ్ చేసేది.

తల్లి స్ఫూర్తితో... 'మీకు స్ఫూర్తి ఎవరు...' అనే ప్రశ్నకు తల్లినే చూపిస్తుంది అపర్ణ. తల్లి ధైర్యాన్ని చూస్తూ పెరిగిన ఆమె సాహసాలు చేయడానికి వెనకడుగు వేయలేదు. ప్రస్తుతం రాష్ట్ర విపత్తు నిర్వహణ విభాగంలో డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న అపర్ణ... ఖాళీ సమయాన్ని పిల్లలతోనే గడుపుతుంది. 'పిల్లలు పుట్టాక ఆడవాళ్లు తమ కలలను మర్చిపోతారు. కానీ నేను అలా కాదు. నా ప్రయత్నాలు ఆపలేదు. ఇప్పుడు నా పిల్లలే నా ప్రేరణ' అంటోంది అపర్ణ.

ఎలా సాధించిందంటే... '2013 ఏప్రిల్‌లో 20,075 అడుగుల ఎత్తుండే లొబుచె తాస్ పీక్ ఎక్కా. రెండోది ల్హక్‌లోని స్టాక్ కంగ్రి. మైనస్ 35 డిగ్రీల ఉష్ణోగ్రతలో ప్రాణవాయువు అందడం కష్టమైనా దాన్ని చేయగలిగింది. తరువాత ఏడాది ఆగస్టులో ఆఫ్రికాలోనే అత్యంత ఎత్తైన కిలిమంజారో పర్వతం ఎక్కి, అక్కడ మన జాతీయపతాకాన్ని ఎగరేశా. అదే ఏడాది నవంబరులో ఇండోనేషియాలోని కార్‌స్జెన్ పిరమిడ్ చేరుకున్నా. 2015, జనవరిలో దక్షిణ అమెరికాలోని అత్యంత ఎత్తైన పర్వతశ్రేణి అకాంకాగువా ఎక్కి మరో లక్ష్యం సాధించా. దీని కోసం మనాలిలో 15 రోజులు ప్రత్యేక శిక్షణ తీసుకున్నా. దీని ఎత్తు 23 వేల అడుగులు. మైనస్ 35 డిగ్రీల చలి. అదే ఏడాది జులైలో ఐరోపాలోని ఎల్‌బ్రూస్ పర్వతాన్ని అధిరోహించా. 2016, జనవరిలో అంటార్కిటికా ఖండంలోని మౌంట్ విన్సన్ ఎక్కడమే కాదు, దక్షిణధ్రువం చేరుకున్నా. ఇలా చేరుకున్న తొలి ఐపీఎస్ అధికారిణిగా చరిత్రలో నిలిచా. ఆఖరి సవాలు మౌంట్ డెనాలి. ఇది ఉత్తర అమెరికాలో 20,310 అడుగుల ఎత్తులో ఉంటుంది. దీన్ని చేరుకోవడానికి ఖచ్చితంగా రెండుసార్లు ప్రయత్నించి విఫలమయ్యా. 2017లో డెనాలికి ప్రయాణమైనప్పుడు అక్కడ భూకంపం వచ్చింది. 17వేల అడుగుల ఎత్తువరకు వెళ్లగలిగినా వెనక్కి రావాల్సి వచ్చింది. ఆరురోజులు బేస్‌క్యాంప్‌లో ఉండిపోయా. కిందటిదాకి రెండోసారి 11వేల అడుగుల ఎత్తుకు వెళ్లాక వాతావరణం సహకరించలేదు. ఎనిమిది రోజులపాటు అక్కడే ఆగిపోయా. ప్రయత్నించినా 14 వేల అడుగుల వరకూ వెళ్లగలిగా. 140 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచేవి. తుపాను మొదలైంది. వీటితో నిరుత్సాహపడినా చివరకు సాధించా. ఈ ఏడాది జులైలో నా ప్రయాణం మొదలుపెట్టా. 27 రోజుల్లో చేరాలనుకున్నా... వాతావరణం అనుకూలించడంతో 11 రోజుల్లోనే దాన్ని పూర్తిచేశా. అక్కడ మన దేశ జెండాను ఎగరేయగలిగా. నిన్నే దిల్లీకి చేరుకున్నా.

ప్రస్తుతం లక్నోవూ టెక్నికల్ సర్వీసెస్‌లో డీఐజీగా పనిచేస్తున్నా. ఈ ప్రయాణాలు చేసేటప్పుడు వాతావరణానికి చర్మం పాడైపోవడం, ఊపిరితిత్తుల్లో నిమ్ము చేరడం, గొంతు మంట వంటి సమస్యలు ఎదురైనా భయపడలేదు. ఒళ్ళుసైతే బరువు తగ్గిపోయా. ఈ సవాళ్లన్నింటినీ అధిగమించి, అనుకున్నది సాధించగలిగా.

ఇక వద్దు... ఇంటిబెంగ

ఆహారం మొదలు మరేం కావాలన్నా... వెంటనే అమ్మను ఆశ్రయిస్తాం. ఆర్థిక అవసరాలు ఉంటే నాన్నను అడుగుతాం. చిన్నబాధను పంచుకోవడానికి పక్కనే ఉండే తోబుట్టువులు... ఇలాంటి వాతావరణాన్ని వదిలి... చదువుల నిమిత్తం విడిగా కొత్త ప్రదేశంలో ఉండాలంటే... ఎవరికైనా కష్టమే. ఆ ఇంటిబెంగ నుంచి బయటపడాలంటే ఏం చేయాలో చూద్దామా...

విడిగా గది తీసుకున్నా, హాస్టల్‌లో ఉంటున్నా... ఇంటి వాతావరణానికి పూర్తి భిన్నంగా ఉంటుంది. అందరూ ఒకేలా ఉండరు. చుట్టూ ఉన్నవారిలో కొందరు ఒంటరితనాన్ని ఇష్టపడతారు. మరికొందరు అందరితో కలిసిపోతారు. ఎవరిలా ఉన్నా సర్దుకుపోవడం తప్పనిసరి కాబట్టి మీరే చొరవ తీసుకోండి. ఇతరులతో పరిచయం పెంచుకోండి. హాస్టల్‌లో ఉంటే చుట్టుపక్కల గదుల్లోని వారితో మాట కలపండి. అప్పుడప్పుడూ సరదాగా చాట్ తినడానికో, టిఫిన్‌కో కలిసి వెళ్తే పరిచయాలు పెరుగుతాయి. ఇంటిబెంగ కొంతవరకూ తగ్గుతుంది.

మెంటారింగ్ కార్యక్రమాలు... కొత్త వాతావరణం, కొత్త చదువు, కుటుంబ సభ్యుల అంచనాలు... ఇలా రకరకాల ఆలోచనల మధ్య మీరు ఉక్కిరిబిక్కిరి కాకూడదనే ఎక్కువ మంది విద్యార్థులు ఇంటర్‌కే దూరమవుతున్నారు. ఇంతకు ముందు చదివిన విద్యాసంస్థలో మీరు ఉత్తమ విద్యార్థి అయ్యుండొచ్చు. ఇక్కడా అదే విధంగా రాణిస్తారో లేదో అనే ఆందోళన మీలో కలగొచ్చు. పైగా కొత్త వాతావరణం గురించి నీయురు రకరకాలుగా చెబుతారు. అన్ని విషయాలు పంచుకోవడానికి స్నేహితులు ఉండకపోవచ్చు. ఇవన్నీ ఒక లాంటి అభద్రత భావాన్ని కలిగిస్తాయి. ఇంటికి వెళ్లాలనిపిస్తుంది. ఈ సమస్యకు పరిష్కారం సీనియర్ల సహాయంతో కొన్ని కార్యక్రమాలు ఏర్పాటు చేయడమే. ఇక్కడ ఎదురయ్యే ఇబ్బందులు, వాటిని ఎలా అధిగమించాలో వివరించి మనందీ. విజాగాల వారీగా అందరూ పరిచయ కార్యక్రమాలు పెట్టుకోవచ్చు. కొన్ని కళాశాలల్లో కౌన్సెలింగ్ కేంద్రాలుంటాయి. ఎటువంటి భయం, బిడియం లేకుండా మీ సమస్యల్ని అక్కడ ఉండే నియుణులతో పంచుకుంటే పరిష్కారం దొరుకుతుంది. కళాశాలల్లో ఏర్పాటు చేసే మెంటారింగ్ కార్యక్రమాలకు హాజరవ్వండి.

సామాజిక సేవ... ఇటీవల విద్యార్థులు 'గివింగ్ బ్యాక్ టు ది సొసైటీ' వంటి కార్యక్రమాలు ఎక్కువగా నిర్వహిస్తున్నారు. ఇటువంటి వాటిలో ఎక్కువగా పాల్గొనండి. మానసికంగా ఎంతో సంతృప్తిని కలగజేస్తాయి. హాస్టల్‌లో, తరగతిలో ఎవ్వరూ చురుగ్గా ఉండరు. దీనివల్ల మీతో అందరూ పరిచయాలు పెంచుకునేందుకు ప్రొచాన్నం ఇస్తారు. సామాజిక కార్యక్రమాల్లో తరచూ పాల్గొనడం వల్ల కళాశాలలో మీ పరిధి విస్తరిస్తుంది. ఇంటి వాతావరణం, పాత మిత్రులను కోల్పోతున్నామన్న భావన కలగదు. మిత్రుల సంఖ్య ఎక్కువగా ఉండే భవిష్యత్తులో మీకు ఎటువంటి ఆపద ఎదురైనా తోడుగా నిలుస్తారు.

తరచూ ఇంటికి వెళ్దామ్... చాలామంది వారాంతం వస్తే చాలు ఎప్పుడు ఇంటికి వెళ్దామా అని చూస్తుంటారు. ఇలా చేయడం వల్ల చదువులపై ఏకాగ్రత ఉండదు. వారాంతం ఎప్పుడొస్తుందా అని రోజులు లెక్కేస్తూ కూర్చుంటారు. ఇలా కాకుండా వారానికో లక్ష్యం పెట్టుకొని దాన్ని సాధించడానికి ప్రయత్నించండి. అది పూర్తి చేస్తే మీలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ఇంటిపై నుంచి ధ్యాస మళ్ళుతుంది. నిత్యం ఇంటికి ఫోన్ చేయడం వల్ల అదే ప్రపంచంలో మునిగి తేలుతుంటారు. ఓ సమయం పెట్టుకొని అప్పుడే ఇంటికి ఫోను చేయడానికి ప్రయత్నించండి. మీకు ఎదురయ్యే సమస్యలు, సంతోషాలను ఇక్కడున్న మిత్రులతో పంచుకోండి.

ఆరోగ్యం జాగ్రత్త... ఇంటి బెంగతో శారీరక, మానసిక ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం సరికాదు. శారీరక ఆరోగ్యం గురించి పట్టించుకోవడం మానేస్తే మానసిక ఆరోగ్యంపై ప్రభావం పడుతుంది. కంటినిండా నిద్ర, మంచి ఆహారం తీసుకోవడం, వ్యాయామం చేయడం అనేవి ఆరోగ్యంగా ఉండటానికి కనీస అవసరాలు. కొందరు కళాశాలకు రావడం అంటే ఏదో బందీఖానాకు వచ్చినట్లు బాధపడతారు. ఐది జీవితంలో పెద్ద సర్దుబాటు. ఇందులో సరిగ్గా ఉంటే జీవితానికి ఎన్నో దారులు కనిపిస్తాయి. మీ వెంట ఎప్పుడూ ఓ నోటు పుస్తకం ఉంచుకోండి. రోజూ ఏం చేస్తున్నారో అందులో రాయండి. ఇల్లు వదిలిన తరువాత మీరేం నేర్చుకున్నారో రాసుకోండి. ఐది సానుకూల భావాన్ని పెంచుతుంది.

కొత్తగా రెక్కలొచ్చేనా

పరిస్థితులు మారొచ్చు...

దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకునే వారికి అనేక సమస్యలు తలెత్తుతాయి. ఇన్ని రోజులు తల్లిదండ్రులు అవురూపంగా చూసుకుని ఉంటారు. బొగోళిక పరిస్థితుల్లో లేదా ఉండొచ్చు. తల్లిదండ్రులు ఇవన్నీ ఊహించి పిల్లలు కళాశాలకు వెళ్లే ముందే అక్కడ ఉండే సంతోషాలు, సమస్యలు వివరించాలి. సెలవులు వచ్చినప్పుడు తల్లిదండ్రులు పిల్లల దగ్గరకు రావడం, ఎక్కువ సెలవులు ఉన్నప్పుడు పిల్లలు వెళ్లి రావడం వంటివి చేయాలి. బాగా చదువుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు, భవిష్యత్తు గురించి మాట్లాడాలి. పిల్లలు కేవలం డిగ్రీల కోసం మాత్రమే బయటకు వెళ్తున్నామనే భావన వారిలో రానివ్వకుండా మెరుగైన జీవితం కోసమే పంపిస్తున్నామని చెప్పాలి. చిన్న చిన్న ప్రతికూల అంశాలు ఎదురైనా చలించకూడదని వివరించాలి. ముందే తెలిసిన సీనియర్లతో మాట్లాడితే వసతి గృహంపై కొంత అవగాహన కలుగుతుంది. సమస్యలు ఎదుర్కోవడానికి ముందే సన్నద్ధం అవుతారు.

- పద్మజ, మానసిక నిపుణురాలు

గృహరుణం తీసుకోవచ్చా?

? నేను ఇల్లు కట్టుకోవనుకుంటున్నా. అందుకు నా దగ్గర సరిపోయేంత డబ్బు ఉంది. కానీ ఇంటి రుణం తీసుకోవాలనుకుంటున్నా. నా దగ్గర ఉన్న డబ్బులనే ఉపయోగించమంటారా? లేక రుణం కోసం బ్యాంకును ఆశ్రయించాలా? సంపా ఇవ్వగలరు? - ఓ సోదరి

✓ సొంత ఇల్లు ప్రతి ఒక్కరి కల. చాలా మంది తమ ఆదాయంలో ఎక్కువ మొత్తం ఇంటి నిర్మాణానికే కేటాయిస్తారు. పొదుపు చేసిన డబ్బుతో ఇల్లు నిర్మించుకోవాలా లేదా ఇంటి రుణం తీసుకోవాలా అన్న విషయంలో చాలా మంది సందిగ్ధంలో ఉంటారు. ఏ నిర్ణయం తీసుకోవాలనేది ఆర్థిక స్థోమత, వయసు, ఇతర కారణాలపై ఆధారపడి ఉంటుంది. ఒకవేళ చేతిలో ఉన్న డబ్బుతోనే ఇల్లు నిర్మించాలనుకుంటే బ్యాంకులకు నెలనెలా ఈఎంఐలు చెల్లించాలనే తలనొప్పి ఉండదు. 2019-20 బడ్జెట్ నిబంధనల ప్రకారం గృహ రుణం తీసుకుంటే ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 24, సెక్షన్ 80ఈ, సెక్షన్ 80తతతఈ ప్రకారం కొన్ని రాయితీలు లభిస్తాయి. అవి మీరు తీసుకునే రుణం మీద ఆధారపడి ఉంటాయి. రూ. 45 లక్షల రుణం తీసుకుంటే ఆదనంగా రూ.1.5 లక్షల వరకు వడ్డీ రాయితీ లభిస్తుంది. మొత్తం రూ.3.5లక్షల వరకు వడ్డీ మినహాయింపు ఉంటుంది. ఎన్నో రోజులు కష్టపడి జమ చేసిన డబ్బును ఒకే దానిపై ఖర్చు చేయాల్సిన అవసరం రాదు. ఇంటి నిర్మాణం కోసం రుణం తీసుకొని దాచుకున్న డబ్బును సరైన మార్గాల్లో పెట్టుబడి పెడితే ఎక్కువ రాబడి పొందగలుగుతారు. ఇంటి రుణంపై చెల్లించే వడ్డీ రేటు కంటే పెట్టుబడులతో వచ్చే రాబడి ఎక్కువుండే అవకాశం ఉంటుంది. పీటస్తుంటినీ బేరీజు వేసుకొని సరైన నిర్ణయం తీసుకోండి.



- స్వప్న కంతేటి
ఆర్థిక రంగ నిపుణురాలు

ఈకలే నగలైతే!

మారుతోన్న కాలంతో పాటు కొన్ని ఫ్యాషన్‌లు పుట్టుకొస్తాయి. మరికొన్ని పాతవే సరికొత్త మార్పులతో అలరిస్తాయి. అలాంటిదే ఈ ఫెదర్ ఫ్యాషన్. పక్షి ఈకలకు రంగులు, వివిధ రకాల హంగులు చేర్చి, వాటికి నయా రూపుని తెస్తున్నారు డిజైనర్లు. ఈ ఫెదర్ డిజైన్లలో చెవిపోగులు, బ్రేస్‌లెట్‌లు, ఉంగరాలు... ఇలా ఎన్నో ఉన్నాయి. పెట్టుకుంటే చూపుతిప్పుకోనివ్వకుండా చేయొచ్చు.

బంగారం వెండి

16న ముగింపు-క్రితం

తమిళనాడు (రూ. లలో)	
ఆర్నమెంట్ (గ్రా)	3,312 3,312
వెండి (గ్రా)	41 80 41 50

	హైదరాబాద్		విజయవాడ		ప్రొద్దుటూరు		రాజమహేంద్రవరం		విశాఖపట్నం	
బంగారం(24 క్యా)	35,780	35,820	35,760	35,810	34,450	34,600	35,700	35,730	35,590	35,460
ఆర్నమెంట్	33,380	33,450	33,100	33,150	31,920	31,920	33,110	33,120	33,100	32,980
వెండి(కిలో)	39,600	39,350	39,700	39,600	39,200	39,200	39,600	39,400	39,000	38,500

అందానికి కాఫీ మంత్ర

కాఫీపొడిని కేవలం కాఫీ తయారీకే, మొక్కలకు ఎరువుగా వేయడమో కాదు... సౌందర్యసంరక్షణకు ఉపయోగించొచ్చు.



- పావు కప్పు చొప్పున కాఫీ పొడి, పంచదార, రెండు చెంచాల నూనె ఒక గిన్నెలో తీసుకోవాలి. స్నానం చేసేటప్పుడు సబ్బుకు బదులుగా ఈ మిశ్రమాన్ని సున్నిపిండిలా రాసుకోవచ్చు. దీనివల్ల మృతకణాలు పోయి, చర్మం తాజాగా మారుతుంది.
- ఒక్కో చెంచా దాల్చెట్ పొడి, తేనె, కొబ్బరి నూనె, కాఫీ పొడి పావుకప్పు పాలలో కలపాలి. వేడి నీటిలో ముంచిన తువాలుతో ముఖాన్ని తుడుచుకుని ఈ మిశ్రమాన్ని రాసుకోవాలి. ఆరిపోయాక గోరువెచ్చని నీటితో కడిగేయాలి. ముఖం కాంతివంతంగా మారుతుంది.
- కాఫీ పొడి, ఆలివ్ నూనె, నిమ్మరసం ఒక్కో చెంచా చొప్పున తీసుకొని స్థిరమైన మిశ్రమంలా తయారు చేసుకోవాలి. మొటిమలు వచ్చిన చోట దీన్ని రాసుకోవాలి. పది నిమిషాలయ్యాక చల్లని నీటితో కడిగేయాలి. వారంలో రెండు రోజులు ఇలా చేస్తే మొటిమలను నివారించవచ్చు.
- ఒక చెంచా కాఫీ పొడిని, రెండు చెంచాల పాలతో కలిపి కళ్ల చుట్టూ పూతలా వేసుకోవాలి. రోజూ ఇలా చేస్తే నల్లని వలయాల సమస్య దూరం అవుతుంది.
- మూడు చెంచాల కాఫీపొడిలో సరిపడా ఆలివ్‌నూనె, కాసిని నీరు కలిపి తలకు పూతలా రాసుకోవాలి. అరగంట తరువాత గాఢత తక్కువగా ఉన్న షాంపూతో తలస్నానం చేయాలి. జుట్టు సహజ రంగును సంరక్షించుకుంటుంది. పట్టులా మారుతుంది.

భర్తకోసమే ఆ రంగంలోకి...

గరీమా అగ్రోల్... మొన్నటివరకూ సాధారణ మహిళ. స్క్వాడ్రన్ లీడర్ సమీర్ అగ్రోల్ సతీమణి. ఈ ఏడాది ఫిబ్రవరిలో బెంగళూరు వాయుసేనకు చెందిన మిరాజ్-2000 విమానం కూలిపోయింది. ఆ ప్రమాదంలో ఆమె భర్త చనిపోయారు. ఆమె అక్కడితో ఆగిపోలేదు. భర్తలా వైమానిక దళంలోకి వచ్చేందుకు సిద్ధమైంది. సర్వీస్ సెలక్షన్ బోర్డు నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణురాలైంది. త్వరలో డుండిగల్‌లోని వైమానిక శిక్షణ కేంద్రంలో చేరనుంది. సాధారణంగా మహిళలు తమ భాగస్వామి ఎంపికనే ఉద్యోగంలోకి రావడానికి అంతగా ఇష్టపడరు. గరిమ మాత్రం... భర్త ప్రేమించే ఉద్యోగంలోకి వచ్చేందుకు సిద్ధమైంది. దానికి కారణం భర్త దేశంకోసం పడిన తపనేనని అంటుంటాడామె. ఇప్పుడే కాదు... సమీర్ మరణించక ముందేనుంచీ ఆమె రాసిన పోస్టు కొన్నాళ్లక్రితం సోషల్‌మీడియాలో వైరల్ అయ్యింది. 'ప్రతి సైనికుడి భార్య ఎప్పుడు ఎలాంటి దుర్వార్త వినాల్సి వస్తుందోనని భయపడుతూనే బతుకుతుంది. నేను ఎన్నో రాత్రుళ్లు నిద్రలో ఉలిక్కిపడి లేస్తే నన్ను సమీర్ ఓదార్చేవాడు. భర్త పోయాక ఆయన ప్రేమించిన ఉద్యోగాన్ని అంతకంటే ఎక్కువగా ఇష్టపడాలనుకున్నా. ఇప్పుడు అదే చేస్తున్నానని చెబుతుందామె.

ఇంజినీరింగ్, టెక్నాలజీ, ఆర్కిటెక్చర్, సైన్స్ విభాగాల్లో పీజీ, పీహెచ్‌డీ ప్రవేశాలకు ప్రాతిపదికగా తీసుకుంటున్న గేట్-2020కి షెడ్యూల్ విడుదలైంది. ఈ పరీక్ష స్కోరు అటు ఉన్నత విద్యకూ, ఇటు ఎన్నో రకాల ఉద్యోగాలను సాధించుకోడానికీ సాయపడుతుంది. దీని ప్రిపరేషన్ ఇతర పోటీపరీక్షలను రాయడానికీ ఉపయోగపడుతుంది. కాబట్టి సరైన ప్రణాళికతో మంచి ర్యాంకు పొందితే ఎన్నో ప్రయోజనాలు ఉంటాయి.

ఉన్నత విద్య.. ఉద్యోగాలకు ఒకటే గేట్

2020 పరీక్ష షెడ్యూల్ విడుదల

గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్ (గేట్)ను ఈసారి ఐఐటీ దిల్లీ నిర్వహిస్తోంది. ఐఐటీలతో పాటు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (బెంగళూరు), విదేశ ఎన్‌ఐటీలు, ప్రముఖ ఇంజినీరింగ్ కళాశాలల్లో ఇంజినీరింగ్/ టెక్నాలజీ/ ఆర్కిటెక్చర్/ పార్మసీ విభాగాల్లో ఉన్నత విద్యాప్రవేశాలకు గేట్ స్కోరు తప్పనిసరి. భారత అటామిక్ రిసెర్చ్ సెంటర్, గెయిల్, హాల్, ఐఓసీఎల్, ఎన్‌టీపీసీ, ఎన్‌పీసీఐఎల్, ఓఎన్‌జీసీ, డీఆర్‌డీఓ లాంటి పరిశోధన సంస్థలు గేట్ స్కోరు ఆధారంగా ఉద్యోగ నియామకాలను నిర్వహిస్తున్నాయి. దీని స్కోరు పీజీ ప్రవేశానికి మూడు సంవత్సరాల పాటు, పీఎస్‌యూలకి ఒకటి లేదా రెండు సంవత్సరాలపాటు చెల్లుబాటులో ఉంటుంది. ఇంజినీరింగ్ /ఎంఎస్‌సీ/ఎంఎస్ పూర్తయిన, ఆఖరి సంవత్సరం చదివే విద్యార్థులు గేట్ రాయవచ్చు. ఇంజినీరింగ్ మూడో ఏడాది విద్యార్థులు అనర్హులు. ఆన్‌లైన్‌లో ఈ పరీక్షను 25 పేపర్లలో నిర్వహిస్తారు. అభ్యర్థి ఏదో ఒక పేపరును మాత్రమే ఎంచుకోవాలి. ఈ సంవత్సరం కొత్తగా బయోమెడికల్ ఇంజినీరింగ్‌ను చేర్చారు.

ప్రత్యక్ష ఉపయోగాలు

గేట్‌తో మనదేశంలోని అన్ని ఉన్నత విద్యాసంస్థల్లో పీజీ కోర్సులో ప్రవేశంతోపాటు నెలకు రూ. 12,400/- ఉపకార వేతనం లభిస్తుంది. ❑ ఈ స్కోరు పీహెచ్‌డీ ప్రవేశాలకు కూడా ఉపయోగపడుతుంది. నెలకు రూ. 28,000/- ఉపకార వేతనం ఇస్తారు. ❑ ఎన్‌ఐటీలకు (ముంబయి)లో పీజీడిప్లమా, పీజీడీపీఎం, పీజీడీఎంఎం లలో ప్రవేశానికి గేట్ స్కోరునూ పరిగణనలోకి తీసుకుంటారు. ❑ ప్రభుత్వరంగ సంస్థలైన మహారత్న, నవరత్న, మినీరత్న కలిగిన సంస్థలతోపాటు కొన్ని ప్రైవేట్ సంస్థలు ఈ స్కోరు ఆధారంగా ఉద్యోగాలను భర్తీ చేస్తున్నాయి. ❑ వివిధ ఐఐఎంలలో ఫెలో ప్రోగ్రాం ఇన్ మేనేజ్‌మెంట్ ఆఫ్ఖిషకు గేట్ ప్రాతిపదిక.

పరోక్ష ప్రయోజనాలు

❍ గేట్ సన్నద్ధత ఇంజినీరింగ్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ స్టేజ్-1 టెక్నికల్ పేపర్ ప్రిపరేషన్‌కు గట్టి పునాది.
❍ ఇతర పోటీ పరీక్షల సన్నద్ధత సులభమవుతుంది.
❍ క్యాంపస్ రిక్రూట్‌మెంట్‌కూ, ప్రైవేటు సంస్థలు నిర్వహించే ఇంటర్వ్యూలకూ ఈ తయారీ ఉపయోగపడుతుంది.

పరీక్ష విధానం

ప్రశ్నపత్రంలో మొత్తం 100 మార్కులకు 65 ప్రశ్నలుంటాయి. పరీక్ష వ్యవధి మూడు గంటలు. ప్రశ్నపత్రంలో రెండు విభాగాలుంటాయి.

విభాగం-1: (జనరల్ ఆప్టిట్యూడ్): ఇందులో పది ప్రశ్నలుంటాయి. ఒకటి నుంచి పది ప్రశ్నలకు ఒక్కో ప్రశ్నకు ఒక మార్కు, 6 నుంచి 10 ప్రశ్నలకు ఒక్కో ప్రశ్నకు రెండు మార్కులుంటాయి. ఈ విభాగంలోని నాలుగు నుంచి పది ప్రశ్నలు ఇంగ్లిష్ సంబంధితమైనవి (వెర్బల్ ఎబిలిటీ). మిగతా ప్రశ్నలు క్వాంటిటేటివ్‌కు సంబంధించిన ప్రశ్నలు ఇస్తారు.

విభాగం-2: (సంబంధిత ఇంజినీరింగ్ సబ్జెక్టు): ఈ విభాగంలో 55 ప్రశ్నలుంటాయి. 1-25 ప్రశ్నలకు ఒక్కో ప్రశ్నకు ఒక మార్కు. 26- 55 ప్రశ్నలకు ఒక్కోప్రశ్నకు రెండు మార్కులుంటాయి.

❖ ఒక తప్పు జవాబుకు 33.33 శాతం మార్కులను తగ్గిస్తారు. అంటే ఒక మార్కు ప్రశ్నలకు 1/3, రెండు మార్కుల వాటికి 2/3 చొప్పున మైనస్ మార్కులుంటాయి. అయితే న్యూమరికల్ ప్రశ్నలకు రుణాత్మక మార్కులుండవు.

టాప్ ర్యాంకుకు సూత్రాలు

గేటులో ఉత్తమ ర్యాంకు తెచ్చుకోవాలంటే.. విద్యార్థులు తరచూ చేసే తప్పులకు దూరంగా ఉండాలి. స్కోరు మెరుగుపరుచుకునేందుకు కొన్ని మెలకువలు పాటించాలి.

తరచూ చేసే తప్పులు:
❖ సిలబస్ పరంగా ఏ అంశాలపై అధిక దృష్టిపెట్టాలో గుర్తించకపోవటం.
❖ ఒక ప్రామాణిక పుస్తకాన్ని లోతుగా చదవకుండా ఎక్కువ పుస్తకాలను పైపైన చదవటానికి ప్రయత్నించడం.
❖ చదివిన అంశాల పునశ్చరణను నిర్లక్ష్యం చేయటం.
❖ గత ప్రశ్నపత్రాలనూ, మాదిరి ప్రశ్నపత్రాలనూ సాధన చేయటంలో అలసత్వం. ❖ పరీక్ష రాసేవ రకూ నిలిపి ఉంచాల్సిన ధైర్యాన్ని ఎప్పుడో ఒక సమయంలో కోల్పోయి, సన్నద్ధతను సరిగా కొనసాగించకపోవటం.

మెలకువలు: సొంత అధ్యయన ప్రణాళికను రూపొందించుకోవాలి. ఇది స్వీయ అభిరుచికి తగినట్లుగా ఉంటుంది కాబట్టి సాధనకు మంచి మార్గాన్ని సూచిస్తుంది. ఈ ప్రణాళికే గేట్‌లో మంచి ర్యాంకు/మార్కులు సాధించి పెట్టటానికి మొదటి మెట్టు. ఇతరుల ప్రణాళికను అనుకరించకపోవడమే మేలు. ★ సిలబస్‌ను క్షుణ్ణంగా పరిశీలిస్తే ఏ సబ్జెక్టులో ఏ అంశాలపై ఎక్కువ దృష్టి పెట్టాలో అవగాహనవుతుంది. దీనితో పాటు పరీక్ష విధానాన్ని అర్థం చేసుకోవడమూ ముఖ్యమే. దీనివల్ల పరీక్షలోని విభాగాలపై, ప్రశ్నల సాధనపై స్పష్టత వస్తుంది.

★ ఏ సబ్జెక్టునూ నిర్లక్ష్యం చేయకుండా అన్ని సబ్జెక్టుల్లో ప్రతి అధ్యాయాన్నీ చదవాలి. ★ ప్రిపరేషన్ తర్వగా మొదలుపెట్టి, అత్యంత త్వరితంగా పూర్తిచేయాలి. దీనివల్ల సిలబస్‌లో వున్న కాన్సెప్టులు, విషయాలను ఎక్కువగా సాధన చేసుకోవచ్చు. ★ చదివిన ప్రతి అంశాన్నీ పీల్చినన్ని ఎక్కువసార్లు పునశ్చరణ చేయాలి. ఇదెంతో ముఖ్యం. ★ ప్రతి అధ్యాయానికీ సంబంధించి ముఖ్యాంశాలను చిన్నచిన్న వట్టి కల ద్వారా సంక్షిప్తంగా తయారు చేసుకోవాలి. ఇవి పునశ్చరణకు ఎంతగానో ఉపయోగపడతాయి.

★ అధ్యయన సందర్భంగా ఎదురయ్యే సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలి. ★ పుస్తకాలోని సొల్వ్‌డ్, అన్-సొల్వ్‌డ్ ప్రశ్నలను అభ్యాసం చేయాలి. ★ గత ప్రశ్నపత్రాల సాధన తప్పనిసరి. దీనిలో ఏ అంశాలకు, ఏ కాన్సెప్టులకు ప్రాధాన్యం ఇచ్చారో అర్థమవుతుంది. వేటిపై ఎక్కువ దృష్టి పెట్టాలో తెలుస్తుంది. ఐఐటీఎస్ ప్రిలిమ్స్ అబ్జెక్టివ్ ప్రశ్నపత్రాలు, ఇతర రాష్ట్రాల పోటీపరీక్షల ప్రశ్నపత్రాలు కూడా సాధన చేయాలి. ★ వీలైనన్ని ఎక్కువ ఆన్‌లైన్ టెస్టులు రాయాలి. దానిలో వేసిన తప్పులను సవరించుకోవాలి. ★ వర్చువల్ కాలిక్యులేటర్ గురించి ప్రతిటి తెలుసుకుని సాధన చేయాలి. ★ రోజూ 8 నుంచి 10 గంటల సమయం సాధనకు కేటాయించాలి. అయితే సన్నద్ధతలో పరిమాణం కంటే నాణ్యత ముఖ్యం. ★ క్లిష్టమైన, సాధారణ, అతిసాధారణ అంశాలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలి. ★ ప్రాథమిక కాంసెప్టులపై అవగాహన తెచ్చుకొని తరువాత కఠినమైన ప్రశ్నలను సాధన చేయాలి. ★ ప్రతి వారాంతం, నెల కొకసారి చదివిన అంశాలను విశ్లేషించుకోవాలి. ★ పరీక్షలో అధిక సమయం పట్టే, క్లిష్టమైన ప్రశ్నలకు ఎక్కువ సమయం వృథా చేయకూడదు. సులువైన ప్రశ్నలను మొదటే పూర్తిచేయాలి. ★ ప్రతి ప్రశ్నకూ సమాధానం రాయడం కష్టం. మూడు గంటల వ్యవధిలో ఎన్ని ప్రశ్నలు, ఏ ప్రశ్నలు రాస్తే ఎక్కువ మార్కులు సాధించగలమనేది నిర్ణయించుకోవాలి.

ముఖ్యమైన తేదీలు
ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రారంభం: 03 సెప్టెంబర్ 2019.
ఆన్‌లైన్ దరఖాస్తుల సమర్పణ గడువు: 24 సెప్టెంబర్ 2019
పరీక్ష తేదీలు: 1, 2, 8, 9 ఫిబ్రవరి, 2020. http://gate.iitd.ac.in

రిఫరెన్స్ పుస్తకాలు
న్యూమరికల్ ఎబిలిటీ: ఆర్.ఎస్ అగర్వాల్
మ్యాథమేటిక్స్: ఏఖర్ వసిష్ఠ, టీఎస్. గ్రేవాల్, హెచ్‌కే దాస్
ఇంగ్లిష్: రెన్ & మార్టిన్ గ్రామర్

సమ్మేళనం.. నూతనత్వం



ప్రతి పేపర్‌లో పదిని మించిన సబ్జెక్టులు ఉన్నాయి. కానీ మొత్తం ప్రశ్నలు 65. ఏ సబ్జెక్టు ఎన్ని ప్రశ్నలు అనేది ఐఐటీలకు ఒక సవాలుగా మారింది. కాబట్టి ఐఐటీ ప్రొఫెసర్లు రెండు, మూడు సబ్జెక్టుల విషయాలను కలిపి ప్రశ్నలు సంధిస్తున్నారు. ప్రతి పేపర్‌లో వివిధ సబ్జెక్టులను మిళితం చేస్తూ ప్రశ్నలు ఇస్తున్నారు. ◗ ప్రశ్నలు ఆయా రంగాల్లోని నూతన అభివృద్ధులను దృష్టిలో పెట్టుకొని ఉంటాయి. ఉదాహరణకు ఎలక్ట్రికల్ పేపర్‌లో పవర్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ పేపర్‌లో డిజిటల్ కమ్యూనికేషన్. ◗ గణితం నుంచి 10- 15 శాతం మార్కులుంటాయి. అయితే ఈ విభాగంలోని ప్రశ్నలు ఇంటి గణితంలా ఉండవు. ఇంజినీరింగ్ అప్లికేషన్‌లో ఉంటాయి. ◗ కీలకమైన న్యూమరికల్ ప్రశ్నలకు సరైన సమాధానం రాయడానికి ప్రాథమికాంశాలపై పట్టు ఉండాలి. కేవలం ఫార్ములా ఆధారగా చదివితే వలితం దక్కదు. చిన్నచిన్న కన్సెప్టనల్ ప్రశ్నలను సాధన చేస్తే ప్రాథమికాంశాలపై పట్టు దొరుకుతుంది.

- వై.వి.గోపాలకృష్ణమూర్తి

ఎక్కువ జీతంతో కొలువు పొందాలంటే..?

Q&A

➤ దీపిక్ మెకానికల్ ఇంజినీరింగ్ చేసిన సైపర్... అత్యధిక వేతన ప్యాకేజీతో కూడిన ఉద్యోగం సాధించాలంటే ఏం చేయాలి? - వంశీ పీతాంబర్

ఇంజినీరింగ్ చేసిన తర్వాత మంచి ప్యాకేజీతో తొలి కొలువు దక్కించుకోవాలంటే మొదటి సంవత్సరం నుంచి తగిన కృషి చేయాలి. మెకానికల్ ఇంజినీరింగ్ అభ్యర్థులు కోర్ జాబ్స్ చేయాలనుకుంటే మౌలిక అంశాలపై పట్టు సాధించాలి. ఇంజినీరింగ్ కాన్సెప్టులను ఆచరణాత్మంగా ఎలా అమలు చేయాలో కూడా నేర్చుకోవాలి. కంప్యూటేషనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్ సాఫ్ట్‌వేర్‌పై అవగాహన ఉన్న మెకానికల్ ఇంజినీర్లకు ప్రస్తుతం చాలా డిమాండ్ ఉంది. కానీ ఆ నైపుణ్యాలతో ఉన్నవారు కొద్దిమందే మార్కెట్లో దొరుకుతున్నారు.

కళాశాలలో ఈవెంట్ కన్వీనర్‌గా టెక్నికల్ ఈవెంట్స్‌ను నిర్వహించి, విద్యార్థుల బృందానికి నేతృత్వం వహించటం వల్ల నిర్వహణ నైపుణ్యాలు పెరుగుతాయి. వేసవి సెలవుల్లో మినీ ప్రాజెక్టులు చేస్తూ పరిశ్రమలోని కొత్త టెక్నాలజీలను నేర్చుకోవాలి. ఇంటర్న్‌షిప్‌లో, కాన్సెప్టుల్లో టెక్నికల్ పేపర్లను సమర్పిస్తుండాలి. SAE India, ASHRAE లాంటి ప్రొఫెషనల్ సొసైటీల్లో సభ్యత్వం తీసుకుని, జాతీయస్థాయి కార్యక్రమాల్లో పాల్గొనాలి. దీనివల్ల లైవ్ ఇంజినీరింగ్ ప్రాజెక్టులతో పరిచయం ఏర్పడుతుంది.

ఇంజినీరింగ్ విద్యార్థులకు కోర్ పరిజ్ఞానంతో పాటు సీ++, జావా మొదలైన ప్రోగ్రామింగ్ లాంగ్వేజీలపై పరిజ్ఞానం అవసరం. దీంతోపాటు ఈ నాలుగేళ్ల వ్యవధిలో విద్యార్థులు సమాజానికి మేలు చేసే సేవాసంస్థల కార్యక్రమాల్లో పాల్గొనడం మంచిది.

మొత్తం మీద టెక్నికల్, సాఫ్ట్ స్కిల్స్‌తో పాటు కే-కరిక్యులర్, ఎక్స్ట్రా కరిక్యులర్ కార్యకలాపాల్లో భాగస్వామ్యం ఉంటే రెజ్యూమెకు విలువ పెరిగి, వై ప్రొఫైల్ మెకానికల్ కోర్ ఉద్యోగం పొందేందుకు వీలుంటుంది. గేట్ ద్వారా మంచి స్కోరు తెచ్చుకుంటే ఓఎన్‌జీసీ, ఐఓసీఎల్, బీహెచ్‌ఈఎల్ లాంటి ప్రభుత్వరంగ సంస్థల్లో కొలువు చేజిక్కించుకోవచ్చు. వీటిలో ప్రారంభ వార్షిక వేతనమే సుమారు రూ. 12 లక్షలుంటుంది.

- డాక్టర్ వి. ఉమామహేశ్వర్, మెకానికల్ విభాగం ప్యాకల్టీ, ఉస్మానియా వర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్,
e-mail: edc@eenadu.in

ఇంటర్ విద్యార్థినులకు సంతూర్ సాయం!

ఆడపిల్లల చదువులకు ఎన్నో అడ్డంకులు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉండే విద్యార్థినులు ఆర్థిక పరిస్థితుల వల్ల ఎంత ప్రతిభ, ఆసక్తి ఉన్నా ఉన్నతవిద్యకు వెళ్లలేక పోతున్నారు. ఈ నేపథ్యంలో వారిని ఆదుకొని, ఆసరా ఇవ్వాలనే లక్ష్యంతో సంతూర్ ఉపకారవేతనాలను అందిస్తోంది.

సమాజం అభివృద్ధిలో స్త్రీల పాత్ర ఎంతో కీలకమైనది. ప్రస్తుతం వారు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారు. విద్యా, ఉపాధి రంగాల్లో సమాన అవకాశాలు ఉన్నప్పటికీ బాల్యంలోనే కొంతమంది బాలికలు చదువులకు దూరం అవుతున్నారు. అందుకు ప్రధానమైన కారణం ఆర్థిక పరిస్థితి. దాన్ని అధిగమించి వారికి ఆసరా కల్పించేందుకు విప్రో సంస్థ ఉపకార వేతనం అందిస్తోంది. ప్రస్తుతం ఈ స్కాలర్‌షిప్‌కు నోటిఫికేషన్ విడుదలైంది.

గ్రామీణప్రాంతాల్లో ఆడపిల్లల చదువులకు అనేక అడ్డంకులు...బాల్య వివాహాలు, పేదరికం, చదువుకునే ఆసక్తి ఉన్నా తగిన ప్రోత్సాహం లేకపోవడం వంటివి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి విద్యాభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నాయి. అయినా వీటిపై సరైన అవగాహన లేక ఎంతో మంది బాలికలు చదువు కొనసాగించలేకపోతున్నారు. వారికి అర్థికంగా చేయూతనందించే లక్ష్యంతో విప్రో సంస్థ 'సంతూర్ మిమ్మల్ స్కాలర్‌షిప్' పేరుతో ఆర్థిక ప్రోత్సాహాన్ని అందిస్తోంది. ఇంటర్మీడియట్ పూర్తిచేసిన బాలికలు దీనికి దరఖాస్తు చేసుకోవచ్చు. కేవలం మెరిట్ ఆధారంగానే ఎంపిక ఉంటుంది.

అర్హతలు: పదో తరగతి, ఇంటర్మీడియట్ ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో చదివిన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లోని పేద బాలికలు ఈ స్కాలర్‌షిప్‌కు అర్హులు. 2018-19 విద్యాసంవత్సరంలో ఇంటర్ పూర్తిచేసిన వారు, 2019-20లో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న వారూ దరఖాస్తు చేసుకోవచ్చు.

దరఖాస్తు విధానం: దరఖాస్తు పారాన్ని వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని, వివరాలను నింపి పోస్టు ద్వారా పంపాలి. ఆప్షికేషన్‌కు ఎటువంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. **దరఖాస్తు పంపేందుకు చివరితేదీ:** ఆగస్టు 15

మరిన్ని వివరాలను విప్రో కేర్స్ - సంతూర్ స్కాలర్‌షిప్, దొడ్డకన్నెల్లి, సర్జాపూర్ రోడ్డు, బెంగళూరు - 560035, కర్ణాటక చిరునామాలో లేదా www.santoorscholarship.com వెబ్‌సైట్‌లో పొందవచ్చు.

స్కాలర్‌షిప్ వివరాలు

ఎంపికైన విద్యార్థినులకు మూడేళ్ల పాటు ప్రతినెలా రూ. రెండువేల చొప్పున స్కాలర్‌షిప్ ఇస్తారు. డబ్బు నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమవుతుంది. ట్యూషన్ ఫీజులు, పుస్తకాలు, ఇతర సదుపాయాల కోసం దీన్ని అంద జేస్తున్నారు. ఇంటర్ తర్వాత ఎటువంటి ఉన్నత విద్యను చదవాలనుకున్నా ఈ స్కాలర్‌షిప్ ఇస్తారు.

నోటీస్ బోర్డు

ప్రభుత్వ ఉద్యోగాలు

ఎంఎన్‌ఐటీలో ఫ్యాకల్టీ పోస్టులు

జయపుర (రాజస్థాన్)లోని మాలవీయ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఎన్‌ఐటీ), కాంట్రాక్టు ప్రాతిపదిక కింది ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 234 పోస్టులు – ఖాళీలు:** ప్రొఫెసర్ - 05, అసోసియేట్ ప్రొఫెసర్ - 73, అసిస్టెంట్ ప్రొఫెసర్ - 156.
విభాగాలు: సివిల్, కెమికల్, మెకానికల్, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్, తదితరాలు. **అర్హత:** సంబంధిత విభాగాల్లో పీహెచ్‌డీతో పాటు అనుభవం. **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా. **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేదీ:** ఆగస్టు 27
వెబ్‌సైట్: http://www.mnit.ac.in/

అలయన్స్ ఎయిర్, న్యూదిల్లీ

స్యూదిల్లీలోని ఎయిర్ ఇండియా సబ్సిడరీ శాఖ అయిన అలయన్స్ ఎయిర్ కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 52 **పోస్టులు-ఖాళీలు:** సీనియర్ సూపర్‌వైజర్-49, సూపర్‌వైజర్-03 **విభాగాలు:** పైలాన్స్, పర్సనల్, ఎంఎండీ, మార్కెటింగ్, ఎయిర్‌పోర్ట్ ఆపరేషన్స్ తదితరాలు.
అర్హత: ఇంటర్మీడియట్, డిప్లొమా (హోటల్ మేనేజ్‌మెంట్), డిగ్రీ ఉత్తీర్ణత, అనుభవం. **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేదీ:** ఆగస్టు 9
http://www.airindia.in/

వీఎస్ఎస్‌సీ, తిరువనంతపురం

ఇండియన్ స్పేస్ రిసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)కి చెందిన తిరువనంతపురంలోని విక్రం సారాభాయ్ స్పేస్ సెంటర్ (వీఎస్ఎస్‌సీ) కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు-ఖాళీలు: జూనియర్ రిసెర్చ్ ఫెలో-10, రిసెర్చ్ అసోసియేట్-10 **అర్హత:** సంబంధిత సబ్జెక్టులో ఎంఎస్సీ, పీహెచ్‌డీ, యూజీసీ - నెట్/ గేట్/ జామ్/ జస్ట్ ఉత్తీర్ణత. **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా. **ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం:** జులై 16 నుంచి 30 వరకు. https://www.vssc.gov.in/

ప్రవేశాలు

నిమ్స్‌లో పీహెచ్‌డీ ప్రోగ్రాములు

హైదరాబాద్‌లోని నిజామ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) 2019 విద్యా సంవత్సరానికిగానూ కింది ప్రోగ్రామ్‌లలో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది. ◗ నిమ్స్‌నెట్ - పీహెచ్‌డీ ప్రోగ్రాం - 2019 **అర్హత:** సంబంధిత సబ్జెక్టులో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత. **ఎంపిక విధానం:** ప్రవేశపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా. **పరీక్షతేదీ:** సెప్టెంబర్ 4 **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్/ ఆఫ్‌లైన్. **ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం:** జులై 15 నుంచి 31 వరకు. **దరఖాస్తు హార్డ్‌కాపీలను పంపడానికి చివరితేదీ:** ఆగస్టు 2. **వెబ్‌సైట్:** https://nims.edu.in/

వాక్-ఇన్స్

మనూలో గెస్ట్ ఫ్యాకల్టీ

హైదరాబాద్‌లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ (మనూ) తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి వాక్-ఇన్స్ నిర్వహిస్తోంది. ◗ గెస్ట్ ఫ్యాకల్టీ
మొత్తం ఖాళీలు: 21 **పోస్టులు:** ఇంగ్లిష్, హిందీ, అరబిక్, ఫ్రెంచ్ స్టడీస్, ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్, హిస్టరీ, ఎకనామిక్స్, తదితరాలు.
అర్హత: సంబంధిత సబ్జెక్టులో మాస్టర్స్ డిగ్రీ/ పీహెచ్‌డీ, నెట్/ స్లెట్/ సెట్ ఉత్తీర్ణత. **వాక్-ఇన్‌తేదీ:** జులై 22, 23, 24 **వేదిక:** కమిటీ రూం, యూనివర్సిటీ గెస్ట్ హౌస్, మనూ క్యాంపస్, ఉర్దూ యూనివర్సిటీ రోడ్, గచ్చిబౌలి, హైదరాబాద్. http://www.manuu.ac.in/

ఆకలి లోకం.. ఊబకాయం..

- ప్రపంచంలో 82 కోట్ల మందికి క్షుద్బాధ
- 100 కోట్ల మంది ఊబకాయులు
- ఐరాస తాజా నివేదిక

ఐరాస: ప్రపంచవ్యాప్తంగా తిండానికి తిండి లేక, ఆకలితో అలమటిస్తున్న వారు ఒవైపు పెరుగుతుండగా.. అంతకంటే ఎక్కువ మంది ఊబకాయం, అధిక బరువుతో బాధ పడుతున్నారు. 2018లో క్షుద్బాధతో అల్లాడుతున్న వారి సంఖ్య 82 కోట్లకు పైగా చేరినట్లు ఐక్యరాజ్య సమితి తాజాగా ఓ నివేదికలో వెల్లడించింది. ఎవరి సమయంలో 100 కోట్ల మందిని అధిక బరువు సమస్య వేధిస్తోంది. కొన్ని దశాబ్దాలుగా 'ఆకలి' క్రమేపీ తగ్గినప్పటికీ 2015లో మళ్లీ మొదటికొచ్చినట్లు నివేదిక పేర్కొంది. ఈ పరిస్థితులన్నీ 2030 నాటికి 'ఆకలి'ని లేకుండా చేయాలన్న సుస్థిర అభివృద్ధి లక్ష్యానికి పెద్ద సవాల్‌గా పేర్కొంది. ప్రపంచంలో ఆహార భద్రత, పోషకాహార పరిస్థితి 2019' పేరిట న్యూయార్క్‌లో ఐరాస తాజా నివేదికను విడుదల చేసింది.

అన్నమో రామచంద్రా!

- గత మూడేళ్లుగా ఆకలితో అలమటిస్తున్న వారు 11 శాతానికి అటు ఇటుగా ఉన్నారు. ఆహార భద్రత లేని చోట క్షుద్బాధ పడేవారు ఎక్కువగా ఉండగా ఓ మాదిరిగా ఉన్న ప్రాంతాల్లో ప్రజలు ఆహార నాణ్యత విషయంలో రాజీ పడాల్సి వస్తోంది.
- ప్రపంచంలో దాదాపు 200 కోట్ల మంది ఓ మాదిరి లేదా తీవ్ర ఆహార అభద్రతను ఎదుర్కొంటున్నారు.
- ఆకలితో అలమటిస్తున్న వారిలో 51.3 కోట్ల మంది ఆసియాలోను, 25.6 కోట్ల మంది ఆఫ్రికాలోను ఉన్నారు.

ఆకలితో అలమటించినవారు

ప్రపంచవ్యాప్తంగా (కోట్లలో)

భారత్‌లో 'ఆకలి' తగ్గినా..

భారత్‌లో ఆకలి సమస్య 12ఏళ్లలో తగ్గుముఖం పట్టింది. 2004-06 మధ్యకాలంలో తినడానికి తిండి లేక ఇబ్బందులు పడే వారి సంఖ్య 25.39 కోట్లు (ఆనాటి లో 22.2 శాతం)కాగా 2016-18 నాటికి ఆ సంఖ్య 19.44 కోట్లకు (14.5 శాతం) తగ్గింది. అదే సమయంలో ఊబకాయుల (18 ఏళ్లకు పైబడిన వారు) సంఖ్య పెరిగింది. 2012లో ఇలాంటి వారు 2.41 కోట్ల మంది ఉండే 2016 నాటికి ఆ సంఖ్య 3.28 కోట్లకు పెరిగింది. 2018 నాటికి అధిక బరువుతో బాధపడుతున్న పిల్లలు 29 లక్షల మంది ఉన్నారు.

అధిక బరువు ఆరోగ్య సమస్య

- ఊబకాయం, అధిక బరువు ప్రపంచవ్యాప్తంగా ఇది 40 లక్షల మరణాలకు కారణమవుతోంది. ఊబకాయ సమస్య ఉన్న బడిఈడు పిల్లలు, కౌమార దశలో ఉన్నవారు 33.8 కోట్లు కాగా, పెద్దలు 67.2 కోట్ల మంది.
- ఆఫ్రికా, ఆసియా ఖండాల కంటే మిగతా ప్రాంతాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. వేగంగా పెరుగుతున్న 'అధిక బరువు' ప్రపంచానికి ఆరోగ్య సమస్యగా మారుతోంది.
- బడితలు పిల్లలో చాలామంది తగినంతగా పళ్లు, కూరగాయలు తినక పోవడం, తరచూ ఫాస్ట్‌ఫుడ్, కార్బొనేటెడ్ పానీయాలు తాగడంతో పాటు, రోజువారీ శారీరక శ్రమ లేకపోవడం వంటివి ఊబకాయానికి ప్రధాన కారణాలు.

ఇంటింటికీ తాగునీటికి రూ.18.55 లక్షల కోట్లు

- 15 ఏళ్లలో చేయాల్సిన వ్యయంపై

'మెగ్రిల్ లించ్' అంచనాలు

ముంబయి: దేశంలో చెన్నై తదితర ప్రాంతాల్లో నీటి సంక్షోభం తీవ్రరూపం దాలుస్తున్న నేపథ్యంలో ప్రతి ఇంటికీ గొట్టాల ద్వారా తాగునీరందించడానికి భారీగా నిధులు అవసరమని ఓ నివేదిక వెల్లడించింది. ఐందు కుగాను వచ్చే 15 ఏళ్లలో 270 బిలియన్ డాలర్లు (రూ. 18.55 లక్షల కోట్లు) అవసరమవుతాయని పేర్కొంది. నదుల అనుసంధానానికే 168 బిలియన్ డాలర్లు (రూ. 11.54 లక్షల కోట్లు) వెచ్చించాలని మెగ్రిల్ లించ్ సంస్థ అంచనావేసింది. నీటి వినియోగాన్ని తగ్గించే విధానాలు అవసరమని, దీనిపై దృష్టి సారించాలని భారత పరిశోధన విభాగం అధినేత అమిష్ షా విలేకరులకు తెలిపారు. భారత్‌లో కేజీ బియ్యం ఉత్పత్తికి 5,600 లీటర్ల నీళ్ల అవసరం కాగా వైనాల్లో ఆ పరిమాణం కేవలం 300 లీటర్లేనన్న విషయాన్ని ఆయన ఉదహరించారు. అందుబాటులో ఉన్న తాజానీళ్లలో దాదాపు 89 శాతం వ్యవసాయానికే వినియోగిస్తున్నట్లు తెలిపారు. చాలా రాష్ట్రాల్లో ఉదిత లేదా రాయల్టీపై విద్యుత్తు అందిస్తుండటం వల్ల భూగర్భజలాల వృథా ఎక్కువగా ఉన్నట్లు పేర్కొన్నారు. భారీఎత్తున నిర్మితమవుతున్న యూపీలోని బుందేల్‌ఖండ్ ప్రాంతంలోని కెంట్-బెతావా, ఏపీలోని పోలవరం ప్రాజెక్టులను ప్రస్తావించిన ఆయన వీటి పరిధిలో నదుల అనుసంధాన పథకానికి ఆయా ప్రభుత్వాలు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు.

భాజపా తీర్థం పుచ్చుకున్న మాజీ ప్రధాని కుమారుడు

దిల్లీ: మాజీ ప్రధాన మంత్రి చంద్రశేఖర్ కుమారుడు నీరజ్ శేఖర్ మంగళవారం భాజపాలో చేరారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, భాజపా అధ్యక్షుడు అమిత్ షాల నేతృత్వంలో దేశ ప్రయోజనాల కోసం పనిచేయాలని ఐటీ వల లోక్‌సభ ఎన్నికల ఫలితాలతో తాను నిర్ధారణకు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. నీరజ్ సోమవారం సమాజ్‌వాదీ పార్టీకి, రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. తాజాగా ఆయన మోదీ, అమిత్ షాలను కలిసి ఆ తర్వాత పలువురు నేతల సమక్షంలో ఆ పార్టీలో చేరారు.

ఆధార్‌తో ఆస్తులు అనుసంధానించాలి

దిల్లీ హైకోర్టులో వ్యాజ్యం దాఖలు

దిల్లీ: ఆమిరేటి, నల్లధనం, బినామీ లావాదేవీలను అరికట్టేందుకు పౌరులకున్న స్థిర, చరాస్తులన్నింటినీ ఆధార్‌తో అనుసంధానం చేయాలని దిల్లీ హైకోర్టులో వ్యాజ్యం దాఖలైంది. దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్పందనను కోర్టు కోరింది. ఈ మేరకు కేంద్రం, దిల్లీ రాష్ట్రప్రభుత్వాల జస్టిస్ దీఎన్ పటేల్, జస్టిస్ సి. హరిశంకర్‌లతో కూడిన ధర్మాసనం నోటీసులు పంపింది. తదుపరి విచారణను ఆక్టోబరు 15వ తారీఖుకి వాయిదావేసింది. ఆమిరేటిని అరికట్టి, బినామీ ఆస్తులను స్వాధీనం చేసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని వ్యాజ్యం దాఖలుచేసిన న్యాయవాది, భాజపా నాయకుడు అశ్విన్ ఉపాధ్యాయ అన్నారు.



చంద్రుడిపైకి వెళ్లిన పెద్దాయనతో ముచ్చట్లు!

కెన్నడీ అంతరిక్ష కేంద్రం డైరెక్టర్ బాబ్ కబానాతో మంగళవారం ముచ్చటిస్తున్న వ్యోమగామి మైఖేల్ కాలిన్స్ (తెలుపురంగు టీ షర్ట్ ధరించిన వ్యక్తి). నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, మైఖేల్ కాలిన్స్, బజ్ ఆల్డ్రిన్‌ల త్రయం అపోలో-11 వ్యోమనౌకలో చంద్రుడిపైకి ప్రయాణాన్ని ప్రారంభించి మంగళవారానికి సరిగ్గా 50 సంవత్సరాలు పూర్తయింది. ఈ సందర్భంగా కెన్నడీ అంతరిక్ష కేంద్రంలో నాటి ప్రయోగానికి వేదిక అయిన లాంచ్‌ప్యాడ్ 39-ఎ వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమానికి కాలిన్స్, ఆల్డ్రిన్‌లను ఆహ్వానించారు.

ఇటు ప్రేమ.. అటు వలపు!

షిగామె: అతడు హన్. ఆమె టిజెటన్. రెండు జాతుల మధ్య తీవ్ర వైరం ఉన్నా.. చరిత్రను తిరగరాసి తమ ప్రేమతో ఇరు జాతులను దగ్గర చేశారు. లాంగ్ షి యూంగ్, బా సంగ్ క్వె బా.. వీళ్లిద్దరూ ప్రేమలో పడ్డారు. కానీ వారి ప్రేమకు ఎన్నో అడ్డంకులు. హన్, టిజెటన్ జాతుల మధ్య వైరం కారణంగా చాలా ఏళ్ల పాటు పెళ్లి చేసుకోలేకపోయారు. ఎట్టకేలకు 2015లో వాళ్ల పెళ్లయింది. ఇప్పుడు ఇద్దరూ 50లలో ఉన్నారు. ఈ వృద్ధ దంపతులు టిజెటో అసోసియేషన్ ప్రాంతంలో జాతుల బహిష్కరణ నిరసనగా నిలిచారు. వాళ్లిద్దరి పెళ్లి ఆ తర్వాత కొన్ని వందల జంటలు ఒక్కటియ్యేందుకు కారణమైంది. దాంతో స్థానిక ప్రభుత్వం వీరిద్దరిని 'జాతీయ ఆదర్శప్రాయులు' అవార్డుతో గౌరవించింది. షిగామెలోని ఒక ప్రధాన కమ్యూనిటీ సెంటర్‌లో లాంగ్, బా పాటలను ప్రదర్శిస్తున్నారు. వైనా అహ్వానంతో కొందరు భారతీయ పాత్రికేయులు టిజెటో నెళ్లినపుడు అక్కడి అధికారి ని దాస్ యాంగ్ ఈ వివరాలు తెలిపారు. వివిధ జాతుల మధ్య పెళ్లిలను ప్రోత్సహించడం ద్వారా ఆయా జాతుల బహిష్కరణ పెంపొందిస్తున్నామన్నారు. సమాజంలో చాలామందికి లాంగ్, బా ఆదర్శంగా నిలిచారన్నారు. తమ పెళ్లయితే మర్ల జులు అయ్యేయాయని వాళ్ల చాలాకాలం ఆగడమే శాంతికి బాటలు వేసిందన్నారు.

తాయ్‌పేయ్: పొరుగు దేశమైన వైనాన్ వారిమీద వలపు వేరుతో వల వేసిరి.. వారిని కోట్లాది రూపాయల మేర ముంచేస్తున్నారు కొందరు హాంకాంగ్ వైనా పౌరులు వారిని పట్టుకోడానికి సాయం చేయలని ఆ రెండు దేశాలు వైనాన్ కోరింది. విదేశీయులను మోసం చేయడంలో ఇదో కొత్తరకం. వైనా, హాంకాంగ్ దేశాల్లో ఉండే మోసగాళ్లు.. సామాజిక మాధ్యమాల్లో వైనాన్‌పౌరులను స్నేహితులుగా చేసుకుని వారిని శృంగార సంభాషణల్లోకి దింపుతున్నారు. తర్వాత కొన్ని బూటకపు కంపెనీల పేర్లు చెప్పి, వాటిలో పెట్టుబడులు పెడితే భారీ లాభాలు వస్తాయని నమ్మబలుకుతున్నారు. ఇలా దాదాపు 500 మంది వైనాన్‌పౌరులు రూ. 206 కోట్ల మేర నష్టపోయారు. వారిలో అత్యధికంగా ఒక వ్యక్తి రూ. 13.73 కోట్లు కోల్పోయాడు. హాంకాంగ్‌లో ఉన్న కొన్ని బ్యాంక్ ఖాతాలకు డబ్బులు పంపాలని బాధితులను అవలేవాళ్ల కోరేవారు. వాటిని షేర్ల, దివీకే కరెన్సీ, బంగారం, ఫ్యూచర్లలో పెట్టుబడులు పెడతామని చెప్పేవారు. తమ డబ్బు వెనక్కి తీసుకుంటామని ప్రయత్నించేవరకు వారికి అసలు విషయం తెలియలేదు. 2016లో డెమోక్రెటిక్ ప్రోగ్రెసివ్ పార్టీకి చెందిన ట్సై ఇంగ్ వెన్ అధ్యక్ష రాలైన తర్వాత నుంచి వైనా, వైనాన్ మధ్య సంబంధాలు అంత బాగోలేవు. ఈ నేపథ్యంలో విచారణకు వైనా ఎంతవరకు సహకరిస్తుందనేది అనుమానమే.

పార్లమెంటుకు గైర్హాజరా?

సభకు రాని మంత్రులపై ప్రధాని ఆగ్రహం

దిల్లీ: చట్టసభలకు గైర్హాజరయ్యే కేంద్రమంత్రులపై ప్రధాని నరేంద్ర మోదీ ఆగ్రహం వ్యక్తంచేశారు. పార్లమెంటులో రోస్టర్ పద్ధతిపై నిత్యం ఉండి రెండేసి గంటలపాటు విధులు నిర్వహించే బాధ్యతను మంత్రులకు అప్పగిస్తారు. కొందరు మంత్రులు ఈ విధులకు రావడం లేదని గుర్తించిన ప్రధాని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గైర్హాజరవుతున్న మంత్రుల వివరాలు సేకరించి ఆ జాబితాను మంగళవారం సాయంత్రానికల్లా తనకు అందజేయాలని పార్టీ నాయకులను కోరారు. ఎంపీలు క్రమం తప్పకుండా పార్లమెంటుకు హాజరు కావాలని సూచించారు. మంగళవారం జరిగిన భాజపా పార్లమెంటరీ పార్టీ సమావేశంలో మోదీ మాట్లాడుతూ "ప్రభుత్వం 2025 వరకూ ఒక మార్గసూచిని రూపొందించుకొని క్రయ, విక్రయ, వైఫల్యాలాంటి మానవీయ సామాజిక అంశాల పరిష్కారంపై దృష్టిపెట్టి పనిచేస్తోంది. ఎంపీలంతా ఈ లక్ష్యాలను సాధించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలి" అని సూచించినట్లు సమావేశానంతరం పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు.

కుల్‌భూషణ్ కేసులో నేడే తీర్పు

ది హేగ్: భారత నౌకాదళ విశ్రాంత అధికారి కుల్‌భూషణ్ జాదవ్ పాకిస్థాన్ చెర నుంచి విడుదలవుతారా లేక శిక్షను ఆసుబవిస్తారా అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసీజే) ఏం చెప్పబోతోంది అన్న ఉత్కంఠకు బుధవారం తెరపడనుంది. 2016లో పాకిస్థాన్ భద్రత దళాలు చిక్కిన 49 ఏళ్ల కుల్‌భూషణ్... గూఢచౌర్యానికి, ఉగ్రదాడులకి పాల్పడ్డారంటూ ఆ దేశ సైనిక న్యాయస్థానం 2017 ఏప్రిల్‌లో మరణశిక్ష విధించింది. దీంపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ అదే ఏడాది మే 8న ఐసీజేను ఆశ్రయించింది. ఆయన ఇరాన్‌లో వ్యాపారం చేసుకుంటుండగా అక్రమంగా నిర్బంధించారంది. న్యాయమూర్తి అబ్దుల్‌ఖవి ఉమ్మద్ యూసుఫ్ నేతృత్వంలోని 15 మంది సభ్యుల ధర్మాసనం... తాము తుది తీర్పు ఇచ్చేవరకూ మరణశిక్ష అమలును నిలిపివేయాలని పాకిస్థాన్‌ను ఆదేశించింది. ఈ వ్యవహారంపై గత ఫిబ్రవరిలో విచారణ చేపట్టి, ఉభయ దేశాల వాదనలను వింది. భారత కాలమానం ప్రకారం బుధవారం సాయంత్రం 6.30కు ది హేగ్‌లోని 'శాంతి సౌధం'లో ఐసీజే తీర్పు వెలువరించనుంది.

ఆదాయపు పన్ను ఎగవేతదారులకు క్షమాభిక్ష!

ఈనాడు, దిల్లీ: ఆదాయపు పన్ను వివాదాలు దాదాపు రూ.9 లక్షల కోట్లకు చేరుకొ కావడంతో, ఈ కేసుల పరిష్కారానికి క్షమాభిక్ష పథకం ప్రవేశపెట్టాలని సంబంధిత టాస్క్‌ఫోర్స్ సిపార్సు చేసే అవకాశం ఉంది. ప్రత్యక్ష పన్నుల ఎగవేతకు సంబంధించి 4.65 లక్షల కేసులు వివిద ఆదాయపు పన్ను అప్పిలేట్ ట్రైబ్యునళ్లు, హైకోర్టులు, సుప్రీంకోర్టులో ఉన్నాయి. దాదాపు 3-4 నెలల పాటు అమల్లో ఉండే ఈ 'ఒకసారి క్షమాభిక్ష' పథకం వల్ల పన్ను కేసుల సంఖ్య భారీవరకు తగ్గే అవకాశం ఉందని టాస్క్‌ఫోర్స్ సభ్యులు భావిస్తున్నారు. 2017 నవంబరులో ఏర్పాటైన ఈ టాస్క్‌ఫోర్స్ జులై 31 నాటికి ముసాయిదా నివేదిక సమర్పించాలి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్‌లో 'నుజీకా విశ్వాస్ వారసత్వ వివాద పరిష్కార పథకం-2019'ని ప్రకటించిన తర్వాత కొందరు టాస్క్‌ఫోర్స్ సభ్యులు ఈ క్షమాభిక్ష ఆలోచనను ప్రతిపాదించినట్లు ఓ ఉన్నతాధికారి తెలిపారు. పరోక్ష పన్నుల కేసుల్లో వడ్డీ, జరిమానా మాఫీని ఈ పథకంలో ప్రకటించారు. అంతేకాక.. పన్ను ఎగవేతదారులపై విచారణ ఉండదు. ప్రత్యక్ష పన్నుల ఎగవేతదారులకూ ఇది అమలుచేస్తే కేసులు తగ్గుతాయని ఓ అధికారి చెప్పారు.

దేశ విభజన పెద్ద వైఫల్యం: జితేంద్ర సింగ్

దిల్లీ: భారత చరిత్రలో విభజన ఒక పెద్ద వైఫల్యమని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ పేర్కొన్నారు. నాటి హోం మంత్రి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విదుల్లోకి నెహ్రూ చొరబడకుండా ఉంటే ఇది జరిగేది కాదన్నారు. "నాడు భారత ఉపఖండంలో ఆనేక నిర్ణయాలను ప్రజల కోసం కాకుండా కొద్దిమంది కోసం తీసుకున్నారు. దీనిన్ను రెండు ముక్కలు చేయడం ద్వారా అధికారాన్ని హస్తగతం చేసుకోవాలన్న దురాశతో హడావుడిగా విభజించారు. దాని దుష్పరిణామాలు ఐపుటికీ కనిపిస్తున్నాయి" అని ఆయన మంగళవారం ఇక్కడ ఒక పుస్తక ఆవిష్కరణ సభలో పేర్కొన్నారు.

సీపీఐ, ఎన్సీపీ, తృణమూల్ జాతీయహోదాకు ఎసరు!

దిల్లీ: నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్సీపీ), తృణమూల్ కాంగ్రెస్, సీపీఐ తమకున్న జాతీయ పార్టీ హోదాను కోల్పోయే ప్రమాదంలో పడ్డాయి. జబీవలి సార్వత్రిక ఎన్నికల్లో వాటికి ఎదురైన నిరాశాజనక పలితాలే అందుకు కారణం. జాతీయ పార్టీ హోదా ఎందుకు ఉపసంహరించుకోకూడదో తెలియజేయాలంటూ ఆ మూడు పార్టీలకు ఎన్నికల కమిషన్ షోకాజ్ తాఖీదు జారీ చేసే అవకాశముందని తెలుస్తోంది.

తహసీల్దార్‌పై దాడి హేయమైన చర్య

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలో తహసీల్దార్‌పై ఆదివాసీల దాడిని తెలంగాణ తహసీల్దార్ల అసోసియేషన్ (టీజేడీఏ), రెవెన్యూ ఉద్యోగుల సంక్షేమ సంఘం (ట్రెసా) నాయకులు ఖండించారు. దీనిని హేయమైన చర్యగా పేర్కొన్నారు. దాడిని రెవిస్యూ రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ ఉద్యోగులు మంగళవారం మధ్యాహ్నం నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు.

పోలవరం ముంపుపై నిపుణులతో సర్వే

ప్రధానికి భాజపా నేత పాంగులేటి వినత

ఈనాడు, దిల్లీ: జనముండు పోలవరం పనుల కారణంగా భద్రాచలం పట్టణంతో పాటు సీతారామచంద్ర ఆలయం ముంపునకు గురవుతాయన్న అంశంపై.. స్వతంత్ర నివుణులతో సర్వే జరగాలని భద్రాచలం పరిరక్షణ సమితి తరపున మాజీ ఎమ్మెల్యీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి కోరారు. పార్లమెంటులో మంగళవారం ప్రధాని మోదీని ఆయన కలుసుకొని ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. ముంపు పరిధిలోకి రాని భద్రాచలం సమీప గ్రామాలైన ఎటపాక, పురుషోత్తంపట్నం, పిచుకలపాడు, కన్నాయిగూడెం, గుండాలను చట్ట సవరణ ద్వారా తెలంగాణకు వెనక్కి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

NALLA MALLA REDDY ENGINEERING COLLEGE
NBA Accredited, NAAC 'A' Grade, UGC 2f & 12B Status
II-B.Tech (Lateral Entry) SPOT ADMISSIONS 2019-20
Courses - Vacancy : CSE-6, ECE-2, EEE-1, MECH-9, CIVIL
Eligible Candidates can attend with original certificates on 19-07-2019 at College. Tuition fee for II-B.Tech is Rs.73,500/- p.a. as per TSECET 2019
Divyanagar, Near Narapally, Ghatkesar Mandal, Medchal District-500088
Website : www.nmrec.edu.in, Email : info@nmrec.edu.in
Phone : 040-29705020, 29706020, Mobile :9392184185/186/234

IndianOil
మార్కెటింగ్ డివిజన్ సదరన్ రీజియన్
అప్రెంటిస్ చట్టం 1961 క్రింద 413 అప్రెంటిసుల నియామక ప్రకటన
ఇండియన్ ఆయిల్ మార్కెటింగ్ డివిజన్ దక్షిణ ప్రాంతంలో భారతదేశ సైవద్య అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా 2019-20 సంవత్సరంలో 413 మంది టెక్నికల్ మరియు నాన్ టెక్నికల్ అప్రెంటిసులను తమిళనాడు మరియు పుదుచ్చేరి, కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ లోని తమ కేంద్రాలలో నియమించనుంది.
ప్రకటన నం.IOCL/MKTG/SR/ APPR.2019-20 (ఫేజ్ II) లో పేర్కొన్న వయస్సు, విద్యార్హత, నిబంధనలు మొదలైన వివరాలు మా కార్పొరేట్ వెబ్ సైట్ www.iocl.com లేదా https://www.iocl.com/peoplecareers/job.aspx లో 17, జూలై 2019 న 10.00 గంటల నుంచి అందుబాటులో ఉంటుంది.
ఎలా దరఖాస్తు చేయాలి: ఆసక్తి కలిగిన అభ్యర్థులు పైన పేర్కొన్న అర్హతలు కలిగి ఉన్నవారంటే, పైన పేర్కొన్న వెబ్‌సైట్ ద్వారా 17, జూలై 2019న 10:00 గంటల నుండి దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు ప్రక్రియ 7, ఆగస్టు 2019న 17:00 గంటలకు మూసుకుపోతుంది.
దీనికి సంబంధించిన తదుపరి నోటిఫికేషన్/సవరణ వివరాలు www.iocl.com లో మాత్రమే ప్రచురించబడుతాయి.
గమనిక: ఈ ప్రక్రియ ద్వారా ఎంపికైన వారికి నిరంతర ఉద్యోగ అవకాశం అందించే హామీ ఏదీ కార్పొరేషన్ ఇవ్వదు. ఎట్టి పరిస్థితిలోనూ ఈ అప్రెంటీస్ ప్రాతిపదికగా నిరంతర ఉద్యోగం కోరే హక్కు అప్రెంటీసులకు ఉండదు. ఈ అప్రెంటీస్‌షిప్ ద్వారా అప్రెంటీసుకు ఉద్యోగం కల్పించే బాధ్యత IOCL తీసుకోదు.

వెనక్కు తగ్గిన పాకిస్థాన్

- గగనతలంపై ఆంక్షల ఉపసంహరణ

దిల్లీ: పాకిస్థాన్ దిగివచ్చింది. సరిహద్దు స్థావరాల నుంచి యుద్ధ విమానాలు వెనక్కి తీసుకునేవరకు తమ గగనతలంలో భారత పౌర విమానాలను అనుమతించబోమన్న ప్రకటనపై వెనక్కి తగ్గింది. ఆంక్షలను ఉపసంహరించుకుంది. దీంతో భారత్-పాక్ మధ్య సాధారణ ఎయిర్ ట్రాఫిక్ కార్యకలాపాలు మంగళవారం పునఃప్రారంభమయ్యాయి. పుల్వామా దాడికి ప్రతీకారంగా బాలాకోట్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత వాయుసేన దాడులకు ప్రతిదాడులతో ఈ ఏడాది ఫిబ్రవరి 26న పాకిస్థాన్ తమ గగనతలాన్ని మూసివేసింది.

ఎందుకా నిర్ణయం?

పాక్ ఆంక్షలను ఉపసంహరించుకోవడానికి దారితీసిన పరిస్థితులేంటన్నది ఆసక్తికరంగా మారింది. ఆంక్షల కారణంగా ఆదాయాన్ని భారీగా కోల్పోవడం వల్లే వెనక్కి తగ్గిందని తెలుస్తోంది. అంతకుముందు రోజు 400 విమానాలు ఆ దేశ గగనతలాన్ని వినియోగించుకునేవి. వాటిపై రూట్ నేవిగేషన్ రుసుములు, తమ విమానాశ్రయాల్లో విదేశీ విమానాల ల్యాండింగ్, ఇంధనం నింపకోవడం వంటి వాటికి వసూలు చేసే సొమ్ము రూపంలో బాగానే ఆర్జించేది. ఆంక్షలతో ఆ దేశం రూ.690 కోట్లు నష్టపోయింది.

ఎయిర్ ఇండియాపై ఉపశమనం

పాక్ తాజా నిర్ణయం ప్రధానంగా 'ఎయిర్ ఇండియా' విమానయాన సంస్థకు గొప్ప ఉపశమనం కలిగించేదే. ఆ దేశ గగనతలం మూతపడటంతో బరోపా, అమెరికాలోని నగరాలకు నడిపే పలు సర్వీసులను ఎయిర్ ఇండియా తాత్కాలికంగా రద్దు చేసింది. గమ్యస్థానాలను చేరుకునేందుకు లోహవిహంగాలు ఎక్కువ దూరం ప్రయాణించాల్సి వచ్చింది. దీంతో సంస్థకు భారీ నష్టాలు వాటిల్లాయి.

దిల్లీ-టొరంటో మధ్య విమాన సర్వీసు

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 27 నుంచి దిల్లీ-టొరంటో మధ్య విమాన సర్వీసును ప్రారంభించనున్నట్లు ఎయిర్ ఇండియా ప్రకటించింది. దిల్లీ నుంచి నైరోబీ (కెన్యా)కు సర్వీసును ఆక్టోబరులో ప్రారంభించాలని యోచిస్తున్నట్లు తెలిపింది.

వరదలపై ముందుగానే అంచనా

- గణాంక నమూనాను

తయారుచేసిన శాస్త్రవేత్తలు

న్యూయార్క్: వరదలు ఎప్పుడు వస్తాయి? అవి ఎంతకాలం కొనసాగతాయి వంటి అంశాలను ముందుగానే అందించే వినూత్న గణాంక నమూనాను అమెరికా పరిశోధకులు రూపొందించారు. వీరిలో తెలుగు వ్యక్తి నరేశ్ వేమనేని కూడా ఉన్నారు.

వరదలు ఎంతకాలం కొనసాగుతాయన్నది నదీ ప్రవాహం, వర్షపాతం, వాతావరణ సంబంధ అవరోధాలు వంటివాటిపై ఆధారపడి ఉంటుంది. వాతావరణ సంబంధ మార్పులు, వాటర్‌షెడ్ ప్రాంతంలో భూ ఉపరితల పరిస్థితులను అన్నింటినీ వరద ముంపు కాలాన్ని ముందుగానే అంచనా వేయడం సాధ్యమేనని పరిశోధనలో పాలుపంచుకున్న నాసర్ నజీబీ చెప్పారు. తీవ్రస్థాయి వర్షపాతాలు పడే పడే చోటుచేసుకోవడం వల్ల నదుల్లో తలెత్తే అధిక ప్రవాహ పరిస్థితులు వరదలకు దీటుగా వేస్తాయని పరిశోధకులు గుర్తించారు. దీనికితోడు భారీ స్థిర అల్పీడన పరిస్థితులు ఉంటే అది దీర్ఘకాల వరదకు దారితీస్తుందని తేల్చారు. అవి భారీగా నష్టం కలిగించే స్థాయిలో ఉంటాయని పేర్కొన్నారు. దీని ఆధారంగా ఒక మోడల్‌ను వారు రూపొందించారు. దీర్ఘకాల వరదల వల్ల ఆనకట్టలు, వంతెనలు, విద్యుత్ కర్మాగారాలు వంటి కీలక మౌలిక వసతులకు తలెత్తే ముప్పును తగ్గించుకోవడానికి ఇది ఉపయోగపడుతుందని తెలిపారు.

ఎయిర్ ఇండియా విమానంలో 40 కేజీల లగేజీ తీసుకెళ్లవచ్చు

- యూఏఈ ప్రయాణికులకు అనుమతి

దుబయ్: యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)కు వెళ్లే ప్రయాణికులకు ఎకో ఇన్ లగేజీ పరిమితిని 40 కేజీలకు ఎయిర్ ఇండియా విమానయాన సంస్థ పెంచింది. మంగళవారం నుంచే దీనిని అమలులోకి తీసుకొచ్చింది. ఇంతవరకు ఒక్కో వ్యక్తికి 30 కేజీలకు మాత్రమే అనుమతి ఉండేది. హ్యాండ్ లగేజీకి అనుమతించే ఏడు కేజీల పరిమితి యథాతథంగా కొనసాగుతుంది.

మూగజీవాలకు పెద్ద కష్టం!

- 90% నీట మునిగిన కాజీరంగా జాతీయ ఉద్యానవనం
- అసోంలో కొనసాగుతున్న వరద బీభత్సం

కాజీరంగా: అసోంలో వరద బీభత్సం కొనసాగుతోంది. గోలాఘాట్, నగోన్ జిల్లాల్లో విస్తరించిన యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రాంతమైన కాజీరంగా జాతీయ ఉద్యానవనం 90 % మేర నీట మునిగింది. అసోం ఆటవీ, పర్యావరణ మంత్రిత్వశాఖ తెలిపింది. 199 వేట నిరోధక కేంద్రాలుగాను 155 కేంద్రాలను వరద నీరు తాకింది. ప్రస్తుత భద్రత సిబ్బంది వరవలపై తిరుగుతూ విధులు నిర్వర్తిస్తున్నారని అధికారులు తెలిపారు. ఒంటికొమ్ము ఖడ్గమృగాలకు కాజీరంగా జాతీయ ఉద్యానవనం పెట్టింది పేరు. పులులు, ఏనుగులు, కోతులు, కస్తూరి మృగాలు, ఎలుగుబంట్లు కూడా ఇక్కడ కనిపిస్తాయి. ప్రస్తుతం ఆవాస్తీ వరద గుప్పిట చిక్కుకున్నాయి. కొన్ని జంతువులు ఉద్యానవనంలోనే ఎత్తైన ప్రాంతాలకు చేరుకోగా, మరికొన్ని జంతువులు 'కాజీరంగా జాతీయ రహదారిని దాటి కార్బీ ఆంగ్లాంగ్ జిల్లాలోని కొండల్లోకి వెళ్లినట్లు అధికారులు తెలిపారు. ఈ క్రమంలో వాహనాలు ఢీకొని సింఘరో ఒకటి, మచ్చల జింకలు ఐదు మరణించాయని చెప్పారు. మూగజీవులను కాపాడేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపినట్లు తెలిపారు.

కాజీరంగా జాతీయ ఉద్యానవనంలో వరదనీరు చుట్టుముట్టడంతో ఎత్తైన ప్రాంతానికి చేరుకుంటున్న ఖడ్గమృగాలు

సెన్సెక్స్	నిఫ్టీ
▲ 234	▲ 74
39131	11663
డోజోన్స్	**నాస్‌డాక్**
▼ 21	▼ 41
27338	8217

అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం మధ్యాహ్నం 1.00కు (భారత కాలమానం ప్రకారం రాత్రి 11.30 గంటలకు).

రూపాయి	ముడిచమురు
▼ 68.71	▼ 64.01
17 పైసలు	(బ్రెంట్ ధర డాలర్లలో)
(ఒక అమెరికా డాలరుకు)	

ఘనం (+)

నిఫ్టీ	16వ	మార్పు%
YES BANK	103.85	11.43
TATA MOTORS	170.00	5.62
SUN PHARMA	433.30	2.45
NTPC	130.95	2.34
TITAN COMPANY	1114.75	2.33
BAJAJ FINSERV	7881.70	2.17
ADANI PORT	417.75	2.11

గ్రహణం (-)

నిఫ్టీ	16వ	మార్పు%
TCS	2106.00	-1.85
M & M	622.90	-1.42
BRITANNIA	2747.15	-0.95
UPL	641.90	-0.85
HCL TECH	1019.65	-0.76
HINDALCO	199.10	-0.52
KOTAK MAHI BANK	1501.45	-0.44

విదేశీ మారకపు రేట్లు

(డాలర్ కు) (రూ.లలో)

కరెన్సీ	కొనుగోలు	అమ్మకం			
అమెరికా డాలరు	62.41	72.36	ఐరోయిన్ డీనార్	168.91	193.26
పౌండ్ స్టెర్లింగ్	78.11	90.58	బహ్రైన్ దీనార్	186.47	231.82
యూరో	70.28	81.50	ఒమన్ రియాల్	165.28	189.33
జపనీస్ యెన్/100	57.79	67.03	కువైట్ రియాల్	16.60	19.67
ఆస్ట్రేలియా డాలరు	43.92	50.81	యూఏఈ దిర్హమ్	16.99	19.86
సింగపూర్ డాలరు	46.02	54.52	మలేషియా రింగిట్	14.88	18.29
థాయ్ బాత్/100	202.09	241.62	సైనిస్ ఫ్రాంక్	7.05	11.45

మంగళవారం నిఫ్టీ కదలికలు



16న ఫారంగేటు అమ్మకం ధరలు (నెక్)

(100కు రూపాయలలో)

కోడి గుడ్లు				
	హైదరాబాద్	375	పరంగల్	378
	చిల్లరగా(ఒక గుడ్డు)	4.35	విశాఖపట్నం	400
	బెంగళూరు	395	చెన్నై	415
	17వ తేదీకి...		చిత్తూరు	408
	విజయవాడ/గోదావరి	375	నమక్కల్	405

నీదీ.. నాదీ ఒకే కథ

సాధారణంగా ప్రైవేటు రంగ బ్యాంకులు రాణిస్తుంటాయి. ప్రభుత్వ రంగ బ్యాంకులు కాస్త వెనకబడి ఉంటాయి.

కానీ.. ఓ ప్రైవేటు రంగ బ్యాంకు గత మూడు నెలల్లో మూడింట రెండొంతుల మార్కెట్ విలువను పోగొట్టుకుంది.

అదే సమయంలో ఒకప్పుడు పేరు ధర విషయంలో ప్రైవేటు రంగ బ్యాంకులకు దీటుగా పరుగులు తీసిన ఒక ప్రభుత్వ రంగ బ్యాంకు సైతం డీలా పడింది.

వేర్వేరు కారణాలతో చతికిలపడుతున్న ఈ బ్యాంకుల మధ్య ఒక పోలిక ఉంది. బ్యాంకు సూచీల్లో అధ్వాన పనితీరు కనబరుస్తున్నవాటిలో ఈ రెండూ ఉన్నాయి.

ఇందులో ఒకటి యెస్ బ్యాంకు కాగా..
మరొకటి జమ్ము అండ్ కశ్మీర్ బ్యాంక్.

గత కొద్ది నెలల్లో ఆటు యెస్ బ్యాంకులో.. ఇటు జమ్ము అండ్ కశ్మీర్ బ్యాంక్‌లో యాజమాన్య మార్పులు చోటు చేసుకున్నాయి. విచిత్రం ఏమింటంటే అవి బలవంతంగా చేపట్టినవే కావడం గమనార్హం. బలవంతపు యాజమాన్య మార్పు.. తదనంతరం వచ్చిన ఆస్తుల నాణ్యత అంశాలు యెస్ బ్యాంకుపై ప్రభావం చూపగా.. జమ్ము అండ్ కశ్మీర్ బ్యాంకును వేరే సమస్యలు ఎదురు నిలిచాయి.

భారత్‌లో ఏకైక రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యంలోని బ్యాంకు జమ్ము అండ్ కశ్మీర్ బ్యాంకే. కొన్ని ఆరోపణల నేపథ్యంలో యాజమాన్యాన్ని తొలగించారు. ఆ తర్వాత బ్యాంకు కార్యకలాపాల్లో రాష్ట్రప్రభుత్వ ప్రభావం పడడంలో ఒకప్పుడు షేరు విలువ పరంగా ప్రైవేటు బ్యాంకుగా పరిగణించిన మదుపరు దానిని ప్రభుత్వ రంగ బ్యాంకుగా ఇపుడు భావిస్తున్నారు. ఏపలే అండ్ ఎఫ్ఎస్, దేవాన్ హౌసింగ్ సంక్షోభం నేపథ్యంలో మదుపరు ఈ సంక్షోభానికి దూరంగా ఉన్న బ్యాంకు షేర్లపై దృష్టి సారిస్తున్నారు. ఈ మార్పు ఈ రెండు బ్యాంకులపైనా పడే అవకాశం లేకపోలేదు.

యెస్ బ్యాంకు

తక్షణం మూలధనం కావాల్సిందే..

ఉన్న సమస్యలకు తోడు గత నెలలో యెస్ బ్యాంకు రేటింగ్‌ను మూడీస్ తగ్గించింది. బలహీన ఎన్‌బీఎఫ్‌సీలకు, స్థిరాస్తి రంగానికి ఆ బ్యాంకు ఇచ్చిన రుణాలను ఉదహరిస్తూ.. 'రేటింగ్ తగ్గింపు కోసం సమీక్షస్తున్నట్లు' తెలిపింది. మార్కెట్ సెంటిమెంటును బలోపేతం చేసుకోవాలంటే తక్షణం మూలధనాన్ని పెంచుకోవాలని సూచించింది. యెస్ బ్యాంక్ డ్రిప్ మీద తిరిగి మదుపర్లకు విశ్వాసం కలగాలంటే ఆ పని చేయకతప్పదని విశ్లేషకులు కూడా అభిప్రాయపడుతున్నారు. ఇందుకు ఉదాహరణకు యాక్సిస్ బ్యాంకు తన షేర్ల పతనాన్ని మూలధన పెంపు ద్వారా ఎలా అడ్డుకుందో చెబుతున్నారు. తాజాగా మూలధనాన్ని సమీకరించడానికి పెట్టుబడిదారును వెతకడం పెద్ద కష్టమేమీ కాదన్నది వారి అభిప్రాయం. ఇప్పటికే చాలా వరకు ప్రొఫెషనల్ యెస్ బ్యాంకు షేరును 'విక్రయించవద్దు' అంటూ సలహాలిస్తున్నాయి. ఆదే సమయంలో 'లక్ష్యం' ధరను సైతం తగ్గిస్తున్నాయి. ఎవరెడే ఇండస్ట్రీస్‌లో 9.47 శాతం వాటాను; రిలయన్స్ పవర్‌లో 3.21 శాతం వాటాను తనవా షేర్లను స్వాధీనం చేసుకోవడం ద్వారా పొందిన సేవర్లంలో ఈ బ్యాంకు ఆస్తుల నాణ్యతపై ఆందోళనలు పెరిగాయనే చెప్పాలి. రాణాకపూర్‌కు మరోసారి అవకాశమివ్వడానికి ఆర్‌బీఐ తిరస్కరించడంతో ఆయన స్థానంలో బ్యాంకు అధినేతగా రవ్‌నీత్ గిల్ ఖుజాలపై ఇపుడు పెద్ద బాధ్యతే ఉంది. స్వల్పకాల వృద్ధిని తగ్గించి చెప్పినా భవిష్యత్ వృద్ధిని ఎలా కాపాడుకుంటారన్నది ఇపుడు ఆసక్తికరంగా మారింది. అంతర్జాతీయ అనుకున్నట్లుగా రిటైల్, చిన్న, మధ్య స్థాయి రుణ పోర్ట్‌ఫోలియోలను పెంచడం, కార్పొరేట్ లావాదేవీ బ్యాంకింగ్ వ్యాపారంపై దృష్టి సారించడం వంటి వాటిని కొనసాగించాలి.

మొత్తం మీద ఆర్థిక స్థిరత్వం విషయంలో మదుపర్లకు బ్యాంకుపై విశ్వాసం కలిగించేలా చేయాల్సినబాధ్యత గిలీదే.

ఇబ్బందుల్లో యెస్ బ్యాంక్, జమ్ము&కశ్మీర్ బ్యాంక్

జమ్ము & కశ్మీర్ బ్యాంక్

కొంత కాలం వేచిచూడాల్సిందే

ఆ రాష్ట్రంలో ఎన్నికలు పూర్తయ్యేంత వరకైనా మదుపర్లు జమ్ము అండ్ కశ్మీర్ బ్యాంక్‌పై దృష్టి సారించే విషయంలో ఆగాల్సి ఉంటుందని విశ్లేషకులు అంటున్నారు. నవంబరు 2018 నుంచీ రాష్ట్రపతి పాలనలో ఉన్న జమ్ము అండ్ కశ్మీర్ రాష్ట్రంలో మరో ఆరు నెలల పాటు రాష్ట్రపతి పాలన కొనసాగించనుంది. జూన్ 30 నాటికి ఆ రాష్ట్ర ప్రభుత్వానికి బ్యాంకులో 59.23 శాతం వాటా ఉంది. యాజమాన్య మార్పులు చేపట్టడంతో పాటు బ్యాంకు కార్యకలాపాల్లో జోక్యం చేసుకుంటుండం వల్ల మార్కెట్ సెంటిమెంటు సానుకూలంగా మారడానికి కొంత సమయం పట్టవచ్చని పేరు బయటకు వెల్లడించడానికి ఇష్టపడని ఓ బ్రోకరేజ్ సంస్థ అంటోంది. కేవలం ఒక నెల వ్యవధిలోనే అవినీతి, పక్షపాత ధోరణి ఆరోపణలపై ఆ బ్యాంకు సీఎండీ పర్వేజ్ అహ్మద్‌ను తొలగించారు. కార్పొరేట్ కుంభకోణంలో కొంత మంది ఉద్యోగులు పాలుపంచుకున్నట్లు కూడా ఉన్నట్లు ఒప్పుకోవడం ఇంకొక సేవర్వం. ఇక కొత్త యాజమాన్యం అంతక్రితం తలెన పెదవి విప్పకుండా ఉండడాన్ని మాని.. అందరు వాటాదార్లకు విశ్వాసం కలిగేలా చేయాలని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఆస్తుల నాణ్యత స్థిరంగా ఉంటుందని.. తాజా మార్పుల వల్ల వాటిపై ప్రభావం పడదని అందరికీ గట్టిగా చెప్పాల్సి ఉందన్నారు. ఆత్మరక్షణ పాలన ప్రమాణాలను పాటిస్తామని తాత్కాలిక అధినేతగా బాధ్యతలు చేపట్టిన ఆర్.కె. దిబ్బర్ అంటున్నప్పటికీ.. బ్యాంకు భవిష్యత్ అంతా రాష్ట్ర ప్రభుత్వం ఆ బ్యాంకుపై చూపే ప్రభావంపైనే ఆధారపడి ఉంది.

లాభాలు కొనసాగాయ్

సూచీలు రెండో రోజూ లాభాల బాటలో నడిచాయి. ప్రధానంగా ఇంధెక్స్ షేర్లలో వచ్చిన కొనుగోళ్ల మద్దతు మార్కెట్‌కు కలిసొచ్చింది. అధిక వెయిటేజీ ఉన్న రిలయన్స్ ఇండస్ట్రీస్‌తో పాటు యెస్ బ్యాంక్, టాటా మోటార్స్, ఎల్‌అండ్‌టీ, ఐసీసీఐ షేర్లు పెరగడంతో సెన్సెక్స్ 234 పాయింట్ల మేర లాభపడ్డాయి.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) మే నెలకు సంబంధించి సేవల ఎగుమతులు 15.5 శాతం మేర పెరిగాయని చేసిన ప్రకటన కూడా మదుపర్లను ఆకట్టుకుంది. అంతర్జాతీయ సూచీలకొస్తే ఆసియా మార్కెట్లు మిశ్రమంగా ముగిశాయి. బలోపా మార్కెట్లు సానుకూలంగా కదలాడాయి. డాలరుతో పోలిస్తే రూపాయి మారకపు విలువ 17 పైసలు నష్టపోయి 68.71 వద్ద ముగిసింది.

సెన్సెక్స్ ఉదయం 38,961.86 పాయింట్ల వద్ద సానుకూలంగా ప్రారంభమైంది. వెంటనే నష్టాల్లోకి జారుకున్న సూచీ 38,845.27 పాయింట్ల వద్ద కనిష్ఠ స్థాయిని తాకింది. తర్వాత వచ్చిన కొనుగోళ్ల మద్దతుతో ఒక దశలో 39,173.89 పాయింట్ల గరిష్ఠాన్ని కూడా నమోదు చేసింది. చివరకు 234.33 పాయింట్ల లాభంతో 39,131.04 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ 50 సైతం 74.25 పాయింట్ల లాభంతో 11,662.60 పాయింట్ల వద్ద ముగిసింది. ఇంట్రాడేలో ఈ సూచీ 11,670.05-11,573.95 పాయింట్ల మధ్య కదలాడింది.

సమీక్ష

- ఈక్విటీ డెరివేటివ్‌ల విభాగం నుంచి దేవన్ హౌసింగ్ ఫైనాన్స్ (డీహెచ్‌ఎఫ్‌ఎల్) షేరును సెప్టెంబరు 27 నుంచి తొలగిస్తున్నట్లు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) వెల్లడించింది. ప్రస్తుతం ఉన్న వ్యూహర్య, ఆస్తుల కాంట్రాక్టులన్నీ సెప్టెంబరు 26తో ముగుస్తాయని, ఆ తర్వాత కొత్త కాంట్రాక్టులు ఉండవని పేర్కొంది.

సెన్సెక్స్ 30 షేర్లలో 22 లాభాల్లో ముగిశాయి. యెస్ బ్యాంక్ అత్యధికంగా 11.48 శాతం లాభపడింది. టాటా మోటార్స్ 5.53%, సన్ ఫార్మా 2.57%, ఎన్‌టీపీసీ 2.46%, పవర్‌గ్రిడ్ 2.05%, టాటా స్టీల్ 1.77%, యాక్సిస్ బ్యాంక్ 1.61%, ఎల్‌అండ్‌టీ 1.48%, హెచ్‌యూఎల్ 1.47%, ఆర్ఐఎల్ 1.35%, ఏషియన్ పెయింట్స్ 1.34%, మారుతీ సుజుకీ 1.31%, ఎస్‌బీఐ 1.19%, బజాజ్ ఫైనాన్స్ 1.07%, ఓఎన్‌జీసీ 1.06%, ఇన్ఫోసిస్ 0.71%, బజాజ్ ఆటో 0.66% మేర లాభపడ్డాయి. టీసీఎస్ అత్యధికంగా 1.86 శాతం నష్టపోయింది. ఎంఅండ్‌ఎం 1.35%, హెచ్‌సీఎల్ టెక్ 0.71% మేర నష్టపోయాయి.

యెస్ బ్యాంక్ హల్‌చల్

కొన్ని ప్రైవేటు ఈక్విటీ సంస్థలు యెస్ బ్యాంక్‌లో పెట్టుబడులు పెట్టేందుకు (మూలధనం) ముందుకొచ్చాయన్న వార్తల నేపథ్యంలో యెస్ బ్యాంక్ షేరు మంగళవారం నాటి ట్రేడింగ్‌లో దూసుకెళ్లింది. బీఎస్‌ఈలో గత ముగింపు రూ.93.20తో పోలిస్తే 11.48 శాతం మేర లాభపడి, రూ.103.90 స్థాయి వద్ద స్థిరపడింది. ఒక దశలో 14 శాతం పెరిగి, 106.30 స్థాయిని కూడా తాకింది. 1.48 కోట్ల షేర్ల చేతులు మారాయి. ఎన్ఎస్ఈలో సైతం 11.42 శాతం లాభపడి రూ.103.85 వద్ద స్థిరపడింది. సుమారు 23 కోట్ల షేర్ల చేతులు మారాయి. కంపెనీ మార్కెట్ విలువ రూ.2,517.27 కోట్లు పెరిగి, రూ.24,098.27 కోట్లకు చేరింది.

నిఫ్టీ @ 12900

2020 మార్చికి చేరొచ్చు: నొమురా

దిల్లీ: వచ్చే ఏడాది మార్చి నాటికి నిఫ్టీ 12,900 పాయింట్లకు చేరొచ్చని జపాన్ బ్రోకరేజీ సంస్థ నొమురా అంచనా వేసింది. పెట్టుబడులు పుంజుకోవడం, తక్కువ బాండు రాబడులు ఇందుకు దన్నుగా నిలిచే అవకాశం ఉందని అభిప్రాయపడింది. '2020-21 ఆదాయ అంచనాల ప్రకారం మార్కెట్ విలువ 17 రెట్లుగా గణించాం. ఈ లెక్కన నిఫ్టీ 12,900 పాయింట్లకు చేరొచ్చు. ప్రస్తుత స్థాయితో పోలిస్తే 9 శాతం వృద్ధి నమోదు కావొచ్చు' అని నొమురా ఇండియా హెడ్ (ఈక్విటీ రీసెర్చ్- ఇండియా, గ్లోబల్ మార్కెట్స్) సహస్ జుఖర్జీ పేర్కొన్నారు. గత నెల రోజుల్లో నిఫ్టీ దాదాపు 2 శాతం నష్టపోయింది. ఏడాది కాలంలో ఆదాయ అంచనాల ప్రకారం మార్కెట్ 17- 18 రెట్లు మధ్య ట్రేడవ్వొచ్చని ముఖర్జీ అభిప్రాయపడ్డారు. బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు (ఎన్‌బీఎఫ్‌సీలు)కు నగదు లభ్యత పెంచడానికి ప్రభుత్వం, రిజర్వు బ్యాంక్ చేపట్టిన చర్యల వల్ల రుణ సంక్షోభ భయాలు తగ్గుతాయని అన్నారు. బలహీన వర్షపాతం, బ్యాంకుల రుణ సామర్థ్యం తగ్గడం మార్కెట్ ముఖ్యగా మారొచ్చని తెలిపారు.

బ్యాంకులు ఆకర్షణీయం: రంగాల వారీగా చూస్తే.. బ్యాంకులు, బీమా, మౌలిక, ఆరోగ్య సంరక్షణ షేర్లపై నొమురా సానుకూల వైఖరి కనబరుస్తోంది. ఆర్థిక షేర్లలో.. కొన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు ఆకర్షణీయంగా ఉన్నాయని ముఖర్జీ చెప్పారు. ప్రభుత్వం మౌలికంపై అధిక దృష్టి పెడుతుండటంతో మౌలిక, నిర్మాణ కంపెనీలు కూడా రాణించొచ్చని అన్నారు. ఆకర్షణీయమైన విలువతో ఔషధ షేర్లు పుంజుకోవచ్చని తెలిపారు. ఇక విలువలు అధికంగా ఉండటంతో వాహన, వినియోగ ఆధారిత కంపెనీలు నిరాశపరచొచ్చని ముఖర్జీ వెల్లడించారు.

మొండి బకాయిలు రూ.9.34 లక్షల కోట్లకు తగ్గాయ్

- 2018-19 ముగిసేనాటికి
- ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

దిల్లీ: గత ఆర్థిక సంవత్సరం (2018-19) ముగిసే నాటికి వాణిజ్య బ్యాంకుల మొత్తం మొండి బకాయిలు రూ.1.02 లక్షల కోట్లు తగ్గి రూ.9.34 లక్షల కోట్లకు చేరాయి. ప్రభుత్వం తీసుకున్న పలు చర్యలు ఫలితాన్ని ఇచ్చాయని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. పార్లమెంట్‌లో ఆమె లిఖితపూర్వక సమాధానంలో ఈ విషయాలను వెల్లడించారు. దివాలా పరిష్కార చట్టంతో రుణ సంస్కృతిలో వచ్చిన మార్పులు రుణదాత- రుణం తీసుకున్న వారి మధ్య బంధం మరిందని అన్నారు. రుణాలు ఎగవేసిన కంపెనీల స్వాధీనం, పరిష్కార ప్రక్రియలో ఉద్దేశపూర్వక ఎగవేతదార్లను పాల్గొనకుండా చేయడం, మార్కెట్ల నుంచి నిధుల సమీకరణ సత్వరితాన్ని ఇచ్చాయని వివరించారు. దీంతో 2018 మార్చికి రూ.10.36 లక్షల కోట్లుగా ఉన్న మొండి బకాయిలు.. 2019 మార్చికి రూ.9.34 లక్షల కోట్లకు చేరాయని తెలిపారు.

ఐసీఐసీఐ బ్యాంక్‌లో అధికం: 2018-19లో రూ.లక్ష లేదా అంత కంటే ఎక్కువ మొత్తంతో కూడిన మోసాలు ఆర్థికరంగ బ్యాంకు (374)లో నోటుచేసుకున్నాయి. తర్వాత స్థానాల్లో కోటక్ మహీంద్రా బ్యాంక్ (338), హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ (273), ఎస్‌బీఐ (273), యాక్సిస్ బ్యాంక్ (195), ఆమెరికన్ ఎక్స్‌ప్రెస్ బ్యాంకింగ్ కార్పొరేషన్ (190)లు ఉన్నాయి. మోసాల నివారణకు రూ.50 కోట్ల పైబడిన ఎన్‌పీఏ ఖాతాల పరిశీలన, క్రిమినల్ చర్యలు చేపట్టడం, కేంద్ర మోసాల రిజిస్ట్రీ ఏర్పాటు, లుకౌట్ సర్కులర్‌ల జారీ చేయమని కోరే అధికారం పీఎస్‌బీ అధివేతలకు ఇవ్వడం వంటి చర్యలు తీసుకున్నామని సీతారామన్ వివరించారు. గత నాలుగు ఆర్థిక సంవత్సరాల్లో వాణిజ్య బ్యాంకులు రికార్డు స్థాయిలో రూ.4.01 లక్షల కోట్ల రికవరీ చేశాయని అన్నారు. ఒక్క 2018-19లోనే రికవరీ చేసిన మొత్తం రూ.1,56,746 కోట్లుగా ఉంది. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో రూ.25 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ మొత్తాల్లో ఎగవేసిన వారి సంఖ్య 1938 మంది ఉన్నారని ఆర్థిక శాఖ సహాయ మంత్రి అనురాగ్ ఠాకుర్ అన్నారు. ఆర్‌బీఐ చట్టం ప్రకారం.. రుణాలు తీసుకున్న వారి జాబితాను బహిర్గతం చేయలేమని తెలిపారు.

ఆర్థిక ఫలితాలు

మెప్పించిన ఫెడరల్ బ్యాంక్

దిల్లీ: ప్రైవేటు రంగ ఫెడరల్ బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో రూ.384.21 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. అంతక్రితం ఆర్థిక సంవత్సరం ఇదే సమయంలో బ్యాంకు ఆర్జించిన నికర లాభం రూ.262.71 కోట్లతో పోలిస్తే, ఇది 46 శాతం ఎక్కువ. మొండి బకాయిలు తగ్గడం వల్లే ఇది సాధ్యమైందని బ్యాంకు పేర్కొంది. మొత్తం ఆదాయం రూ.2,938.24 కోట్ల నుంచి రూ.3,620.82 కోట్లకు పెరిగింది. అందులో వడ్డీ ఆదాయం రూ.2,667.38 కోట్ల నుంచి రూ.3,229.30 కోట్లకు చేరింది. ఆస్తుల నాణ్యతకొస్తే స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏలు) 3 శాతం నుంచి స్వల్పంగా తగ్గి 2.99 శాతానికి పరిమితమయ్యాయి. నికర ఎన్‌పీఏలు 1.72 శాతం నుంచి 1.49 శాతానికి తగ్గాయి. మొండి బకాయిలకు కేటాయింపులు రూ.199.15 కోట్ల నుంచి 192.04 కోట్లకు తగ్గాయి.

బీఎస్‌ఈలో షేరు 0.70% లాభంతో రూ.107.35 వద్ద ముగిసింది.

డీసీబీ బ్యాంక్ లాభం రూ.81 కోట్లు

దిల్లీ: జూన్‌తో ముగిసిన మొదటి త్రైమాసికంలో డీసీబీ బ్యాంక్ రూ.81 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో బ్యాంక్ ఆర్జించిన రూ.70 కోట్లతో పోలిస్తే ఇది 17 శాతం అధికం. ఇక మొత్తం ఆదాయం రూ.356 కోట్ల నుంచి 10 శాతం వృద్ధితో రూ.392 కోట్లకు చేరింది. నికర వడ్డీ ఆదాయం రూ.273 కోట్ల నుంచి రూ.305 కోట్లకు, వడ్డీయేతర ఆదాయం రూ.83 కోట్ల నుంచి రూ.87 కోట్లకు పెరిగింది. మొత్తం ఆస్తుల్లో స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏలు) 1.86 శాతం నుంచి 1.96 శాతానికి చేరాయి. నికర ఎన్‌పీఏలు 0.72 శాతం నుంచి 0.81 శాతానికి పెరిగాయి.

బీఎస్‌ఈలో షేరు 1.27% లాభంతో రూ.238.80 వద్ద ముగిసింది.

నిరాశపరచిన నెట్‌వర్క్ 18

దిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో నెట్‌వర్క్18 మీడియా అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్ రూ.127.66 కోట్ల నికర నష్టాన్ని ప్రకటించింది. అంతక్రితం ఆర్థిక సంవత్సరం ఇదే సమయంలో కంపెనీ రూ.112.29 కోట్ల నికర నష్టాన్ని నమోదు చేసింది. కార్యకలాపాల ఆదాయం రూ.1,124.24 కోట్ల నుంచి 10.75 శాతం పెరిగి, రూ.1,245.12 కోట్లకు పెరిగింది. మొత్తం వ్యయాలు రూ.1,180.82 కోట్ల నుంచి 10.75 శాతం పెరిగి, రూ.1,307.87 కోట్లకు చేరాయి.

బీఎస్‌ఈలో షేరు 1.79% లాభంతో రూ.25.65 వద్ద ముగిసింది.

టీవీ18 బ్రాడ్‌కాస్ట్ ఆకర్షణీయం

దిల్లీ: టీవీ18 బ్రాడ్‌కాస్ట్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో రూ.23.17 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. అంతక్రితం ఆర్థిక సంవత్సరం ఇదే సమయంలో సంస్థ రూ.6.82 కోట్ల నికర నష్టాన్ని నమోదు చేసింది. కార్యకలాపాల ఆదాయం రూ.1,088.19 కోట్ల నుంచి 10.04 శాతం పెరిగి, 1,197.51 కోట్లకు పెరిగింది. మొత్తం వ్యయాలు రూ.1,099.90 కోట్ల నుంచి 9.06 శాతం పెరిగి, రూ.1,199.66 కోట్లకు చేరాయి.

బీఎస్‌ఈలో షేరు 1.28% నష్టంతో రూ.23.20 వద్ద ముగిసింది.

రాణించిన హెచ్‌డీఎఫ్‌సీ ఏఎంసీ

దిల్లీ: హెచ్‌డీఎఫ్‌సీ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో రూ.291.7 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. అంతక్రితం ఆర్థిక సంవత్సరం ఇదే సమయంలో సంస్థ నమోదు చేసిన నికర లాభం రూ.205.26 కోట్లతో పోలిస్తే ఇది 42 శాతం ఎక్కువ. మొత్తం ఆదాయం రూ.501.19 కోట్ల నుంచి రూ.552.75 కోట్లకు చేరింది. సంస్థ నిర్వహణలోని ఆస్తుల (ఏయూఎం) విలువ 18 శాతం పెరిగి, రూ.356,700 కోట్లకు చేరింది.

బీఎస్‌ఈలో షేరు 3.08% లాభంతో రూ.1994.30 వద్ద ముగిసింది.

టాటా.. పేరు కాదు బ్రాండ్

- అత్యంత విలువైన 100 బ్రాండ్లలో అగ్రాసనం
- టాప్-3లో ఎల్ఐసీ, ఇన్ఫోసిస్‌లు
- బ్రాండ్ ఫైనాన్స్ జాబితా

ముంబయి

భారత్‌లో అత్యంత విలువైన 100 బ్రాండ్ల జాబితాలో వరుసగా రెండో ఏడాది టాటా గ్రూప్ తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది. 19.6 బిలియన్ డాలర్ల(దాదాపు రూ.1,37,200 కోట్లు) విలువతో ముంబయి వరుసలో నిలబడింది. మరో వైపు ఆనిల్ ధీరూభాయ్ అంబానీ గ్రూప్ మాత్రం 65 శాతం క్షీణతతో 559 మిలియన్ డాలర్ల వద్ద నిలిచి జాబితాలో 28 స్థానాలు కోల్పోయి 56వ స్థానానికి పరిమితమైంది. ఇంగ్లండ్‌కు చెందిన బ్రాండ్ ఫైనాన్స్ విడుదల చేసిన జాబితా ఈ విషయాలను వెల్లడించింది. ఇతర ముఖ్యాంశాలు..

✦ 2018లో టాటా గ్రూప్ బ్రాండ్ విలువ 14.23 బి. డాలర్లుగా ఉంది. అంటే ఈ ఏడాది 37 శాతం మేర పెరిగిందన్నమాట. దేశంలోనే అత్యంత విలువైన బ్రాండ్‌గానే కాకుండా.. ఆగ్రగామి-25 బ్రాండ్లలో అత్యంత వేగవంతమైన వృద్ధిని నమోదు చేసింది. వాహన, ఐటీ, ఉక్కు, రసాయనాల వంటి పలు రంగాల్లో ఈ బ్రాండ్ విస్తరించి ఉంది.

✦ ఎల్ఐసీ నాలుగు స్థానాలను మెరుగుపరుచుకుంది. 22.8 శాతం వృద్ధితో బ్రాండ్ విలువను 7.32 బిలియన్ డాలర్లకు చేర్చుకుని జాబితాలో రెండో స్థానాన్ని సంపాదించింది.

✦ ఇన్ఫోసిస్ బ్రాండ్ విలువ 7.7 శాతం వృద్ధితో 6.5 బి. డాలర్లకు చేరడంతో జాబితాలో మూడో స్థానానికి చేరుకుంది.

✦ ఎస్‌బీఐ 34.4% వృద్ధితో 5.97 బి. డాలర్లకు; మహీంద్రా గ్రూప్ 35.5% వృద్ధితో 5.24 బి. డాలర్లకు; హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 19% వృద్ధితో 4.84 బి.డాలర్లకు చేరి జాబితాలో వరుసగా నాలుగు, అయిదు, ఆరు స్థానాల్లో నిలిచాయి.

✦ బ్రాండ్ విలువలో ఏకంగా 28.1 శాతాన్ని కోల్పోయినా కూడా టాప్-10లో నిలబడ్డ ఏకైక కంపెనీ భారతీ ఎయిర్‌టెల్. 4.79 బి. డాలర్ల విలువతో ఏడో స్థానాన్ని దక్కించుకుంది. ఇక హెచ్‌సీఎల్(4.64 బి.డాలర్లు), రిలయన్స్(4.54 బి. డాలర్లు), విప్రో(4 బి. డాలర్లు)లు ఆ తర్వాతి ర్యాంకులకు చేరాయి.

విప్రో అంటే ప్రేమ్‌జీ.. ప్రేమ్‌జీ అంటేనే విప్రో అనేంతలా తన బాధ్యతలను నిర్వర్తించారాయన. అయిదు దశాబ్దాల పాటు కంపెనీ అభివృద్ధికి పాటుపడ్డ ప్రేమ్‌జీ జులై 31న చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ బాధ్యతల నుంచి వైదొలగనున్నారు. ఆయన స్థానంలో కంపెనీ ప్రధాన వ్యూహ అధికారి (సీఎస్‌ఓ), బోర్డు సభ్యుడు, ప్రేమ్‌జీ కుమారుడు రిషద్ ప్రేమ్‌జీ ఆ పగ్గాలను చేపట్టనున్నారు. ఇక సీతకోటగా ఉన్న అజీమ్ ప్రేమ్‌జీ వాలా జులై 31, 2019 నుంచి ఎండీగానూ వ్యవహరిస్తారు. రెండు దశాబ్దాలుగా సేవలందిస్తున్న నారాయణ్ వాఘుల్, అశోక్ గంగూలీలు జులై 31న విప్రో బోర్డు నుంచి వైదొలగుతారు. అదే సమయంలో నాన్ ఎగ్జిక్యూటివ్ స్వతంత్ర డైరెక్టర్‌గా ఎస్‌బీఐ మాజీ ఛైర్‌పర్సన్ అరుంధతీ భట్టాచార్య చేరతారు. పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో విప్రో సీఎండీతో హోదాలో వాటాదార్లకు చివరి లేఖ రాశారు ప్రేమ్‌జీ. అందులో ఆయన ఏమన్నారో కుప్తంగా..

నా సమయం, శక్తి ఇక సేవకే

- దాతృత్వ కార్యకలాపాలకు ప్రాధాన్యం
- విప్రోను రిషద్ మరింత అభివృద్ధి చేయాలి
- వాటాదార్లకు ప్రేమ్‌జీ వీడ్కోలు లేఖ



ప్రియమైన వాటాదారులారా..

మన వాటాదార్లకు సేవలందించడం మొదలుపెట్టి ఈ ఏడాదితో 75 ఏళ్లవుతోంది. విజయవంతమైన, నైతిక, సామాజిక బాధ్యత గల కంపెనీగా ఎదిగిన విప్రోకు ఇది ఒక మైలురాయంటాడిది. ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకుంటే.. ఒక చిన్న కూరగాయల, నూనెల కంపెనీగా ప్రారంభమైన ఈ సంస్థ ఇపుడు దిగ్గజ ఐటీ కంపెనీగా ఎదిగింది. ఎప్పటికప్పుడు కొత్త అవకాశాలను సృష్టించుకోవడం వల్లే ఇది సాధ్యమైంది. విప్రో ఉద్యోగుల కష్టం, కృషి, విలువలే ఇందుకు కారణం. భవిష్యత్‌కు బాటవేసుకుంటూ పెంచే డిజిటల్, క్లౌడ్, ఇంజినీరింగ్ సర్వీసెస్, సైబర్ భద్రత వంటి 4 అంశాలపై ఈ ఏడాది మనం దృష్టి సారించాలి. వీటిపై భారీ పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించాం.

గత అయిదేళ్లలోనే అత్యుత్తమంగా మార్చి 31, 2019తో ముగిసిన ఏడాదికి మన షేరు వారీ ఆర్జన(ఈపీఎస్) 18.6 శాతానికి పెరిగింది. వాటాదార్ల విలువను పెంచడానికి మేం ఎల్లవేళలా కట్టుబడే ఉంటాం. వాటాదార్లకు దీర్ఘకాలంలో విలువను అందించడంతో పాటు, భవిష్యత్ వృద్ధికి అవసరమయ్యే పెట్టుబడులను సమీకరించుకోవడానికి మూలధన కేటాయింపు ప్రణాళికను సిద్ధంచేస్తున్నాం. ఇందులో భాగంగానే బోనస్, డివిడెండు షేర్లను ఇస్తున్నాం. ఇప్పటికే రూ.10,500 కోట్ల బైబ్యాక్‌నూ ప్రకటించాం. దీనిని వచ్చే ఆగస్టుకల్లా పూర్తి చేస్తాం.

1,70,000కు పైగా ఉద్యోగులున్న ఈ కంపెనీని వృద్ధి బాటలో నడవడం మా బాధ్యత. డిజిటల్, ఏఐ వంటి విప్లవాత్మక సాంకేతికతలను అందిపుచ్చుకోవడం, నేర్చుకోవడం ఉద్యోగులకు కీలకం. ఉద్యోగుల నైపుణ్యాలను పెంచడానికి పెట్టుబడులు కూడా పెట్టాం. మూడు స్థాయిల్లో శిక్షణను కూడా ఇస్తున్నాం. స్థానికులకు ఉద్యోగావిష్కరం ద్వారా అంతర్జాతీయ స్థాయిలోనూ నైపుణ్యం గల సిబ్బందిని సృష్టించుకున్నాం. గత కొన్నేళ్లుగా అమెరికా, ఆస్ట్రేలియా, బ్రిటన్, కెనడా, సింగపూర్, ఆఫ్రికా, మధ్య ప్రాచ్యాలలో విజయవంతంగా స్థానికులకు పెద్ద పీట వేశాం.

వాతావరణ మార్పులపైనా కంపెనీకి స్పృహ ఉంది. అందుకే పునరుత్పాదక ఇంధనాన్ని ఉపయోగించడాన్ని పెంచాం. మొత్తం వినియోగంలో దీని వాటా 40 శాతానికి చేరింది. అలాగే మొత్తం ఇటీ వినియోగంలో రీసైకిల్డ్ నీటి వినియోగం 42 శాతంగా ఉంది. గత రెండు దశాబ్దాలుగా బిద్యక్తే మా ప్రధమ ప్రాధాన్యాన్ని ఇస్తున్నాం. ఇప్పటిదాకా పాఠశాల విద్యలో 166 సంస్థలతో మేం భాగస్వామ్యం కుదుర్చుకున్నాం. నీటి, జీవ వైవిధ్యంపై దృష్టి సారించేందుకు పర్యాటు చేసిన విప్రో ఎర్తియన్ ద్వారా గత తొమ్మిదేళ్లలో 8600 పాఠశాలల్లో సేవలందించాం. అంతర్జాతీమే నేను ప్రకటించినట్లు మా వ్యక్తిగత ఆస్తులను అజీమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్ కార్యకలాపాలకు వినియోగిస్తాం.

జులై 31, 2019 నుంచి రిషద్ ప్రేమ్‌జీ విప్రో ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపడతారని చెప్పడానికే సంతోషిస్తున్నాను. ఇప్పటికే చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్, బోర్డు సభ్యుడిగా ఉన్న రిషద్ కొత్త బాధ్యతలను సరికొత్త పంథాలో నిర్వహించి విప్రోను ఉన్నత శిఖరాలకు తీసుకెళతారని ఆశిస్తున్నా. విప్రోకు వెన్నెముకగా ఉన్న విలువలకు కట్టుబడి ఉంటారని విశ్వసిస్తున్నా. కంపెనీ బోర్డులో నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, వ్యవస్థాపక ఛైర్మన్‌గా కొనసాగుతా. నా సమయం, శక్తిలో ఎక్కువ భాగాన్ని ఫౌండేషన్‌పై వెచ్చిస్తా. 1966 నుంచి ఇప్పటిదాకా విప్రోకు నాయకత్వం వహించడం గొప్ప గౌరవంగా భావిస్తాను. విప్రో ఇప్పటి కంటే భవిష్యత్‌లో మరింతగా రాణిస్తుందని నాకు విశ్వాసం ఉంది.

- అజీమ్ ప్రేమ్‌జీ

ఈనాడు బిజినెస్

ఆయిల్ ఇండియాకు 12 వేదాంతాకు 10

- ఓఎన్‌జీసీకి 8 చమురు బ్లాకులు • సంతకాలు చేసిన కంపెనీలు

దిల్లీ: ప్రభుత్వ రంగ సంస్థలైన ఓఎన్‌జీసీ, ఆయిల్ ఇండియాలతో పాటు ప్రైవేటు రంగ సంస్థ వేదాంతకు దాదాపు వేలంలో ఉంచిన అన్ని చమురు క్షేత్రాలు దక్కాయి. దేశీయంగా ఉత్పత్తిని పెంచాలన్న ప్రభుత్వ ఉద్దేశంలో భాగంగా నిర్వహించిన 'ఓపెన్ ఏకరేజ్ లైసెన్సింగ్ పాలసీ(ఓఏఎల్‌పీ) రెండు, మూడో దశల వేలంలో గెలిచిన కంపెనీలు మంగళవారమిక్కడ జరిగిన ఒక కార్యక్రమంలో తవ్వకం, ఉత్పత్తి కాంట్రాక్టులపై సంతకాలు చేశాయి. ఈ సందర్భంగా చమురు మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ 'చమురు, గ్యాస్ ఉత్పత్తిని పెంచడమే మోదీ 2.0 ప్రభుత్వ ప్రాధాన్యమని చెప్పారన్నారు.

- మొత్తం 32 చమురు, గ్యాస్ తవ్వక బ్లాకులకు వేలం నిర్వహించగా.. ఆయిల్ ఇండియాకు 12 క్షేత్రాలు దక్కాయి. ఓఏఎల్‌పీ రెండో దశ ఆలస్యం కావడంతో మూడో దశతో కలిపి నిర్వహించారు.
- వేదాంతకు 10, ఓఎన్‌జీసీకి 8 చొప్పున బ్లాకులు దక్కాయి.
- రిలయన్స్ ఇండస్ట్రీస్, బీపీలు కలిసి వేసిన ఒకే ఒక్క బిడ్‌లో గెలిచారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్(ఐఓసీ) కూడా ఒక బ్లాకును దక్కించుకుంది.
- విడివిడిగా చెప్పాలంటే.. ఓఏఎల్‌పీ రెండో దశలో మొత్తం 14 బ్లాకులకు వేలం నిర్వహించగా.. ఆయిల్ ఇండియాకు 6, వేదాంతకు 5, ఓఎన్‌జీసీ, రిలయన్స్-బీపీ, ఐఓసీలకు ఒక్కో బ్లాకు చొప్పున దక్కాయి. మూడో దశలో మొత్తం 18 బ్లాకులకు గాను ఓఎన్‌జీసీకి 7, ఆయిల్ ఇండియాకు 6, మిగతా అయిదు వేదాంతకు వచ్చాయి.

మైండ్‌ట్రీ ప్రత్యేక డివిడెండ్ రూ.20

ఎల్ అండ్ టీ సహా వాటాదార్ల ఆమోదం

దిల్లీ: మైండ్‌ట్రీ వాటాదార్లకు, 2018-19 ఆర్థిక సంవత్సరానికి ప్రతి షేరుకు రూ.20 చొప్పున ప్రత్యేక డివిడెండ్ చెల్లించనున్నారు. దీంతో పాటు మధ్యంతర డివిడెండ్‌గా రూ.9 చొప్పున, తుది డివిడెండ్‌గా రూ.4 చొప్పున ఇవ్వాలని నిర్ణయించారు. ఇక్కడ జరిగిన సర్వసభ్య సమావేశంలో మైండ్‌ట్రీ కొత్త ప్రమోటర్ ఎల్ అండ్ టీ సహా వాటాదార్లంతా ఈ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. ఇందుకు సంస్థ రూ.320 కోట్ల వరకు చెల్లించాల్సి వస్తుంది. సంస్థ 20వ వార్షికోత్సవంతో పాటు తొలిసారిగా వార్షిక దాయం టిలియన్ డాలర్ల (సుమారు రూ. 7,000 కోట్లు) దాటిన సందర్భంగా, వాటాదారుల ప్రత్యేక డివిడెండ్ ఇవ్వాలని మైండ్‌ట్రీ గత ప్రమోటర్లు ప్రతిపాదించిన సంగతి విదితమే. 2019 జూన్ నాటికి సంస్థలో ఎల్ అండ్ టీ వాటా 60.06 శాతానికి చేరగా, వ్యవస్థాపకులకు 13.3 శాతం మాత్రమే ఉంది.

మరింత అభివృద్ధి చేస్తాం: మైండ్‌ట్రీని మరింత అభివృద్ధి చేస్తామని ఎల్ అండ్ టీ ముఖ్య కార్యనిర్వహణాధికారి, మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.ఎన్.సుబ్రహ్మణ్యన్ వాటాదార్లకు భరోసా కల్పించారు. తమ గ్రూప్‌లోని ఎల్ అండ్ టీ ఇన్ఫోటెక్, ఎల్ అండ్ టీ టెక్నాలజీ సర్వీసెస్, ఎల్ అండ్ టీ ఎన్‌ఎక్స్‌టీకి దూరంగానే ఉంటుందని స్పష్టం చేశారు. మైండ్‌ట్రీ వ్యవస్థాపకులు కంపెనీని ఉన్నతంగా తీర్చిదిద్దారని ప్రశంసించారు.

స్కోడా ర్యాపిడ్ పరిమిత ఎడిషన్

ధర రూ.9.99 లక్షలు

దిల్లీ: చెక్ రిపబ్లిక్ కార్ల తయారీ సంస్థ స్కోడా ఆటో మధ్య శ్రేణి సెడాన్ మోడల్ ర్యాపిడ్‌లో పరిమిత కాల ఎడిషన్‌ను భారత విపణిలోకి ప్రవేశపెట్టింది. పరిచయ ఆఫర్‌లో భాగంగా ధరను రూ.6.99 లక్షలు (ఎక్స్- షోరూమ్ దిల్లీ)గా నిర్ణయించారు. 1.6 లీటర్ పెట్రోల్ ఇంజిన్ కలిగిన పరిమిత ఎడిషన్‌లో డ్యూయల్ ఎయిర్‌బ్యాగ్‌లు, యాంటీ లాక్ బ్రేకింగ్ వ్యవస్థ (ఏబీఎస్) వంటి ఆధునాతన భద్రతా ఫీచర్లను అందిస్తున్నట్లు స్కోడా ఆటో ఇండియా తెలిపింది. రేర్ పార్కింగ్ సెన్సార్లు, యాంబీ గ్రేర్ ఇంటీరియర్ రేర్ వ్యూ మిర్రర్, రేర్ వైప్ స్ట్రీన్ డీఫాగర్, ఫ్రైట్ ఆర్టస్టబుల్ ప్రీమాయింట్ సీట్ బెల్ట్‌లు, రఫ్ రోడ్ ప్యాకేజీ, ఇంజిన్ ఇమ్మొబిలైజర్ వంటి ఫీచర్లు ఇందులో ఉన్నాయని వెల్లడించింది.

సుజుకీ కొత్త యాక్సెస్ 125

ధర రూ.61,788

దిల్లీ: సుజుకీ మోటార్‌సైకిల్ ఇండియా (ఎస్ఎంఐపీఎల్) స్కూటర్ మోడల్ యాక్సెస్ 125లో సవరించిన వెర్షన్‌ను విపణిలోకి ప్రవేశపెట్టింది. దీని ధర రూ.61,788 (ఎక్స్- షోరూమ్ దిల్లీ)గా నిర్ణయించారు. కొత్త వెర్షన్‌లో ఫ్రంట్ ఆలాయ్ చక్రాలు, లేత గోధుమ రంగు లెదర్ సీటు, గ్రాఫ్ మిల్టర్స్ వంటి ప్రత్యేక ఫీచర్లను జోడించామని కంపెనీ తెలిపింది. ప్రయాణం సమయంలో మొబైల్ ఫోన్లను ఛార్జింగ్ చేసుకునే విధంగా డీసీ సాకెట్‌ను అమర్చారు. 'భారత్‌లో సుజుకీ బిజయానికి యాక్సెస్ 125 చాలా కీలక పాత్ర పోషించింది. దీంతో నియోగదారులకు మరింత నచ్చే విధంగా కొన్ని మార్పులు చేసి నవీకరించిన మోడల్‌ను తీసుకొచ్చాం' అని ఎస్ఎంఐపీఎల్ వైస్ ప్రెసిడెంట్ దేవాశిష్ చంద సేర్కొన్నారు. 124 సీసీ, 4 స్ట్రోక్ సింగిల్ సిలిండర్ ఇంజిన్ కలిగిన కొత్త యాక్సెస్ 125 మంచి మైలేజీ, పనితీరు అందిస్తుందని వెల్లడించారు.

విస్తరణ దిశగా క్రెడ్‌రైట్

ఈనాడు, హైదరాబాద్: రిటైలింగ్ వినియోగదారులకు రుణాలను అందించే అంకుర సంస్థ క్రెడ్‌రైట్ తెలంగాణ రాష్ట్రంలో వరంగల్, కరీంనగర్‌లలో తన శాఖలను ప్రారంభించింది. త్వరలోనే ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు, నెల్లూరులలో సంస్థ శాఖలను ప్రారంభించబోతున్నట్లు తెలిపింది. ఇప్పటి వరకూ హైదరాబాద్‌లో సేవలను అందిస్తున్న క్రెడ్‌రైట్ రాబోయే ఏడాదిలోగా 200 మందికి పైగా వినియోగదారులను చేరుకోవాలని లక్ష్యంగా విధించుకుంది. ప్రస్తుతం నెలకు రూ.20 కోట్ల రుణాలను అందిస్తున్నామని, 2020 నాటికి ఈ మొత్తం రూ.50 కోట్లకు చేర్చాలనే లక్ష్యంతో ఉన్నట్లు సంస్థ సహ వ్యవస్థాపకుడు, సీఈఒ నీరజ్ బన్సాల్ తెలిపారు. 2019-20లో టెక్నాలజీపై పెట్టుబడి పెట్టేందుకు కృషి చేస్తున్నామని, దీని ద్వారా సంస్థ 25-50శాతం వరకూ వృద్ధి సాధించేందుకు ప్రణాళికలను రచిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకూ రూ.10.5కోట్ల పెట్టుబడులను సమీకరించినట్లు వెల్లడించారు. రుణాల సమస్య ఎదుర్కొనే ఎంఎస్ఎంఈలను తాము లక్ష్యంగా చేసుకున్నట్లు పేర్కొన్నారు.

అల్ట్రాటెక్, విక్టరీ సంస్థలకు తొలిసారి బీఐఎస్ లైసెన్సులు

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: దేశంలోనే తొలిసారి రెండు పరిశ్రమలకు చెందిన ఉత్పత్తులకు లైసెన్స్‌లు మంజూరు చేసినట్లు భారతీయ ప్రమాణాల మండలి (బీఐఎస్), హైదరాబాద్ శాఖ కార్యాలయం మంగళవారం ప్రకటించింది. సిమెంట్ తయారీలో ఉపయోగించే గ్రౌండ్ గ్రాన్యులేటెడ్ ఫ్లాస్ట్ ఫర్నెస్ స్లాగ్ అనే ఉత్పాదన తయారీ చేసినందుకుగాను తాడిపత్రిలోని అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్‌కు, భారతీయ ప్రమాణాల్లోని ఐఎస్ 13489: 2000కు అనుగుణంగా ఉత్పత్తిని తయారుచేసిన హైదరాబాద్ కంపెనీ విక్టరీ మాట్రిసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు ఈ లైసెన్సులు ఇచ్చినట్లు బీఐఎస్ వెల్లడించింది. గ్రౌండ్ గ్రాన్యులేటెడ్ ఫ్లాస్ట్ ఫర్నెస్ స్లాగ్‌ను సిమెంట్, మార్టర్, ఇంకా కాంక్రీట్‌లలో ఉపయోగిస్తారు. పరిణామంగా కాంక్రీట్ సంపీడన సంబంధిత శక్తి (కంప్రెసివ్ స్ట్రెంత్) పెరుగుతుంది. అంతేకాకుండా సిమెంట్‌ను తక్కువ మోతాదులో వాడితే సరిపోతుంది. కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలు 40 శాతం వరకు తగ్గుతాయి. సున్నపురాయి, శిలాజ జనిత ఇంధనాల వంటి సంప్రదాయేతర వనరులను సైతం అధా చేయొచ్చు. దీన్ని సిమెంట్ పరిశ్రమల్లో వాడటం వల్ల ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవచ్చు. మౌలాలీలోని బీఐఎస్ హైదరాబాద్ శాఖ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ఒక కార్యక్రమంలో బీఐఎస్ డైరెక్టర్ జనరల్ సురీత్ రాజన్ ఈ లైసెన్సులు జారీ చేశారు. డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (స్టాండర్డైజేషన్) డాక్టర్ ఆర్.కె బజాజ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

3జీ క్షిపణులపై దృష్టి పెట్టాం

జీడీఎల్ స్వర్ణోత్సవ సంబవ్వర చిహ్నాన్ని విడుదల చేస్తున్న సీఎండీ సిద్ధార్థ్ మిశ్రా (మధ్యలో వ్యక్తి). చిత్రంలో జనరల్ మేనేజర్ (హెడ్‌ఆర్) నారాయణన్, డైరెక్టర్ (ఫైనాన్స్) ఎస్.పీరమనయగం, డైరెక్టర్ (టెక్నికల్) ఎన్.పి.దివాకర్, డైరెక్టర్ (ప్రాడక్షన్స్) పి.రాధాకృష్ణ

- ఐదేళ్లలో రూ.25,000 కోట్ల ఆర్డర్ల లక్ష్యం
- రక్షణ రంగంలో దిగుమతులు తగ్గిస్తాం • బీడీఎల్ సీఎండీ సిద్ధార్థ్ మిశ్రా

బీడీఎల్‌కు 50 ఏళ్లు

ఈనాడు - హైదరాబాద్

ప్రభుత్వ రంగ రక్షణ సంస్థ భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్) వచ్చే ఐదేళ్లలో రూ.25,000 కోట్ల ఆర్డర్లను సంపాదించాలనే లక్ష్యాన్ని విధించుకుంది. ప్రస్తుతం సంస్థ చేతిలో రూ.8,084 కోట్ల ఆర్డర్లు ఉన్నాయి. 2023-24 నాటికి మరో రూ.17,000 కోట్ల ఆర్డర్లు లభిస్తాయని ఆశిస్తోంది. మున్ముందు ఎగుమతుల పైనా దృష్టి సారించనున్నట్లు తెలిపింది. బీడీఎల్ స్వర్ణోత్సవ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా హైదరాబాద్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన ఒ కార్యక్రమంలో బీడీఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) సిద్ధార్థ్ మిశ్రా మాట్లాడుతూ.. జులై 16, 1970న ప్రారంభమైన బీడీఎల్ దేశీయ రక్షణ రంగంలో గత 50 ఏళ్లుగా ఎంతో విలువైన సేవలను అందించిందని చెప్పారన్నారు. అనేక సవాళ్లను ఎదుర్కొని, రూ.లక్షల నుంచి నేడు కోట్ల రూపాయల టర్నోవర్‌కు చేరుకుందని, ఈ దిశలో సాంకేతికంగానూ ఎంతో అభివృద్ధి సాధించిందని వెల్లడించారు. డీఆర్‌డీఓ, రక్షణ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వంతోపాటు.. ఉద్యోగులు, తమతో అనుబంధం ఉన్న వారందరికీ ఈ విజయం దక్కుతుందని తెలిపారు. సంస్థ సాధించిన విజయాలు, విస్తరణ ప్రణాళికలు, భవిష్యత్తులో చేపట్టే కార్యక్రమాల గురించి ఆయన ఇలా వివరించారు..

ఎగుమతులు పెంచుకుంటాం...

ప్రస్తుతం దేశీయ రక్షణ అవసరాలను తీర్చడమే మా ప్రధాన లక్ష్యం. అయితే, ఇతర దేశాలకు ఎగుమతులు చేసే విషయాన్ని పరిశీలిస్తున్నాం. స్నేహపూర్వక దేశం నుంచి ఇప్పటికే నాలుగు ఆర్డర్లు లభించాయి. దీంతో పాటు మన దేశంతో ఒప్పందాలు ఉన్న ఇతర దేశాలూ మా ఉత్పత్తులపై ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. ఇప్పటికే తేలికపాటి, బరువైన టార్పెడోలు (తాల్, వరుణాస్త్ర), స్వయం చోదిత ట్యాంకు విధ్వంసక క్షిపణి మిలాన్‌లను ఎగుమతి చేయడానికి అనుమతులు వచ్చాయి. ఆయా దేశాల అవసరాలను బట్టి, ప్రభుత్వ అనుమతులతో ఈ ఎగుమతి ఒప్పందాలను కుదుర్చుకుంటాం. ఈ ఎగుమతులస్థీ కూడా ఉత్పత్తులకు సంబంధించినవే. సాంకేతికతను అందించం.

విస్తరణ దిశగా...

తెలంగాణలోని కంచన్‌బాగ్, భానూరులో మిసైళ్లను తయారు చేస్తుండగా, విశాఖపట్నంలో టార్పెడోలను ఉత్పత్తి చేస్తున్నాం. ఇబ్రహీంపట్నంలో క్షిపణులను దాచి పెట్టేందుకు, భూ ఉపరితలం నుంచి గగనతల లక్ష్యాన్ని చేధించే క్షిపణులను పరీక్షించేందుకు మొబిక వసతులను నిర్మిస్తున్నాం. అమ్మినిస్టేషన్ బ్లాకు నిర్మాణం పూర్తయ్యింది. విద్యుత్ అవసరాలను తీర్చేందుకు విలుగా సోలార్ ప్లాంటునూ ఏర్పాటు చేశాం. ఇక్కడ రెండో దశ పనులు కూడా తొందరలోనే ప్రారంభం అవుతాయి. మహారాష్ట్రలోని అమరావతిలో కొత్త ప్లాంటును ఏర్పాటు చేసేందుకు స్థల సేకరణ పూర్తయింది. ఇక్కడ స్వల్పదూర లక్ష్యాలను చేధించే క్షిపణులను ఉత్పత్తి చేసే ప్లాంటును నిర్మించబోతున్నాం. ఆర్డర్లు వచ్చిన వెంటనే పనులు ప్రారంభమవుతాయి. దీనికోసం రూ.300 కోట్ల వరకూ పెట్టుబడి పెట్టే అవకాశం ఉంది.

మూడోతరంలోకి..

ప్రస్తుతం సంస్థ నుంచి స్వయం చోదిత ట్యాంకు విధ్వంసక క్షిపణులు మిలాన్ -2టీ, కాంకర్స్ ఎం, ఇనవార్, సర్ఫేస్ టు ఎయిర్ మిసైళ్లు (ఎస్ ఏఎం)లు ఆకాశ్, ఎంఆర్‌సామ్, తక్కువ బరువున్న టార్పెడో తాల్, అధిక బరువున్న టార్పెడోలు వరుణాస్త్ర, సీ 303లాంటి వాటితోపాటు, భారతీయ వాయుసేనకు అవసరమైన డిస్సెన్సింగ్ సిస్టమ్‌లనూ ఉత్పత్తి చేస్తున్నాం. డీఆర్‌డీఓ, ఏఏఓ, ఇజ్రాయెల్ సహకారంతో సీకర్స్‌ను అభివృద్ధి చేస్తున్నాం. ప్రస్తుతం మూడో తరం క్షిపణులపై దృష్టి సారించాం. దీంతోపాటు నాలుగోతరం, ఐదోతరం క్షిపణులను కూడా ఉత్పత్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. దీనికోసం విదేశాలతో కొత్త పాంటును ఏర్పాటు చేసేందుకు స్థల సేకరణ పూర్తయింది. ఇక్కడ స్వల్పదూర లక్ష్యాలను చేధించే క్షిపణులను ఉత్పత్తి చేసే ప్లాంటును నిర్మించబోతున్నాం. ఆర్డర్లు వచ్చిన వెంటనే పనులు ప్రారంభమవుతాయి. దీనికోసం రూ.300 కోట్ల వరకూ పెట్టుబడి పెట్టే అవకాశం ఉంది.

దిగుమతులు తగ్గించేందుకు..

రక్షణ రంగం ఎక్కువగా దిగుమతుల మీదే ఆధారపడినప్పటికీ.. సాధ్యమైనంత తవరకూ దిగుమతులు తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నాం. మిసైళ్ల తయారీకి సంబంధించిన మెడిభాగాల కోసం డీఆర్‌డీఓతోపాటు ఇతర సంస్థలతోనూ ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాం. ముఖ్యంగా రక్షణ రంగంలోని ఎంఎస్ ఎంతంలతోనూ కలిసి పనిచేయబోతున్నాం. ప్రభుత్వం నిర్దేశించిన భారత్‌లో తయారీ విధానానికి మా పంథుగా కృషి చేస్తున్నాం. గతంతో పోలిస్తే ఇప్పటికే 10శాతం మేరకు దిగుమతులు తగ్గించుకున్నాం. భవిష్యత్తులో ఇది ఇంకా తగ్గుతుంది.

- పరిశోధన అభివృద్ధిపై కూడా ప్రత్యేకంగా దృష్టి పెట్టాం. ఆమెమ-3తో పాటు మూడోతరం ఏటీజీఎంలను అభివృద్ధి చేస్తున్నాం. వచ్చే ఏడాది జూన్ నాటికి ఇవి అందుబాటులోకి తెచ్చే ప్రయత్నాలు చేస్తున్నాం.

టి-హబ్‌తో కలిసి..

రక్షణ రంగంలో కృషి చేస్తున్న అంకురాలకు ప్రోత్సాహం ఇచ్చేందుకు వీలుగా టి-హబ్, ఐఐటీ హైదరాబాద్‌లలో ఉన్న పలు అంకురాలతో కలిసి పనిచేయబోతున్నాం. ముఖ్యంగా కృత్రిమ మేధ విభాగంలో సాంకేతికతను అందించే సంస్థలతో పనిచేస్తున్నాం. ఈ దిశగా ఇప్పటికే కొన్ని సంస్థలతో ఒప్పందాలూ కుదుర్చుకున్నాం. రానున్న ఐదారేళ్ల పాటు ఏటా నాలుగు నుంచి ఐదు కొత్త ప్రాజెక్టులపై పనిచేయబోతున్నాం.

వృద్ధి సాధిస్తాం..

2018-19లో మొత్తం రూ.3,069 కోట్ల టర్నోవర్‌ను సాధించాం. 2017-18లో రూ.4,586 కోట్లతో పోలిస్తే టర్నోవర్ కాస్త తగ్గింది. దీనికి కొన్ని సాంకేతిక కారణాలున్నాయి. వచ్చే ఆర్థిక పోలిస్తే, ఉన్న ఆర్డర్లను వేగంగా పూర్తిచేయడమూ ఒక కారణం. రానున్న రోజుల్లో రెండంకెల వృద్ధి సాధిస్తాం. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.90 కోట్ల వరకూ పెట్టుబడి పెట్టే అవకాశం ఉంది.

భారత్, న్యూజిలాండ్ మధ్య సెమీస్. బౌల్ట్ సంధించిన బంతి విరాట్ కోహ్లి మోకాలి పైభాగంలో ప్యాడ్‌ను తాకింది. అంపైర్ బౌటివ్వగా.. సమీక్షలో బంతి బెయిల్ పైభాగంలో తాకుతున్నట్లు తేలింది. కనీసం బంతి పరిమాణంలో కంశాతం బంతి బెయిల్స్‌కు తాకట్టేదు. కానీ నిర్ణయం 'అంపైర్ కాల్' అని వచ్చింది. ఫీల్డ్ అంపైర్ కోహ్లిని బౌటగా ప్రకటించాడు.

ఇంగ్లాండ్, న్యూజిలాండ్ మధ్య ఫైనల్. ఇన్నింగ్స్ తొలి ఓవర్. బౌల్ట్ విసిరిన మొదటి బంతే జేసన్ రాయ్ ప్యాడ్‌ను తాకింది. మిడిల్ స్టంప్ లైన్‌లో పిచ్ అయిన బంతి స్వింగ్ అవుతూ బ్యాట్‌కు దొరక్కుండా ప్యాడ్‌ను ముద్దాడింది. అంపైర్ నాటౌట్‌గా ప్రకటించాడు. సమీక్షలో బంతి కంశాతం వరకు లెగ్ స్టంప్‌ను తాకుతుందని తేలింది. అయితే నిబంధనల ప్రకారమే టీవీ అంపైర్ దాన్ని 'అంపైర్ కాల్'గా ప్రకటించాడు. ఫీల్డ్ అంపైర్ నాటౌట్ అంటూ అప్పీలను తిరస్కరించాడు.

పై రెండు సమీక్షల్లోనూ తుది నిర్ణయం 'అంపైర్ కాల్' అనే రాగా ఫలితాలు మాత్రం భిన్నంగా వచ్చింది. స్టంప్‌ను 50 శాతం బంతి తగలకపోయినా కోహ్లి బౌటయ్యాడు. 50 శాతం బంతి వికెట్‌ను తగులుతున్నా రాయ్ నాటౌటగా బతికిపోయాడు. ఈ వైరుధ్యమేంటో ఎంత ప్రయత్నించినా అర్థం కాదు! ప్రపంచకప్ ఫైనల్ వేదికకు సమీపంలోనే బింబుల్డన్ ఫైనల్ కూడా జరిగింది. అక్కడ కూడా డీఆర్ఎస్‌ను పోలిన సమీక్ష పద్ధతి ఉంది. అందులో లైన్ లోపలి వైపు, బయటి వైపు ఎక్కువైనా వెంట్రుక మందంలో బంతి తగిలినా 'బౌట్' ఇవ్వరు! టెన్నిస్‌లో నిబంధన అంత కచ్చితంగా ఉన్నపుడు.. క్రికెట్లో ఈ గందరగోళమేంటో?

భంపియన్

అంపైరాంగ్!

పార్థ అంపైర్

ఐసీసీ ఈవెంట్.. అందునా ప్రపంచకప్‌లో అంపైరింగ్ నిర్ణయాల్లో తేడా వల్ల ఫలితాల్లోనే తేడా వచ్చేసింది. ఇట్ రాతలు మారిపోయాయి. ప్రపంచకప్ జరుగుతున్నపుడు, అయిపోయాక కూడా అంపైరింగ్ నిర్ణయాలపై ఎడతెగని చర్చ జరగడం ఖాయమే చూస్తున్నాం. కోహ్లి, రాయ్‌ల ఉదంతాలే కాదు.. ఈ ప్రపంచకప్‌లో నోరెళ్లబెట్టేలా అంపైరింగ్ నిర్ణయాలు చాలానే ఉన్నాయి. ఆ నిర్ణయాలకు బలైన ఆటగాళ్లు ఎందరో! వెస్టిండీస్‌తో మ్యాచ్‌లో రోహిత్‌శర్మ బ్యాటింగ్‌కు బంతి ఎంత దూరంలో ఉన్నా.. సమీక్షలో మాత్రం అంపైర్ కాల్ అంటూ బౌటిచ్చారు. భారత్‌తో సెమీస్‌లో 74 పరుగులు చేసిన రాస్ టేలర్‌ను ఫైనల్లో కీలక సమయంలో అంపైర్ ఎల్బీగా ప్రకటించాడు. అప్పటికే గప్టిల్ డీఆర్ఎస్‌ను ఉపయోగించుకోవడంతో టేలర్‌కు సమీక్ష కోరే అవకాశం లేకపోయింది. అయితే రీప్లేలో బంతి వికెట్ల పైనుంచి వెళ్లుతుంది స్పష్టంగా తేలింది. టేలర్ క్రీజులో ఉంటే పరిస్థితి ఎలా ఉండేదో! సెమీస్‌లో ధోని రనౌటైన బంతిపైనా విమర్శలు లేకపోలేదు. ధోని బౌటైన బంతికి 30 అడుగుల వృత్తం ఆవల ఆరుగురు ఫీల్డర్లు ఉన్నట్లు వెల్లడించిన వీడియో వైరల్ అయింది. నిబంధనల ప్రకారం మూడో పవర్‌ప్లేలో అయిదు గురు ఆటగాళ్లు మాత్రమే వృత్తం ఆవల ఫీల్డింగ్ చేయాలి. ఒక వేళ ఆ బంతి నోబాల్ అయినా పాపం ధోని రనౌట్ అయ్యేవాడే. కానీ బంతి చేయిదాటుతుండగానే నోబాల్‌గా ప్రకటిస్తే ధోని షాట్ ఆడే తీరే వేరుగా ఉండి ఉండొచ్చు. ఊరికే ఒక పరుగొస్తుంది. తర్వాతి బంతికి ఫ్రీహిట్ కూడా ఉంటుంది. కాబట్టి సింగిల్ తీసేవాడు కాదేమో. బౌల్ట్, క్యాచౌట్ అయ్యే అవకాశం లేదు కాబట్టి గట్టిగా బ్యాట్ ఊపి బౌండరీ రాబట్టేవాడేమో! దీని వల్ల ఫలితమే మారిపోయేదేమో!

ఇక ఫైనల్లో స్టోక్స్ బంతిని తాకి బౌండరీకి వెళ్లినప్పుడు ఆరు పరుగులివ్వడంపైనా దుమారం రేగుతోంది. ఓవర్ థ్రోకు ఐదు పరుగులే ఇవ్వాల్సిందంటూ ఐదు సార్లు ఐసీసీ 'అంపైర్ అవార్డు ఆఫ్ ద ఇయర్'గా అవార్డు అందుకున్న సైమన్ టౌఫెల్ స్వయంగా తప్పుబట్టాడు. అదే జరిగితే మ్యాచ్ టై కాకపోయే దేమో! న్యూజిలాండే గెలిచేదేమో! నాకౌట్ దశ నుంచి కొంచెం వెనక్కి వెళ్తే ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లో స్టార్క్ బౌలింగ్‌లో క్రీస్ గేల్‌ను ఒకే ఓవర్లో రెండుసార్లు ఎల్బీ అయిందట్లు అంపైర్ ప్రకటించాడు. రెండింట్లోనూ గేల్ సమీక్ష కోరగా.. అంపైర్ నిర్ణయాలు తప్పని తేలాయి. చివరికి మూడోసారి గేల్ బౌటయ్యాడు. ఒకపొరి నిర్ణయం తప్పని తేలాక కూడా అంపైర్ జాగ్రత్త పడకుండా తప్పును ప్రకటించడాన్ని ఏమనాలిా బాగా ఆడుతున్న ఆటగాడి ఏకాగ్రత దెబ్బ తీయడానికి, ఒత్తిడి పెంచడానికి పదే పదే అప్పీల్ చేస్తుంటారు ప్రత్యర్థులు. అలాంటిది ఒకే ఓవర్లో అంపైర్ రెండు సార్లు బౌట్‌గా ప్రకటిస్తే ఇక ఆ ఆటగాడి ఏకాగ్రత దెబ్బ తినదా? ఆత్మవిశ్వాసం పడిపోదా! ఇలాంటి తప్పుపు నిర్ణయాలు మానసికంగా ఆటగాడిపై ఎంతో ప్రభావం చూపుతాయన్నది స్పష్టం.

తప్పులే.. తప్పులు!

జట్టు	లక్ష్యాలు	అంపైర్ ✕	అంపైర్ కాల్	అంపైర్ ✓
ఇంగ్లాండ్	16	3	4	9
వెస్టిండీస్	15	9	2	4
ఆఫ్ఘనిస్థాన్	14	3	3	8
దక్షిణాఫ్రికా	11	4	2	5
పాకిస్థాన్	10	2	2	6
న్యూజిలాండ్	9	3	2	4
భారత్	8	4	1	3
ఆస్ట్రేలియా	8	1	0	7
శ్రీలంక	6	4	1	1
బంగ్లాదేశ్	6	1	2	2
మొత్తం	102	34	19	49

ఈ ప్రపంచకప్‌లో 10 జట్లు 102 సార్లు సమీక్షలు కోరాయి. అందులో 34 సార్లు అంపైర్ నిర్ణయాలు తప్పని (ఓవర్‌టర్న్‌డ్) తేలాయి. 19 మార్లు 'అంపైర్ కాల్' అని రాగా.. 49 సార్లు అంపైర్ నిర్ణయాలే సరైనవి (స్టక్ డౌన్) సమీక్షలో స్పష్టమైంది. అంటే మొత్తం లక్ష్యాల్లో 33.33 శాతం అంపైర్ల తీర్పు తప్పని స్పష్టంగా తేలదం గమనార్హం. 'అంపైర్ కాల్' అన్నా కూడా నిర్ణయం సందేహాస్పదం అన్నట్టే. ఒక తప్పుపు నిర్ణయం మ్యాచ్ ఫలితాన్నే మార్చేస్తుందనడానికి చరిత్రలో ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. అలాంటిది ప్రపంచకప్ లాంటి మెగా టోర్నీలో అత్యంత కీలకమైన సెమీస్, ఫైనల్లో తప్పుపు నిర్ణయాలు ఆట గాళ్ల నాలుగేళ్ల కలల్ని.. కష్టాన్ని చిదిమేశాయి. సెమీస్‌లో భారత్, ఫైనల్లో కివీస్‌లది అలాంటి పరిస్థితే. 19వ శతాబ్దంలో తయారు చేసిన నిబంధనల్లో కొన్ని ఇప్పటికీ కొనసాగుతుండటం.. డీఆర్ఎస్ సాధికారికంగా లేకపోవడం క్రికెటకు నష్టం చేస్తున్నాయి. తప్పపు అంపైర్లు, మూడో అంపైర్, బాల్ ట్రాకింగ్, హాట్ స్పాట్, స్నో మోషన్ రీప్లేలతో సహా ఎన్నో సాంకేతిక ప్రయోగాలు చేస్తున్న బీసీసీ.. అంపైరింగ్ వ్యవస్థను మరింత నిశ్చిత్తిగా తీర్చిదిద్దడపు చర్యలు చేపట్టకపోవడం శోచనీయం!

అత్యంత కీలకమైన ప్రపంచకప్ ఫైనల్లోనూ పేలవమైన అంపైరింగ్ చర్చనీయాంశమైంది. అంపైర్లు మామూ తప్పులు చేశారు. మొదట బ్రిస్ వోక్స్ బౌలింగ్‌లో పాల్ స్టిర్లింగ్ (న్యూజిలాండ్)ను అంపైర్ ధర్మసేన ఎల్బీడబ్ల్యూ బౌటిచ్చాడు. కానీ బ్యాట్స్‌మన్ ఆ నిర్ణయాన్ని సమీక్షించి విజయవంతమయ్యాడు. బంతి స్టంప్స్ మీది నుంచి వెళ్లున్నట్లు రీప్లేల్లో తేలింది. తర్వాత ధర్మసేనే మరో తప్పుతో అందరి దృష్టిలో పడ్డాడు. ఫుంకెజ్ బౌలింగ్‌లో విలియమ్సన్ క్యాచ్ బౌటైనా ఆడపు గుర్తించలేదు. ఇంగ్లాండ్ అప్పీలును తిరస్కరించాడు. కానీ ఆ జట్టు సమీక్షలో గెలిచింది. బంతి.. విలియమ్సన్ బ్యాట్ అంచును తాకినట్లు రీప్లేల్లో తేలింది. ఇక న్యూజిలాండ్ ఇన్నింగ్స్ సందర్భంగా మరో అంపైర్ ఎరాస్మస్ తప్పు చేశాడు. మార్క్ వుడ్ బౌలింగ్‌లో రాస్ టేలర్‌ను ఎల్బీడబ్ల్యూ బౌటిచ్చాడు. బంతి వికెట్ల మీదుగా వెళ్తోందని రీప్లేల్లో తేలింది. అప్పటికే సమీక్షలు అయిపోవడంతో టేలర్ నిష్క్రమించక తప్పలేదు.

రెండేళ్ల అనుభవం.. 60 ఏళ్ల లోపు వయసు

టీమ్‌ఇండియా కొత్త కోచ్ కోసం బీసీసీఐ ప్రకటన

సహాయ సిబ్బంది పదవులకు దరఖాస్తుల ఆహ్వానం



దిల్లీ

రవిశాస్త్రి, అతడి సహాయక బృందం పదవీకాలం ముగిసిన నేపథ్యంలో టీమ్‌ఇండియా కోచింగ్ సిబ్బంది నియామకం కోసం బీసీసీఐ ప్రకటన వెలువరించింది. ప్రధాన కోచ్‌తో పాటు బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్, స్ట్రెంత్ అండ్ కండిషనింగ్ కోచ్‌లు, ఫిజియో థెరపిస్టు, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పదవులకు బీసీసీఐ దరఖాస్తులు ఆహ్వానించింది. జులై 30 సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుంది. ప్రధాన కోచ్ పదవికి దరఖాస్తు చేసే వ్యక్తికి బీసీసీఐ మూడు షరతులు విధించింది. ఏదైనా టెస్టు జట్టుకు జట్టుకు రెండేళ్ల లేదా ఆసోసోయేట్ జట్టు/ఎ/ఎపిఎల్ జట్టుకు మూడేళ్ల కోచ్‌గా పని చేసి ఉండాలి. అలాగే అంతర్జాతీయ స్థాయిలో 30 టెస్టులు లేదా 50 వన్డేలు ఆడిన అనుభవమూ ఉండాలి. వయసు 60 మించకూడదు. సహాయ కోచ్‌లు 10 టెస్టులు లేదా 25 వన్డేలు ఆడి ఉండాలి. వయసు, కోచింగ్ అనుభవం విషయంలో మాత్రం ప్రధాన కోచ్ పదవికి పెట్టిన షరతులు వీళ్లకూ వర్తిస్తాయి. రవిశాస్త్రితో పాటు ప్రస్తుతం సహాయ కోచ్‌లుగా ఉన్న వాళ్లం దరూ అర్హతల్ని బట్టి మళ్లీ ఆ పదవులకు దరఖాస్తు చేసుకోవచ్చు. గతంలో ఏడాది పాటు టీమ్‌ఇండియా బ్యాటింగ్ కోచ్‌గా ఉన్న రవిశాస్త్రి, కొన్ని కోపాల కారణంగా అనిల్ కుంబ్లే తప్పుకున్న నేపథ్యంలో 2017 జులైలో ప్రధాన కోచ్‌గా ఎంపికయ్యాడు. గంగూలీ, సచిన్, లక్ష్మణ్‌లతో కూడిన క్రికెట్ సలహా కమిటీ ఇంటర్వ్యూ ద్వారా రవిశాస్త్రిని ఎంపిక చేసింది. అతడికి తోడ్పాటు అందిస్తూ భరత్ అరుణ్ (బౌలింగ్), సంజయ్ బంగర్ (బ్యాటింగ్), ఆర్. శ్రీధర్ (ఫీల్డింగ్) సహాయ కోచ్‌లుగా కొనసాగుతున్నారు. వీళ్లందరి పదవీ కాలం ఇప్పటితో పూర్తి కాగా.. ఆగస్టు 3 నుంచి వెస్టిండీస్ 3 వరకు సాగే టీమ్‌ఇండియా వెస్టిండీస్ పర్యటన కోసం 45 రోజుల పాటిగింపునిచ్చింది బీసీసీఐ. ప్రస్తుతం రవిశాస్త్రి వయసు 57 ఏళ్ల కాబట్టి అతను మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చు. మిగతా వాళ్లకూ వయసు నిబంధన అప్పు రాదు. అంతర్జాతీయ మ్యాచ్‌ల అనుభవం ప్రకారమైతే బంగర్ (12 టెస్టులు, 15 వన్డేలు) మాత్రమే మళ్లీ దరఖాస్తు చేయగలడు. భరత్ అరుణ్ (2 టెస్టులు, 4 వన్డేలు), ఆర్.శ్రీధర్ (అంతర్జాతీయ మ్యాచే ఆడలేదు)లకు అవకాశం లేదు. ఫిజియో పాట్రిక్ ఫర్హత్, స్ట్రెంత్ అండ్ మెంటల్ కండిషనింగ్ కోచ్ శంకర్ బసు ప్రపంచకప్ పూర్తి కాగానే తమ పదవుల నుంచి తప్పుకున్నారు. వీరి స్థానంలో కొత్త వాళ్లే రానున్నారు.

ప్రపంచకప్ గెలిచిన ఇంగ్లాండ్ క్రికెట్ జట్టుతో సరదాగా బ్రిటన్ ప్రధాని థెరిసా మే

ఫైనల్లో ఓడలేదు

చెల్మింగ్‌ఫర్డ్: ప్రపంచకప్ ముగిసినా ఫైనల్‌పై సంబంధించి వివాదం మాత్రమే కొనసాగుతూనే ఉంది. గప్టిల్ థ్రోకు ఆరు పరుగులివ్వడం, బౌండరీల ఆధారంగా ఇంగ్లాండ్‌ను విజేతగా ప్రకటించడంపై చర్చ నడుస్తూనే ఉంది. సూపర్ ఓవర్ కూడా ట్రైగా ముగిసిన ఫైనల్లో న్యూజిలాండ్ పరాజయం పాలైన సంగతి తెలిసిందే. అయితే ఫైనల్లో ఎవరూ ఓడిపోలేదని అంటున్నాడు న్యూజిలాండ్ కెప్టెన్ విలియమ్సన్. ఫైనల్ ఫలితాన్ని ఇప్పుడిప్పుడే జీర్ణించుకుంటున్నామని అతడు చెప్పాడు. "ఫైనల్లో విపరీతి మేము, ఇంగ్లాండ్ సమానంగా ఉన్నాం. ఏ జట్టూ ఓడిపోలేదు. కానీ ఒక జట్టుకు మాత్రం కిరీటం దక్కింది" అని అన్నాడు. బౌండరీల ఆధారంగా విజేతను నిర్ణయించే నిబంధన గురించి ఓ విలేకరి అడిగినప్పుడు.. "ఈ ప్రశ్న అడగాల్సిపుపుదను నువ్వు ఉహించి ఉండవు. సమాధానం చెప్పాల్సిపుపుదని నేనూ అనుకోలేదు" అని చెప్పాడు.

ఓవర్ థ్రో నిబంధన గురించి తెలియదు: ఫైనల్లో ఆఖరి ఓవర్లో గప్టిల్ థ్రోకు ఆరు (4+2) ఓవర్ థ్రో పరుగులివ్వడం కూడా వివాదాస్పదమైంది. దానికి ఐదు పరుగులే ఇవ్వాలిందని సైమన్ టౌఫెల్ సహా ఆనేక మంది మాజీ అంపైర్లు అభిప్రాయపడ్డారు. ఓవర్ థ్రోపై విలియమ్సన్ స్పందిస్తూ.. "ఆ సమయంలో ఆ నిబంధన గురించి నాకు తెలియదు. మేం అంపైర్లను, వారి నిర్ణయాలను నమ్ముతాం" అని అన్నాడు. "నిర్ణయాలు తీసుకునే అంపైర్లు, వాళ్లు కూడా మానవమాత్రులే. ఆటగాళ్లాగే వాళ్లు కూడా కొన్నిసార్లు తప్పులు చేస్తారు" అని న్యూజిలాండ్ ప్రధాన కోచ్ గ్యారీ స్టెడ్ అన్నాడు. అయితే బౌండరీల ఆధారంగా విజేతను నిర్ణయించే నిబంధనను మార్చాలని అతడు అభిప్రాయపడ్డాడు.

మరో ఓవర్ ఆడిస్తే సరి

దిల్లీ: సూపర్ ఓవర్ కూడా ట్రై అయినప్పుడు మరో విజేతను నిర్ణయించడానికి మరో సూపర్ ఓవర్ నిర్వహిస్తే బాగుంటుందని సచిన్ తెందుల్కర్ అన్నాడు. ప్రపంచకప్ ఫైనల్లో సూపర్ ఓవర్ ట్రైగా... బౌండరీల ఆధారంగా ఇంగ్లాండ్‌ను విజేతగా ప్రకటించిన నేపథ్యంలో సచిన్ ఇలా స్పందించాడు. "బౌండరీలను పరిగణనలోకి తీసుకునే బదులు విజేతను నిర్ణయించడానికి మరో సూపర్ ఓవర్‌ను నిర్వహించాల్సింది నా ఉద్దేశం. ప్రపంచకప్ ఫైనల్ కాదు. ప్రతి మ్యాచ్ కూడా ముఖ్యమే" అని సచిన్ చెప్పాడు. సెమీస్‌లో ధోనిని ఏళ్లో స్థానానికి బదులు.. ఎప్పటిలాగే బ్యాటింగ్ స్థానంలో పంపించాల్సిందని అతను అభిప్రాయపడ్డాడు.

పరేందర్

సిరియాతో భారత్ మ్యాచ్ డ్రా

అహ్మదాబాద్: ఇంటర్‌కాంటినెంటల్ కప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్లో మంగళవారం జరిగిన నామమాత్రమైన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో భారత్ 1-1తో సిరియాను నిలువరించింది. భారత్ తరపున సనేందర్ గెహ్లోత్ 52వ నిమిషంలో గోల్ కొట్టాడు. 78వ నిమిషంలో ఫీరాస్ అల్ ఖబిట్ సాధించిన గోల్‌తో సిరియా స్కోరు సమం చేసింది. గత రెండు మ్యాచ్‌ల్లో 2-3తో తజికిస్థాన్, 2-5తో ఉత్తర కొరియాతో చేతిలో ఓడిన భారత్.. ఈ మ్యాచ్‌ను ముందే ఫైనల్ రేసు నుంచి నిష్క్రమించింది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే సిరియా (4 పాయింట్లు) ఫైనల్‌కు వెళ్లేది. ఇప్పుడు మూడో స్థానంతో సరిపెట్టుకుంది. ఆరేసి పాయింట్లు సాధించిన తజికిస్థాన్, ఉత్తర కొరియా శనివారం ఫైనల్లో తలపడనున్నాయి. టోర్నీలో భారత్ ఒక్క మ్యాచ్‌లో కూడా పాయింట్ సాధించింది.

అర్జున అవార్డులతో క్రికెటర్ స్మృతి మంధాన, టెన్నిస్ ఆటగాడు రోహన్ బోపన్న. నిరుడు అవార్డుల కార్యక్రమానికి హాజరుకాలేకపోయిన వీరికి మంగళవారం క్రీడల మంత్రి కిరణ్ రిజిజు పురస్కారాన్ని అందజేశారు.

రెండో రౌండ్లో సాత్విక్ జోడీ

జకార్తా: ఇండోనేసియా ఓపెన్ బ్యాడ్మింటన్‌లో తొలి రోజు, మంగళవారం భారత క్రీడాకారులు మెరుగైన ప్రదర్శన చేశారు. సాత్విక్, చిరాగ్ జోడీ ముందంజ వేసింది. పురుషుల డబుల్స్ తొలి రౌండ్లో సాత్విక్, చిరాగ్ జంట 21-19, 21-19తో గో సె ఫీ-నూర్ ఇజుద్దీన్ (మలేసియా) జంటపై, మిక్స్‌డ్ డబుల్స్ తొలి రౌండ్లో సిక్కిరెడ్డి, ప్రణవ్ జెర్రీ చోప్రా ద్వయం 25-23, 16-21, 21-19తో రాబిన్ తవిలెంగ్-సెలెనా పీక్ (ఇండొనేసియా) జోడీని ఓడించింది. సింగిల్స్‌లో పీవీ సింధు, శ్రీకాంత్ బుధవారం పోరును ఆరంభిస్తారు.

రహానె, పుజారాలను వన్డేల్లోకి తీసుకోవాలి

పనీమ్ అక్రమ్

మిడిల్ ఆర్డర్ సమస్యను భారత్ పరిష్కరించుకోవాలని, లేదంటే ప్రపంచకప్‌లో ఇబ్బందిపడాల్సివస్తుందని నేను ముందు నుంచీ చెబుతూనే ఉన్నా. నిజంగానే మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్ భారత్‌ను దెబ్బతీసింది. నాలుగో నంబర్ అంతటా చర్చనీయాంశమైంది. ఆచే సమయంలో రహానె కొండల్లో ఆడుతున్నా.. విజయ్ శంకర్‌ని అతడితో బరి చేయకపోవడం ఆశ్చర్యకరం. నాలుగో స్థానంలో ఆడే బ్యాట్స్‌మన్ సాంకేతికంగా పరిపుష్టంగా ఉండాలని, ఇన్నింగ్స్‌ను వెన్నెముకలా ఉండాలని ఎవరిని అడిగినా చెబుతారు. అది చాలా ముఖ్యమైన స్థానం. రహానె, పుజారా లాంటి ఆటగాళ్లు ఆ స్థానంలో ఆడాలి. అయినా ఆ ఆటగాళ్లను.. భారత్ జట్టులోకి తీసుకోలేదు. శ్రేయస్, రిషభ్ పంత్, మనీష్ పాండే వంటి కుర్రాళ్లను తీర్చిదిద్దడంపై ఒక దృష్టిపెట్టాలి. వాళ్లను 4, 5వ స్థానాల్లో నిరంతరాయంగా ఆడాలించాలి. వాళ్లు చాలా ప్రతిభావంతులు. మాయంక్ అగర్వాల్‌ను కూడా ఓపెనర్‌గా క్రమం తప్పకుండా ఆడించాలి. భారత్.. దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని మార్పులు చేయాలి. నేనే భారత సెలక్టర్‌నైతే పుజారా, రహానెను టెస్టులు, వన్డేల రెండింటిలోనూ ఆడిస్తా. ఎలాంటి పరిస్థితుల్లోనైనా వాళ్లు ఆడగలరు. ఇక బౌలర్ల విషయానికొస్తే.. ప్రపంచకప్‌లో బుమ్రా, భువి, షమి అద్భుతంగా బౌలింగ్ చేశారు.

జాప్యం సేవా లోపమే.. పరిహారం చెల్లించాల్సిందే

ఈనాడు - హైదరాబాద్

- నష్టపరిహారంగా రూ.1,29 లక్షలు, పరిహారంగా రూ.లక్ష, ఖర్చుల కింద రూ.౩౦ వేలు చెల్లించాలి
- మంత్రి డెవలపర్స్‌కు రాష్ట్ర వినియోగదారుల కమిషన్ ఆదేశం

ఓ వ్యక్తి ప్రకారం గదువులోగా ఫ్లాట్‌ను అప్పగించ కపోవడం సేవా లోపమేనని, మొత్తం పరిహారంగా రూ.2,39,600 నెలలోగా చెల్లించాలంటూ మంత్రి డెవలపర్స్‌ను రాష్ట్ర వినియోగదారుల కమిషన్ ఆదేశిం చింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గచ్చి బౌలిలో మంత్రి డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ మంత్రి సెలిస్టియా పేరుతో చేపట్టిన నిర్మాణంలో ఫ్లాట్‌ను వి. సత్యవాణి దంపతులు రూ.36.62 లక్షలకు కొనుగోలు చేశారు. 2009లో రూ.38.59 లక్షలు చెల్లించి ఒప్పందం కుదుర్చుకున్నారు. 2011నాటికి ఫ్లాట్ అప్ప గించాలని లేకపోతే చదరపు అడుగుకు రూ.3 చెల్లిం చాలని ఒప్పందంలో పేర్కొన్నారు. ఫ్లాట్ అప్పగించక పోవడంతో సత్యవాణి దంపతులు రాష్ట్ర వినియోగదా రుల కమిషన్‌ను ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై కమి షన్ అధ్యక్షుడు జస్టిస్ ఎంఎస్‌కే జైశ్వాల్ విచారణ చేప ట్టారు. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు విని పిస్తూ.. చెల్లింపుల్లో జాప్యమైతే నెలకు రూపాయన్నర చొప్పున వడ్డీ చెల్లిం చాలన్నారని, ఆలాంటప్పుడు ఫ్లాట్ అప్పగించడంలో జాప్యమైనపుడు ఇదేరీతిన ఖాన్లాల్ వసూలు చేయడం అనైతిక వ్యాపారమన్నారు. ఇదిగక నీటికి రూ.లక్ష, ఫ్లాట్ సభ్యత్వానికి రూ.1.19 లక్షలు, విద్యుత్తు ఖర్చుల కింద రూ.29 వేలకుపైగా వసూలు చేశారన్నారు. మంత్రి డెవలపర్స్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. డైరెక్టర్లను ప్రతివాదులుగా చేర్చారని, వారికి ఈ వ్యవహారంతో సంబంధం లేదన్నారు. పరిహారం కోసం సివిల్ కోర్టునుగానీ, మధ్యవర్తిత్వ నిబంధననుగానీ ఆశ్రయించాలన్నారు. ఉపాంచని కారణాల వల్ల జాప్యం జరిగిందని, అదే విష యాన్ని చెబుతూ లేఖలు రాసినట్లు చెప్పారు. 2014లో ఫ్లాటును అప్పగించామని, 2015లో ఇంటీరియర్ పూర్తి చేసినట్లు చెప్పారు. వాదనలను విన్న కమిషన్ అధ్య క్షుడు పిటిషనర్లు మొత్తం సొమ్ము చెల్లించినప్పటికీ గదువులోగా అప్పగించకపోవడం సేవాలోపమేనని తేల్చి చెప్పారు. మధ్యవర్తిత్వ నిబంధన ఉన్నప్పటికీ వినియోగదారుల చట్టం కింద న్యాయం పొందవచ్చని సుప్రీం కోర్టు తీర్పు వెలువరించిందన్నారు. అందువల్ల చదరపు అడుగుకు రూ.3 చొప్పున 2012 జనవరి నుంచి 2014 డిసెంబరు వరకు నష్టపరిహారంగా రూ. 1,29,600, పరిహారంగా రూ.లక్ష, ఖర్చుల కింద రూ. 10 వేలు మొత్తం రూ.2,39,600లను ప్రతివాదులు దరూ కలిసిగానీ, ఏ ఒక్కరైనాగానీ చెల్లించాలని తీర్పు వెలువరించిందన్నారు.

కలసి ఉంటే కలదు సుఖం

- దేశంలోనే ఎక్కువమంది దంపతులున్నది ఏపీలోనే
- ఐదో స్థానంలో తెలంగాణ

ఈనాడు - దిల్లీ

"పెళ్లి చేసుకుని.. ఇల్లు చూసుకుని.. పల్లంగ కాపురముండాలోయ్ ఎల్లరి సుఖమా చూడాలోయ్ మీరెల్లరూ హాయిగ ఉండాలోయ్" అని ముందుకు సాగిపోతున్నారట... ఆంధ్ర ప్రజలు! ఎందుకంటే దేశం లోనే ఆత్మదిక సంఖ్యలో దంపతులున్నది రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ నిలిచింది మరి. తెలంగాణ కూడా ఈ విష యంలో ఏపీ స్థానంలో ఉండటం విశేషం. శాంపిల్ రిజిస్ట్రేషన్ సర్వే (ఎస్ఆర్ఎస్)-2017 గణాంకాల విశ్లేష ణలో ఇలాంటి ఎన్నో ఆసక్తికర విషయాలు వెల్లడ య్యాయి. 2021 జనాభా లెక్కలకు ముందుస్తుగా చేప ట్టిన ఈ సర్వేను కేంద్ర గణాంకాలు, కార్యక్రమ అమ లుశాఖ జిల్లాల విడుదల చేసింది. ఆ వివరాల ప్రకారం...

దేశ జనాభాలో 46.8% మంది వివాహితులు ఉండగా... అన్ని రాష్ట్రాల కంటే అధికంగా 54% మంది వివాహితులతో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో నిలిచింది. ఆ తర్వాతి స్థానాలను వరుసగా కేరళ (51.5%), తమిళనాడు (51.2%), పశ్చిమ బెంగాల్ (51.1%) ఆక్రమించాయి. తెలంగాణ ఐదో స్థానంలో నిలిచింది.

తెలుగు రాష్ట్రాల్లో ఇలా...

ఎస్ఆర్ఎస్ 2017 లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో చెందిన వురుషుల్లో 52.5% మంది, మహిళల్లో 55.6% మంది వివాహితులు కాగా... తెలంగాణకు చెందిన మగవారిలో 48.1%, ఆడవారిలో 52.1% మంది పెళ్లిళ్లు చేసుకున్నారు. దేశంలోనే అత్యంత తక్కువగా బిహార్ జనాభాలో 41.2% మంది మాత్రమే వివాహి తులుండటం గమనార్హం.

ఇదో వేడు నిజం!

అత్యధిక మంది వివాహితులున్న ఆంధ్రాలో... జీవిత భాగస్వామిని కోల్పోయినవారు, లేదంటే వారి నుంచి ఎడబాటుకు గురైనవారు (డబ్ల్యూడీఎస్) కూడా ఎక్కువే! దేశ జనాభాలో ఇలాంటివారు 3.7% కాగా, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం 5.1% (పురుషుల్లో 2.4%; మహిళల్లో 7.9%) మంది ఉన్నారు.

- తెలంగాణ జనాభాలో ఇలాంటి వారు 4.7% (పురు షుల్లో 2%; మహిళల్లో 7.6%) మంది ఉన్నారు.
- దేశవ్యాప్తంగా చూస్తే డబ్ల్యూడీఎస్ బాధితుల్లో ఎక్కువమంది తమిళనాడు (5.7%), కేరళ (5.6%)కు చెందినవారే!
- జాతీయ స్థాయిలో చూసినా... భాగస్వామిని కోల్పోయిన లేదా ఎడబాటుకు గురైనవారిలో మహి ళలే ఎక్కువ. ఇలాంటి బాధితులు మగవారిలో సగ టున 1.7% మంది ఉంటే, ఆడవారిలో 5.9% మంది ఉన్నట్లు ఎస్ఆర్ఎస్ విశ్లేషించింది.

శాకాంబరిగా శ్రీభద్రకాళి

రంగంపేట(పరంగి), సూన్‌టుడే: వరంగల్‌లోని శ్రీభద్రకాళి దేవాలయంలో శాకాంబరి ఉత్స వాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఆషాఢ శుద్ధ పాడ్యమి నుంచి పౌర్ణమి వరకు రెండు వారాల పాటు వివిధ రూపాల్లో అమ్మవారిని అలం కరించి పూజలు చేశారు. మంగళవారం శ్రీభద్రకాళి అమ్మవారిని శాకాంబరిగా అలంకరించి పూజారాధ నలు నిర్వహించారు. చంద్రగ్రహణం దృష్ట్యా సాయంత్ర ఆలయ ద్వారాలు మూసేశారు. బుధ వారం ఉదయం 11 గంటలకు గుడి ద్వారాలు తెరు స్తామని ఆలయ ప్రధానార్చకుడు శేషు వివరించారు.

శ్రీవారి ఆలయం మూసివేత

తిరుమల, సూన్‌టుడే: చంద్రగ్రహణం కార ణంగా తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆల యాన్ని మంగళవారం మూసివేశారు. ఆలయ అధి కారులు, అర్చకులు రాత్రి 7 గంటలకు శ్రీవారి సన్నిధి నుంచి సప్తద్వారాల తలుపులు మూసి కుంటూ వెలుపలికి వచ్చారు. బుధవారం ఉదయం 5 గంటలకు ఆలయ తలుపులు తెరిచి శుద్ధి చేస్తారు. శ్రీవారికి సుప్రభాతం, తోమాల, అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహిస్తారు. బుధవారం ఉదయం ఆఱి వార ఆస్థానాన్ని నిర్వహించి 11 గంటలనుంచి శ్రీవారి సర్వదర్శనాన్ని ప్రారంభిస్తారు.

వేములవాడ, బాసర, యాదాద్రి ఆలయాలూ

వేములవాడ, బాసర, యాదగిరిగుట్ట పట్టణం, సూన్‌టుడే: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వరస్వామి గుడితో పాటు అనుబంధంగా ఉండే భీమేశ్వర, నగరేశ్వర, పోచమ్మ ఆలయాలను మంగళవారం చంద్రగ్రహణంకారణంగా మూసివే శారు. బుధవారం ఉదయం 4.32 గంటలకు భక్తు లకు తిరిగి దర్శనం కల్పిస్తామన్నారు.

భద్రాచలంలో దమ్మక్క ఉత్సవ శోభ

భద్రాచలం, సూన్‌టుడే: ఆషాడ పౌర్ణమి సందర్భంగా మంగళవారం భద్రాద్రి రామా యణలో 'పోకల దమ్మక్క సేవాయాత్ర' పేరిట వారిక ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. శాస నసభ్యుడు వీరయ్య, కార్యనిర్వహణాధికారి తాళ్లూరి రమేశ్‌బాబు ఆధ్వర్యంలో దమ్మక్క చిత్ర పటంతో గిరి ప్రదక్షిణ జరిపి, పుణ్యక్షేత్రంలోని ప్రధాన వీధుల్లో ఊరేగింపు చేపట్టారు. పాక్షిక చంద్రగ్రహణం సందర్భంగా, పూజలు అనంతరం రామాలయ తలుపులను సాయంత్రం 6 గంటలకు మూశారు. బుధవారం ఉదయం 5.30 గంటలకు తిరిగి ద్వారాలు తీసి, సంప్రోక్షణ కానీ 8.30 నుంచి దర్శనాలను అనుమతిస్తారు.

మా రాష్ట్రానికి రా..బందు!

- తెలంగాణలో అంతరించిన తెల్ల వీపు రాబందులు
- మహారాష్ట్ర నుంచి హైదరాబాద్‌కు ఐదు జతలను తెచ్చే ప్రయత్నం
- జూలో వాటి సంతతి పెంచేందుకు ప్రణాళికల రూపకల్పన

ఈనాడు - హైదరాబాద్

మహారాష్ట్రలోని కమలాపూర్‌లో తెల్ల వీపు రాబందు

రాబందుల కోసం మహారాష్ట్రలో ఆటవీ అధికారులు ఏర్పాటు చేసిన ఆవార కేంద్రం

తెల్లవీపు రాబందు.. మన దేశంతోపాటు ప్రపంచవ్యా ప్తంగా అంతరించే దశలో ఉన్న అరుదైన రకమిది. తెలంగాణలో రెండు దశాబ్దాల క్రితమే ఇవి కనుమరు గయ్యాయి. ఇప్పుడు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లతోపాటు మరో రెండు, మూడు రాష్ట్రాల్లో మాత్రమే కనిపిస్తు న్నాయి. వీటిని కాపాడుకోవడంతోపాటు మిగిలిన రాష్ట్రా ల్లోనూ తెల్లవీపు రాబందులు మనుగడ సాగించేలా చూడటంపై కేంద్ర ఆటవీశాఖ పరిధిలోని 'సెంట్రల్ జూ ఆథారిటీ' దృష్టి సారించింది. ఐదులో భాగంగా తెలం గాణ ఆటవీ శాఖ సీసీఎంబీ లాబొన్స్ సహకారంతో వీటి సంతతిని హైదరాబాద్ జూలో అభివృద్ధి చేసే ప్రయ త్నాలు మొదలుపెట్టింది.

ఒకప్రొండు రోజుల్లో నివేదిక

మహారాష్ట్రలోని గడ్చిరౌలి జిల్లాలో తెల్లవీపు రాబం దులు చెప్పుకోదగ్గ సంఖ్యలో 50-60 వరకూ ఉన్నాయి. సీసీఎంబీ లాబొన్స్ శాస్త్రవేత్తలతోపాటు ఆసిఫాబాద్ జిల్లా అటవీ అధికారి, హైదరాబాద్ జూ వెటర్నరీ వైద్యుడితో కూడిన బృందం వారంరోజుల క్రితం మహా రాష్ట్ర వెళ్లింది. వాటి ఆవాసాలను చూడటంతో పాటు అక్కడ తెల్లవీపు రాబందులను సంరక్షించేందుకు చేపడు తున్న చర్యలను పరిశీలించింది. ఒకట్రెండు రోజుల్లో తెలంగాణ ఆటవీశాఖకు నివేదిక ఇవ్వనున్నారు. మహా రాష్ట్ర నుంచి ఐదు జతల తెల్లవీపు రాబందులను తీసు కురావాలని భావిస్తున్నట్లు తెలంగాణ ఆటవీ శాఖ ఓఎస్డీ శంకరన్ తెలిపారు. సంతానోత్పత్తికి అనువుగా ఉండేందుకు యవ్వన దశలో ఉన్న రాబందులను తేవా లనుకుంటున్నామని.. జూలో ఈ ప్రయోగం విజయ వంతమైతే కాగజ్‌నగర్ ఆటవీ ప్రాంతంలో వాటిని వదు లుతామని ఆయన వివరించారు.

విల్ల రాబందు ఆయు రాశ..

ఆసిఫాబాద్ జిల్లాలోని బెజ్జూరు ఆటవీరేంజ్‌లో ఉన్న పాలరాపుగుట్ట.. తెలుగురాష్ట్రాల్లో ఉన్న ఏకైక రాబందుల స్థావరం. అయితే, ఇక్కడ ఉన్నవి 'పొడుగు మూతి' రకానివి. తెల్లవీపు రాబందులు వివరిస్తారిగా హైదరాబాద్‌లో 20 ఏళ్ల క్రితం కనిపించాయి. మళ్లీ నెలరోజుల క్రితం తెల్ల వీపు పిల్ల రాబందు ఒకటి హైదరాబాద్ పాతబస్తీలో కనిపించింది. ప్రస్తుతం హైదరాబాద్ జూలో అది కోలుకుంటోంది. అది మహా రాష్ట్ర నుంచి దారితప్పి వచ్చి ఉంటుందని అధికారులు తెలిపారు. మరోవైపు అంతరించిపోతున్న రాబందు లను కాపాడుకోవడానికి 'రాబందుల అభయారణ్యం' ప్రతిపాదనలూ ఉన్నాయి. బెజ్జూరు ప్రాంతంలో 300 చ.కి.మీ. ప్రాంతంలో దీన్ని ఏర్పాటుచేయాలని ఆటవీ శాఖ భావిస్తోంది. దీంతో రాబందులతోపాటు పెద్దపు లుల సంరక్షణకూ అవకాశం ఉంటుందని ఆటవీశాఖ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

ప్రకృతి సేద్యానికి ప్రత్యేక నిధి కేటాయించాలి

రైతు నేస్తం ఫౌండేషన్ ఛైర్మన్ యడ్లపల్లి వెంకటేశ్వరరావు

ఈనాడు, దిల్లీ: ప్రకృతి సేద్యానికి కేంద్ర, రాష్ట్ర బజె ట్‌లలో ప్రత్యేక నిధి కేటాయించాలని పద్మశ్రీ అవార్డు గ్రహీత, రైతునేస్తం ఫౌండేషన్ ఛైర్మన్ యడ్లపల్లి వెంకటే శ్వరరావు కోరారు. భారత వ్యవసాయ పరిశోధన మండలి (డబీఏఆర్) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సాగు రంగంలో పద్మశ్రీ గ్రహీతలు, నిపుణులతో దిల్లీలో మంగళవారం సదస్సు ఏర్పాటు చేశారు. అందులో వెంక టేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రకృతి సేద్యం చేస్తున్న చిన్న, సన్నకారు రైతులకు ఎటువంటి రుసుము లేకుండా గుర్తింపు ఇవ్వాలని (సర్టిఫికేషన్) కోరారు. నానాటికి వర్షాభావ పరిస్థితులు నెలకొంటున్నందున ప్రతి రైతుకు జల సంరక్షణపై అవగాహన పెంచాలని సూచించారు. నీటి కుంటలు తవ్వుకునేందుకు వివిధ పథకాల్లో రాయి తీలు ఇస్తున్నందున అవసరమైతే నీటి కుంటలు ఉండేవే ఇతర రాయితీలు వర్తించేలా చూడాలన్నారు. ప్రకృతి సేద్యం ప్రోత్సాహంలో భాగంగా ఆ విధానంలో సాగు చేసే రైతులకు ఘన జీవామృతం వంటి వాటిని రాయి తీపై ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రకృతి ఉత్పత్తులకు ప్రత్యేకంగా జీసీ మద్దతు ధర ప్రకటించాలని కోరారు.

కేసీఆర్ కిట్లు అందరికీ

అందేలా చూడాలి: నామా

ఈనాడు, దిల్లీ: మాతా, శిశు సంక్షేమమే ప్రాధాన్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్లు అందరికీ అందేలా చూడాలని తెరాస లోక్‌సభా పక్ష నేత నామా నాగేశ్వరరావు సూచించారు. తెరాస కార్మిక విభాగానికి చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు దిల్లీలో మంగళవారం నామాను కలిశారు. వేశంలో మొదటిసారిగా అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల వేతనాలు పెంచిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. నామాను కలిసిన వారిలో పొదుపాతం, కళావతి, ఉష, కరుణ తదితరులున్నారు.

కాళ్లు లేవు... కాలమూ కనికరించదు

ఈనాడు, సంగారెడ్డి: ఆ ఇంట్లో నలుగురూ పోలియో బాధితులు. ఒకరోట నుంచి మరో రోటుకు వెళ్లాలంటే పంటి బిగువున నొప్పులను భరిస్తూ పాకాల్సిన దుస్థితి. ఈ విధి వంచిత కుటుంబాన్ని ఆర్థిక, ఆనారోగ్య సమస్యలూ వెంటాడుతున్నాయి. మెదక్ జిల్లా రామాయంపేట మండలం నిజాంపేటకు చెందిన బాలయ్య, భాగవ్వ దంపతు లకు పెంటవ్వ, భూదవ్వ, సత్తమ్మ, లక్ష్మి సంతానం. వీరిలో లక్ష్మి మినహా మిగతా ముగ్గురూ పుట్టుకతోనే దివ్యాంగులు. లక్ష్మికి వివాహం చేశారు. పెంటవ్వ, సత్తమ్మలను సమీప గ్రామానికి చెందిన వ్యక్తికే వివాహం చేసి, ఇద్దరికం తెచ్చుకు న్నారు. పెంటవ్వకు భాగ్యలక్ష్మి, రాజు(పగటివూట వెలుతురును చూడలేదు), సత్య వ్వకు చంద్రశేఖర్(దివ్యాంగుడు) పుట్టారు. కుటుంబ భారాన్ని మోయలేక భర్త 15 ఏళ్ల క్రితమే ఇంటి నుంచి వెళ్లిపోయాడు. నలుగురికి నెలకు రూ.1500 చొప్పున ఆసరా వేలు పింఛను వస్తోంది. మూవ సరిగా లేని రాజుకు వివిధ నిబంధనల కారణంగా సదరం ధ్రువపత్రం రాకపోవడంతో పింఛను అందడంలేదు. ఈ అయిదుగురికీ నెల వారీ మందుల ఖర్చు రూ.4 ఆవతీంది. మిగిలిన రెండు వేలతో ఆరుగురు నెలంతా సర్దుకుంటున్నారు. చంద్రశేఖర్ డిగ్రీ ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాసినా.. ముందుకు వెళ్లలేక చదువు మానేశాడు. ఇంటర్ వరకు చదివిన భాగ్యలక్ష్మి ఇంటి బాధ్యతలు మోస్తూ అందరికీ తల్లిలా మారింది. వీరికున్న ఆనారోగ్య, ఆర్థిక సమస్యలకు తోడు నీడనిస్తున్న చిన్న ఇల్లు కూడా పాడైంది. వాన చినుకులు పడితే ఇల్లంతా జల్లెడలా మారుతోంది. ప్రభుత్వం, దాతలు తమను ఆదుకోవాలని వారంతా వేడుకుంటున్నారు.

ఈ అరుగురిలో ఐదుగురు చంద్రశేఖర్, పెంటవ్వ, భూదవ్వ, సత్తమ్మ, రాజు దివ్యాంగులే. మధ్యలో యువతి భాగ్యలక్ష్మి(సకలాంగురాలు) వీరికి ఆసర

చారిత్రక నిర్మాణాల చట్టం కింద కట్టడాల గుర్తింపేలేదు

- హైకోర్టుకు నివేదించిన న్యాయవాది
- ఎర్రమంజిల్ కూల్చివేతపై కొనసాగుతున్న వాదనలు

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన చారిత్రక భవనం పరిరక్షణ చట్టం కింద ఒక చారిత్రక భవనాన్ని కూడా గుర్తించలే దని పిటిషనర్ తరపు న్యాయవాది హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. వేలు చట్టాన్ని కాగితాలకే పరిమితం చేసి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మోసం చేస్తోందన్నారు.అత్యాధునిక చట్టసభల సముదాయ నిర్మాణం కోసం చారి త్రక కట్టడమైన ఎర్రమంజిల్‌ను కూల్చివేయరాదంటూ దాఖలైన పలు పిటి షన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆర్.ఎస్.చౌహాన్, జస్టిస్ షమీమ్ అక్త ర్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. మంగళవారం హైదరాబాద్ జిందాబాద్ ఆనే స్వచ్ఛంద సంస్థ తరపు న్యాయవాది సిరాస్‌రెడ్డి వాదనలు కొనసాగిస్తూ ఉమ్మడి రాష్ట్రంలో తీసుకువచ్చిన చట్టాన్ని యథాతథంగా కొన సాగిస్తున్నారని, అయితే జీవో ద్వారా గుర్తించని చారిత్రక కట్టడాల జాబి తాను తొలగించారన్నారు. ఈ సందర్భంగా ధర్మాసనం జోక్యం చేసుకుంటూ విచార ణ నిర్వహణలో ఎలా జోక్యం చేసుకోవచ్చో చెప్పాలని ప్రశ్నించింది. న్యాయవాది సమాధానమిస్తూ కక్షిదారు హైకోర్టు వెలువరించిన తీర్పును ప్రస్తావించారు. కక్షిదారు భవనాన్ని కూల్చి కొత్తగా నిర్మించాలన్న ప్రభుత్వ విధాన నిర్ణయంలో తాము జోక్యం చేసుకోలేమని చెబుతూనే వారి త్రక కట్టడాల ప్రాముఖ్యతను వివరించినట్లుగా... ఈ తీర్పును పరిశీలిం చిన ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకుందన్నారు. ఇప్పుడు కూడా అడ్వొ కేట్ జనరల్ చారిత్రక కట్టడాల ప్రాముఖ్యతను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ల లన్నారు. దీనిపై ఖుదావరుూ వాదనలు కొనసాగనున్నాయి.

ఎస్టీ రిజర్వేషన్ల పెంపు కోసం గవర్నర్‌ను కలుస్తాం

మాజీ ఎంపీ రవీంద్రనాయక్

జమ్మికుంట, సూన్‌టుడే: రాష్ట్రంలో గిరిజనుల రిజర్వేషన్లను 6 నుంచి 9.08 శాతానికి పెంచేందుకు కేంద్రం ఇచ్చిన మార్గదర్శకాలు, హైకోర్టు ఆదే శాలు రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మాజీ ఎంపీ రవీంద్రనా యక్ అన్నారు. కేంద్రం, హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలని కోరుతూ. . గవర్నర్, కేసీఆర్‌లను కలుస్తామని తెలిపారు. మంగళవారమిక్కడ తెలం గాణ లంబాడీ గిరిజన క్రాంతి యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలోరవీంద్రనాయక్ మాట్లాడారు. గిరిజన సంఘ మంబలి ఏర్పాటుచేయడంతోపాటు సమావేశాన్ని నిర్వహించేందుకు గవ ర్నర్ చర్లపల్లి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ లంబాడీ గిరిజన జాయింట్ యాక్షన్ కమిటీ వైర్మన్ విజయ్‌కుమార్ నాయక్ పాల్గొన్నారు.

ఎంఎన్‌జేలో ఒప్పంద ఆచార్యుల వేతనాలు పెంపు

ఈనాడు, హైదరాబాద్: ఎంఎన్‌జే కేన్సర్ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఒప్పంద ఆధ్యాపకుల వేతనాలను పెంచుతూ వైద్యఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి శాంతికుమారి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఐదుకే వరకూ ఒప్పంద ప్రాతిపదికన నియమితులైన సహాయ ఆచార్యులకు రూ.49,500 చొప్పున నెలకు చెల్లిస్తుండగా.. వారి వేతనాన్ని రూ.1.25 లక్షలకు పెంచారు. కేన్సర్ వైద్య నిపుణుల కొరత దృష్ట్యా ఆచార్యులను, సహ ఆచార్యులను ఒప్పంద ప్రాతిపదిక నియమించుకోవడానికి ప్రభుత్వం అనుమతించింది. సహ ఆచార్యులకు నెలకు రూ.1.50 లక్షలు, ఆదార్యులకు రూ.1.90 లక్షల చొప్పున వేతనాన్ని నిర్ణయించింది.

గోమాతను వధిస్తే కఠిన చర్యలు: హోంమంత్రి

పండరాల్ వారదర్, సూన్‌టుడే: బక్రీద్ సందర్భంగా ఆవు మాంసాన్ని ఖుర్బానీగా వేడలకు పంచవద్దని దానికి బదులు గొర్రె, మేక లను వధించి ఆ మాంసాన్ని ఖుర్బానీగా ఇవ్వాలని హోంమంత్రి మహ మూద్ అలీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని రామ్‌గోపాల్‌పురలో తెరాస సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కొన్ని మతాలు ఆవును గోమాతగా పూజిస్తాయని, వాటిని మనం గౌరవించాలన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఆవులను తరలించినా, వధించినా కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు.

మూడేళ్లలో రూ.2,200 కోట్ల ఆదాయం

ఖనిజాభివృద్ధి సంస్థ ప్రగతి ఇదీ..

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ మూడేళ్లలో రూ.2,207.78 కోట్ల ఆదాయం సాధించి సరికొత్త రికార్డును సొంతం చేసుకుందని సంస్థ వైర్మన్, శాసనమండలి సభ్యులు శేరి సుబ్బా రెడ్డి వెల్లడించారు. సంస్థ వైర్మన్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించి మూడేళ్ల పూర్తిసందర్భంగా మంగళవారం ఎండీ సువీర్ జైన్, డైరెక్ట మబ్లూర్, ఖనిజాభివృద్ధి సంస్థ ఉద్యోగులు ఆతిసంచనలు తెలిపారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి సంస్థ ప్రగతి వివరాలను వివరించారు. "2007-08 నుంచి 2013-14 వరకూ రూ.39.69 కోట్లున్న సంస్థ ఆదాయం ఐదో 2016 నాటికి రూ.535.43 కోట్లకు చేరింది. 2016 నుంచి ఈ ఏడాది జులై 10వ తేదీ నాటికి రూ.2,207.78 కోట్ల ఆదాయం ఏర్పడింది. ఇసుక పాలసీతో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచింది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన ఆ శాతంతో ఖనిజాభివృద్ధి సంస్థ వృద్ధికి సావనం కృషి చేశా. నాలుగేళ్లలో 4 కోట్ల 30 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక సరఫరా చేశాం. దీంతో రూ.2,753. 09 కోట్ల ఆదాయం వచ్చింది. మంచిర్యాల జిల్లా మేదారంలో 797 హెక్టా ర్లలో బ్రైమ్ స్టోన్ గనులను టరియల్ సంస్థకు లీజుకు ఇవ్వాం. ఆ సంస్థ రూ.2,000 కోట్ల పెట్టుబడి పెట్టింది. దీంతో 4 వేల మటుబాలకు ప్రత్యక్ష, 20 వేల మందికి పరోక్ష ఉపాధి లభిస్తోంది. వీటితో రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థకు ఏటా రూ.8.4 కోట్ల ఆదాయం వస్తోంది" అని వివరించారు.

32,008 గృహాల నీర్మాణం

రాష్ట్రవ్యాప్తంగా 32,008 రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాన్ని వంద శాతం పూర్తి చేశామని తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఎండీ చిత్రా రామచంద్రన్ తెలిపారు. మరో 92,306 ఇళ్ల నిర్మాణం 90 శాతం పూర్తయిం దని, 55,764 గృహాల నిర్మాణం వివిధ దశల్లో జరుగుతోందని వివరించారు. గుత్తేదారులకు బిల్లుల చెల్లింపులో పారదర్శకత, ఖజానాదారీతనం కోసం ఆన్‌లైన్ ప్రాజెక్ట్ మానిటరింగ్ సిస్టం (ఓపీఎంఎస్) తీసుకువచ్చామన్నారు. బిల్లుల సమర్పించిన 15 రోజుల్లో జిల్లా కలెక్టర్ల ద్వారా డబ్బులు విడుదల చేస్తున్నట్లు చెప్పారు. పనులను వేగవంతం చేసేందుకు ప్రత్యేక కార్యాచర ణతో ముందుకు వెళ్తున్నామని మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. ◆ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లు: 2,80,616 ◆ నిర్మాణం ప్రారం భించిన గృహాలు: 1,79,078 ◆ ఇప్పటివరకు చేసిన ఖర్చు: రూ.6,141 కోట్లు

ఆవురావురంటూ తాగేస్తోంది

ఖమ్మం జిల్లా రమునాథ పాలెం మండలం రేగుంటల లక్ష గ్రామంలో ఓ గోమాత తన పాలు తానే తాగుతూ అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. గ్రామానికి చెందిన రైతు యందవల్లి సత్యనారా యణకు చెందిన ఆవు గత కొన్ని రోజులుగా ఇలా ప్రవర్తి స్తోంది. ఏడాది క్రితం ఈ ఆవు దూడను తనింది. దూడ గత కొన్ని రోజులుగా తల్లి నుంచి పాలు తాగడం మానేసింది. దీంతో తన పాలు తానే తాగడం లవ వాటు చేసుకుంది. సూక్ష్మ స్థాయి పోషకాల లోపంతో పశువులు ఇలా ప్రవర్తిస్తుంటాయని స్థానిక పశువైద్యాధికారి డా.కె.కిశోర్ తెలిపారు. పోషకాలను అందించడం, పొదుగుకు మంచూరు చేసిన ఆవు పాలను ద్వారా తగ ఆలవాటును మాన్పించవచ్చని ఆయన వివరించారు.

– సూన్‌టుడే, రమునాథపాలెం

బ్రేక్ దర్శనాలకు ప్రత్యామ్నాయం ఏంటి?

తితిదే తర్జనభర్జన

తిరుమల, సూన్‌టుడే: తిరుమల శ్రీవారి వీఐపీ బ్రేక్ దర్శనం టికెట్ల విభజన రద్దుకు నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయాలపై తితిదే కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం వీఐపీ బ్రేక్ దర్శనం టికెట్లు ఎల్-1, ఎల్-2, ఎల్-3 అని మూడు రకాలుగా ఉన్నాయి. ఈ మూడు రకాల టికెట్లు ఉన్న భక్తులకు కొన్ని తేదీలలో దర్శనం భాగ్యం కల్పిస్తున్నారు. బ్రేక్ దర్శనం టికెట్లను విభజించడంపై విమర్శలువెల్లువెత్తుతున్నాయి. అందరూ రు.500 చెల్లించి టికెట్లు కొంటున్నా... ఎల్-1 వారికి ప్రాధాన్యమిస్తున్నారని ఆధ్యంతరాలు వ్యక్తమవుతు న్నాయి. ఈ విభజనపై రాష్ట్ర హైకోర్టులో విచారణ జరు గుతోంది. ఈ తరుణంలో టికెట్ల విభజనను రద్దు చేయాలని తితిదే నిర్ణయించింది. సూచన విధానం ఖరు టికెంది రోజుల్లో (బుధ లేదా గురువారం) అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. ఈ విషయాన్ని తితిదే అధ్య క్షుడు వై.వి.సుబ్బారెడ్డి కూడా స్పష్టం చేశారు.

పాత విధానం ఏమిటి?: ఎసిమిదేళ్లకు ముందు వీఐపీ దర్శనం టికెట్లు అందరికీ ఒకే విధానంలో జారీ చేసేవారు. ప్రముఖులు వచ్చే సమయం

నేడు సుప్రీంకోర్టు కీలక తీర్పు

- అసమ్మతి ఎమ్మెల్యేల రాజీనామాలపై కొన్ని గంటల్లో స్పష్టత!
- కన్నడనాట పతాకస్థాయికి ఉత్కంఠ
- బిక్కుబిక్కుమంటున్న నేతలు

ఈనాడు డిజిటల్ – బెంగళూరు

కర్ణాటక ఎమ్మెల్యేల రాజీనామాలపై సుప్రీంకోర్టు తీర్పు బుధవారానికే వాయిదా పడింది. తమ రాజీనామాలను ఆమోదించేలా స్పీకర్‌ను ఆదేశించాలంటూ కాంగ్రెస్- జేడీఎస్ అసమ్మతి ఎమ్మెల్యేలు రెండు విడతలుగా సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ వేసిన విషయం విదితమే. ఈ అంశంపై గత శుక్రవారం సుప్రీంకోర్టు విచారించింది. మంగళవారానికి వాయిదా పడిన విచారణను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగోయ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం కొనసాగించింది. మూడు పక్షాల న్యాయవాదులు దాదాపు నాలుగు గంటలపాటు సుదీర్ఘ వాదనలు వినిపించారు. స్వచ్ఛందంగా, స్వప్రయోజనాలతో రాసిన రాజీనామా ప్రతులను అందజేసినా కేవలం సంఖ్యాబలం కోల్పోతున్న ప్రభుత్వాన్ని రక్షించేందుకే స్పీకర్ ఆలస్యం చేస్తున్నారని ఆయన తరఫు న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదించారు. ప్రభుత్వంలో కొనసాగలేమని చెబుతున్న ఎమ్మెల్యేలకు రెండు మార్లు విప్ ఎందుకు జారీ చేశారని ప్రశ్నించారు. ఈ తరుణంలో ధర్మాసనం సంధిస్తూ స్పీకర్ ఇలానే చేయాలని కోర్టు సూచించలేదు' అని వ్యాఖ్యానించింది. రాజీనామాలపై స్పీకర్ ఆలస్యంగా లేరని ఆయన పక్షాన అభిషేక్ మను సింఘ్వి తెలిపారు. ఇప్పటికే ఈ రాజీనామాలపై విచారణ మొదలైందన్నారు. ఈనెల 11నే మళ్లీ రాజీనామా చేసినా ఇంతవరకు ఏం చేస్తున్నారని దేవీఖన్నిస్ గొగోయ్ ప్రశ్నించటంతో రాజీనామా.. అనర్హతలను వేర్వేరుగా చూడాల్సి ఉందని సింఘ్వి వివరించారు. స్పీకర్‌కే ఎంతో అనుభవముందని.. రాజీనామా, అనర్హతలపై రేపే నిర్ణయం తీసుకోగలరని తెలిపారు. ఒక వేళ ఆయన దారి తప్పితే జోక్యం చేసుకోండని విన్నవించారు. ఇది కేవలం స్పీకర్, సుప్రీంకోర్టుకు సంబంధించిన వ్యవహారం కాదని.. ఓ మాజీ ముఖ్యమంత్రి, ముఖ్యమంత్రికి మధ్య పోరు అని ముఖ్యమంత్రి తరపు న్యాయవాది రాజీవ్‌ధవన్ వివరించారు. వక్రీగత ప్రయోజనాలతోనే వారంతా రాజీనామాలు చేశారని, వాటిని అంగీకరించి పార్టీ పిరాయింపుల చట్టాన్ని నిర్వీర్యం చేయొద్దని అభ్యర్థించారు.

మంగళవారం బెంగళూరు త్యాగరాజనగరలోని దత్తాత్రేయ ఆలయంలో సీఎం కుమారస్వామి

ఖిన్న అంతాలు చర్చ..

ఈ వ్యవహారాన్ని రెండు రాజ్యాంగ సంస్థల మధ్య పోరాటంగా న్యాయనిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ విచారణలో గతంలో సుప్రీంకోర్టు ముందుకు వచ్చిన వివిధ రాష్ట్రాల కేసులకు భిన్నమైన అంశాలు చర్చకు వచ్చాయి. రాజీనామాలు అంగీకరించేలా ఆదేశించాలంటూ ఏ రాష్ట్ర ఎమ్మెల్యేలూ సుప్రీంకోర్టును ఆశ్రయించకపోవడం ప్రస్తావనార్హం.

రాజ్యాంగబద్ధంగానే వ్యవహరిస్తున్నా: స్పీకర్

తాను సుప్రీంకోర్టును నవాలు చేసేంత పెద్దవాడిని కాదని స్పీకర్ కె.రమేశ్‌కుమార్ మంగళవారం ప్రతిస్పందించారు. ఆయన తన స్వగ్రామం అడ్డగరెలో మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగానే తాను వ్యవహరిస్తున్నానన్నారు. 'బుధవారం సుప్రీంకోర్టు తీర్పు వస్తుంది. అంతవరకు మాట్లాడను. నా నోరు మాత్రమే పెద్దది. పనులు నిబంధనల మేరకే ఉంటాయి' అని స్పష్టం చేశారు.

ఎస్‌బీఐ విచారణకు హాజరైన ఎమ్మెల్యే

రాజీనామా చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లో ఒకరైన రోష న్‌బేగ్‌ను ప్రత్యేక విచారణ బృందం(ఎస్‌ఐటీ) సోమవారం రాత్రి అదుపులోకి తీసుకుంది. ఐఎంఏ కేసుకు సంబంధించి ఇప్పటికే నోటీసులు అందుకున్న ఆయన రెండుసార్లు విచారణకు హాజరుకాలేదు. సోమవారం విమానాశ్రయం నుంచి ఆయన ముంబయికి వెళుతున్నారన్న సమాచారాన్ని అందుకున్న ఎసిపీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం విచారణ తర్వాత ఆయన్ను విడిచిపెట్టారు.

కాళేశ్వరం జలజాతరలో మాట్లాడుతున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, చిత్రంలో మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యేలు

కాళేశ్వరం.. తెలంగాణకు జలహారం

మంచిర్యాల, కుమురం భీం జిల్లాలకు

నీళ్లు అందేలా కృషి చేస్తా: మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

చెన్నూరు గ్రామీణం, సూస్టుడే: ఆపర భగీరథుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అయితే దీక్షతో చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు జల హారంగా మారుతుందని రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మంచిర్యాల, కుమురం భీం జిల్లాలకు కాళేశ్వరం నీళ్లు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆధ్వర్యంలో మంగళవారం మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలంలోని సుందరశాల సమీపంలో నిర్వహించిన 'కాళేశ్వరం జలజాతర' (సామూహిక వన భోజనాలు)కు మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, కొప్పుల ఈశ్వర్ హాజరై మాట్లాడారు. మంచిర్యాల- భూపాలపల్లి జిల్లాల సరిహద్దున గోదావరి నదిపై నిర్మించిన అన్నారం బ్యారేజీ వద్దకు కాళేశ్వరం జలాలు చేరిన సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో జడ్పీ వైస్‌చైర్మన్ల నల్లాల భాగ్యలక్ష్మి, శ్రీహరిరెడ్డి, పుట్ట మధు, ఎమ్మెల్యేలు పురాణం సతీష్, నారదాస లక్ష్మణ్‌రావు, ఎమ్మెల్యేలు నడిపెల్లి దివాకర్‌రావు, ఆత్రం సక్కు, కె.చందర్, నల్లాల ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

రెండు రోజుల్లో సుందిళ్లకు కాళేశ్వరం జలాలు

మంథని, మహదేవ్‌పూర్, కాళేశ్వరం, సూస్టుడే: కాళేశ్వరం జలాలు మరో రెండు రోజుల్లో పెద్దపల్లి జిల్లా సుందిళ్ల జలాశయంలోకి చేరనున్నాయి. అన్నారం పంపుహౌస్ ఆపరేట్ కెనాల్ హెడ్‌రెగ్యులేటర్ వరకు నీరు చేరింది. క్రమంగా నీటిమట్టం పెరుగుతుండటంతో నీటిని పంపుహౌస్‌లోకి వదిలేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

తరగతి గదిలో టీచర్లు సెల్‌ఫోన్లు వాడొద్దు

ఈనాడు, హైదరాబాద్: ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తరగతి గదుల్లో మొబైల్ ఫోన్లు మాట్లాడరాదని, అందుకు వీస్తునం జరిగితే చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయ్‌కుమార్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. ఫోన్‌లో మాట్లాడటం వల్ల చదువుపై విద్యార్థులు ఏకాగ్రత కూడా చెబ్బతింటుందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులను మొబైల్ ఫోన్లు తెచ్చుకోవడానికి అనుమతించరాదని కమిషనర్ ఆదేశించారు. కొందరు ఉపాధ్యాయులు తరగతిగదిలో ఫోన్లు మాట్లాడుతున్నట్లు పత్రికల్లో వార్తలు వస్తూనేవుంటే మరోసారి ఆదేశాలుజారీ చేశారు.

విద్యా సామర్థ్యం తెలుసుకునేందుకు పరీక్ష

ఈనాడు, హైదరాబాద్: తరగతికి తగిన విద్యా సామర్థ్యాలు సాధించేందుకు పాఠశాల విద్యాశాఖ 'మూలాల్లోకి వెళ్దాం' పేరిట కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గత ఏడాది వరకు విద్యా సంవత్సరం ప్రారంభంలో చదవడం, రాయడం, అర్థ గణితంలలో 60 రోజులపాటు ప్రత్యేక తరగతులు నిర్వహించేవారు. ఈసారి మూలాల్లోకి వెళ్లాం పేరిట విద్యార్థిని తర గతికి తగ్గ విద్యా సామర్థ్యాలు ఉన్నాయా లేవో తెలుసుకునేందుకు ఈనెల 17, 18 తేదీల్లో ప్రాథమిక పరీక్ష(బేస్‌లైన్ టెస్టు) నిర్వహిస్తారు. 3వ తరగతి నుంచి 8వ తరగతి వరకు ప్రతిభ్, ఎడ్యుడెక్ పోరాలల్లో ఈ పరీక్ష ఉంటుంది. 17న ఉదయం తెలుగు, మధ్యాహ్నం గణితం, 18న ఉదయం ఆంగ్ల పరీక్ష నిర్వహిస్తారు. సాధించిన మార్కుల ప్రకారం ఎ, బి, సి గ్రేడ్ల ఇచ్చి తర్వాత ప్రత్యేక తరగతులు నిర్వహిస్తారు.

ఇంటర్ మెరిట్ ఉపకార వేతనాలకు దరఖాస్తులు

ఈనాడు, హైదరాబాద్: ఇంటర్ ఉత్తీర్ణులై ఉన్నత విద్య చదువుతున్న వారు కేంద్ర మానవ వనరుల శాఖ అందించే మెరిట్ స్కాలర్‌షిప్‌ల కోసం ఆక్టోబరు 31లోపు దరఖాస్తు చేసుకోవాలని ఇంటర్ బోర్డు కార్యదర్శి ఆశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రానికి చెందిన 2,570 మందికి ఉపకార వేతనాలు అందిస్తారు. తాత్కాలికంగా ఎంపికైన విద్యార్థుల జాబితాను ఇంటర్‌బోర్డు వెబ్‌సైట్ tsbie.ccg.gov.inలో ఉంచామని, వారు scholarships.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇక గతంలో ఎంపికైన వారి ఉపకార వేతనం రెన్యువల్ లేక కూడా తుది గడువు ఆక్టోబరు 31వ తేదీ అని తెలిపారు.

వారి జీతం ఏడాదికి రూ.4.1 లక్షలు

సీజీఐటీ నుంచి ఐదుగురు విద్యార్థుల ఎంపిక

ఈనాడు, హైదరాబాద్: సీబీఐటీ బీటెక్ కంప్యూటర్ సైన్స్ చదువుతున్న ఐదుగురు విద్యార్థులు ఏడాదికి రూ.41 లక్షల వేతనంతో మైక్రోసాఫ్ట్ ఇండియా ఆర్ అండ్ డీ సెంటరకు ఎంపికయ్యారు. ఇది 41 ఏళ్ల సీబీఐటీ చరిత్రలోనే ఆత్యధిక వార్షిక వేతన ప్యాకేజీ అని కళాశాల కృష్ణ, ప్రాంగణ నియామకాల అధికారి డాక్టర్ ఎన్.వీ.ఎస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన వారిలో చంద్రమౌళి, వైష్ణవి పల్లూరి, చింతా ప్రీతమ్, పి.ఆంజిత, కృష్ణ శ్రీ సోమేపల్లి ఉన్నారు. ఈ ఏడాది మొత్తం 100 కంపెనీల్లో 1205 మంది ఉద్యోగాలకు, 400మంది ఇంటర్న్‌షిప్‌లకు ఎంపికయ్యారని తెలిపారు.

వనిత గృహాల్లో అగ్నిప్రమాదాలు జరగొద్దు: కొప్పుల

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రభుత్వ వనిత గృహాల్లో అగ్ని ప్రమాదాలు ఆస్కారం ఉండొద్దని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆన్నారు. ప్రమాదాల నివారణకు శాశ్వత ప్రాతిపదిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఎలక్ట్రికల్ ఇంజినీర్లు, ఫైర్ సేఫ్టీ అధికారులతో బుధవారం ఏర్పాటు చేసిన 15 రోజుల్లో సంక్షేమ వనిత గృహాల్లో తనిఖీ చేసి, వివరాలు సేకరించాలని సూచించారు. అవసరమైన చోట నూతన వైరింగ్, ఇతర సదుపాయాలు కల్పించాలని, జిల్లాల స్థాయిలో అగ్నిప్రమాద నివారణ పరికరాలను సమకూర్చుకోవాలని చెప్పారు. ఖమ్మంలో విద్యార్థిని అగ్ని ప్రమాదంలో మృతి చెందడం తనను తీవ్రంగా కలిచివేసిందన్నారు. బాధిత కుటుంబానికి ఐతక ముందు ప్రకటించిన పరిహారాన్ని రూ.5 లక్షలకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయాలని ఎస్సీ సంక్షేమ శాఖ సంచాలకుడిని మంత్రి ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పున రావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, ఐదుకు అవసరమైన నిధులు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి ఓ ప్రకటనలో తెలిపారు.

నేటి నుంచి దోస్త్ ప్రత్యేక విడత ప్రవేశాలు

ఈనాడు, హైదరాబాద్: డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 17 నుంచి ప్రత్యేక విడత రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిర్వహిస్తున్నారు. రిజిస్ట్రేషనకు రూ.400 రుసుం చెల్లించాలి. సంబంధిత కాలపట్టికను డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్-తెలంగాణ (దోస్త్) కన్వీనర్ ఆచార్య ఆర్.లింబాద్రి మంగళవారం ప్రకటించారు. ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారు, ఇప్పటివరకూ దోస్త్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోని వారు, రిజిస్ట్రేషన్ చేసుకున్నా వెబ్ ఆప్షన్లు ఇవ్వని వారు, ఆప్షన్లు ఇచ్చినా సీటు దక్కని వారు తాజాగా వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చని తెలిపారు. దోస్త్ 1, 2, 3 విడతల్లో సీట్లు దక్కినా సెల్ఫ్ రిపోర్ట్ చేయని వారు, ఆన్‌లైన్ ద్వారా సీటు నిర్ధరించుకున్నా కళాశాలల్లో చేరని వారు తాజాగా రిజిస్ట్రేషన్ చేసుకొని ఆప్షన్లు ఇచ్చుకోవాలి.

ఇదీ కాలపట్టిక

- జులై 17–21: రిజిస్ట్రేషన్ల నమోదు
- జులై 17–22: వెబ్ ఆప్షన్ల
- జులై 20: ప్రత్యేక కేటగిరీ ధ్రువపత్రాల పరిశీలన
- జులై 27: సీట్ల కేటాయింపు
- జులై 26–29: ఆన్‌లైన్ ద్వారా కళాశాల రుసుము చెల్లింపు, సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడం, కళాశాలలో రిపోర్టింగ్ చేయడం

విదేశీయుల వీసాలపై పోలీసు నజర్

- గడువు తీరినా స్వదేశాలకు వెళ్లని 23 మంది ఆఫ్రికన్లు

ఈనాడు, హైదరాబాద్, సూస్టుడే, ఆసిఫ్‌నగర్: విద్య, వ్యాపార, పర్యాటక వీసాలపై వారత్వ వచ్చి హైదరాబాద్‌లో ఉంటున్న విదేశీయులపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. హైదరాబాద్ ప్రత్యేక పోలీసు బ్యూరలు, నిహా విభాగం, విదేశీ ప్రాంతీయ నమోదు కేంద్రం అధికారులు రాజధానిలో విదేశీయులుంటున్న ప్రాంతాల్లో మంగళవారం 5 గంటల పాటు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఇళ్ల, మసీదుగళాలకు వెళ్లి వివరాలను సేకరించారు. అనంతరం వారిని మల్లేపల్లిలోని ఓ హాస్టల్ హాల్‌కు తరలించారు. అధ్యుడ 252 మంది విదేశీయుల పాస్‌పోర్టులు పరిశీలించారు. ఇందులో 74 మంది ఆఫ్రికన్ల వీసా గడువు ముగిసినిదిగా గుర్తించారు. వారి వద్ద పత్రాలను పరిశీలించగా.. 23 మందికి పాస్‌పోర్టులు, ఇతర పత్రాలు కూడా లేవని తెలుసుకున్నారు. ఎలాంటి పత్రాలు లేకుండా ఇక్కడ నివసిస్తున్న ఆఫ్రికన్లపై చట్టబద్ధంగా చర్యలు చేపట్టనున్నామని హైదరాబాద్ పోలీసు కమిషనర్ అంజనీకుమార్ తెలిపారు. బోలీఫోర్డ్, మెహిదీపట్నం, ఆసిఫ్‌నగర్, సైఫాబాద్, ఓయూ, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ ప్రాంతాల్లో వీరు కొన్నేళ్ల నుంచి నివసిస్తున్నారన్నారు. ఇండియన్ పాస్‌పోర్టు చట్టం ప్రకారం 28 మందిని హైదరాబాద్‌లోని డిటెన్షన్ కేంద్రానికి పంపుతున్నామని, అనంతరం సొంత దేశాలకు తరలిస్తామన్నారు. వీరిలో దక్షిణాఫ్రికా, సోమాలియా, యెమన్, ఇథ్యో దేశాల వారున్నారని వివరించారు.

ఆలమట్టిలోకి తగ్గిన వరద

ఈనాడు, హైదరాబాద్: కృష్ణానదీ పరీవాహక ప్రాంతంలో వర్షాలు తగ్గడంతో ఆలమట్టి డ్యాంలోకి వచ్చే నీటి ప్రవాహం మంగళవారం ఉదయం 8 గంటలకి వచ్చే నీటి ప్రవాహం 82,808 క్యూసెక్కులుగా ఉంది. సోమవారం కంటే సుమారు 2 వేల క్యూసెక్కులు తగ్గింది. ఆలమట్టి నుంచి దిగువకు 33,128 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ఈ ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 129.72 టీఎంసీలు కాగా మంగళవారం సాయంత్రానికి నీటి నిల్వ 104.96 టీఎంసీలకు చేరింది. నారాయణపూర్ డ్యాంకు వరద తగ్గుముఖం పట్టింది. సోమవారం 43 వేల క్యూసెక్కుల ప్రవాహం ఉండగా మంగళవారం 40వేల క్యూసెక్కులకు పరిమితమైంది. నారాయణపూర్ డ్యాంలో 37.64 టీఎంసీలకుగాను 30.36 టీఎంసీలకు నీటి నిల్వ చేరింది. ఆలమట్టి, నారాయణపూర్ డ్యాంలు నిండినివే జూరాలప్రాజెక్టుకు నీరు మళ్లింది.

ద్విచక్రవాహనాలు ఢీకొని ముగ్గురు యువకుల దుర్మరణం

భీమేష్ ★ నిరంజన్ ★ జీకాన్

భానాపూర్ గ్రామీణం, సూస్టుడే: నిద్రమ్మం, అతి వేగం ముగ్గురు ఇంటర్ విద్యార్థులను బలితీసుకున్నాయి. నిర్మల్ జిల్లా భానాపూర్ మండలంలోని తర్లపాడు గ్రామశివారులో మంగళవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురు యువకులు అసువులు బాశారు. మరో ఇద్దరు గాయపడ్డారు.భానాపూర్ మండలంలోని సత్తనపల్లి గ్రామానికి చెందిన కళ్లెడ భీమేష్ (20), రానవేని నిరంజన్ (17)లు సత్తనపల్లి నుంచి తర్లపాడు వైపు ద్విచక్రవాహనంపై వెళ్తున్నారు. ఆదే సమయంలో భానాపూర్ నుంచి సత్తనపల్లి వైపు మరో ద్విచక్రవాహనంపై జీకాన్ (19), అమాన్, వంశీ అనే ముగ్గురు ప్రయాణిస్తున్నారు. ఈ రెండు వాహనాలు ఎదురెదురుగా ఆతి వేగంతో ఢీకొన్నాయి. అవి గాల్లోకి ఎగిరి కింద పడ్డాయని ప్రత్యక్ష సాక్షి ఒకరు తెలిపారు. రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతున్న క్షతగాత్రులను అంబులెన్సులో భానాపూర్ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే కొన ఊపిరితో ఉన్న భీమేష్, నిరంజన్‌లు ఆక్కడ మృతిచెందారు. నిర్మల్ ఆస్పత్రికి తరలిస్తుండగా జీకాన్ మృతిచెందాడు. అమాన్, వంశీలు చీవ్రంగా గాయపడ్డారు.

తెలంగాణకు గిరిజన వర్సిటీ ఏది?

- రాజ్యసభలో నిలదీసిన తెరాస ఎంపీ కేశవరావు

ఈనాడు, దిల్లీ: ఏపీ పునర్వ్యవజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో కేంద్రీయ, గిరిజన విశ్వవిద్యాలయాల ఏర్పాటుకు బిల్లు ప్రవేశపెట్టారని, అదే పేజీలో తెలంగాణలో ఈ వర్సిటీల ఏర్పాటు గురించి కేంద్రానికి కనిపించలేదా అని తెరాస ఎంపీ కేశవరావు ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ విశ్వవిద్యాలయాల ఏర్పాటుకు సంబంధించి మంగళవారం రాజ్యసభలో కేంద్రీయ వర్సిటీల బిల్లు సవరణపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. విద్యాసంస్థలకు సంబంధించి తెలంగాణకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకపోవడంపై నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుచేయాలని ఏర్పాటు చేయొచ్చని, గిరిజన వర్సిటీని ఆదిలాబాద్‌లో ఏర్పాటు చేయాలని కోరామన్నారు. చట్టంలో పొందుపరిచినప్పటికీ పొందుపరచనివి ఆస్తి ఏపీకి ఇస్తామని భాజపా సభ్యుడు జీవీఎల్ అంటున్నారని, ఏపీకి ఇస్తామని భాజపా ఏపీలో ఒక్క సీటు కూడా గెలవలేకపోయిందని కేశవరావు వ్యాఖ్యానించారు. హెచ్‌సీయూలో రిస్టర్ విధానం, రిజర్వేషన్ల అమలు చేయడం లేదని, వాటిపై దృష్టి సారించాలని కోరారు. ఆర్థిక్సెస్ సేవల్లో ఉన్న వారిని పీసీని చేస్తున్నారన్న కేశవరావు వ్యాఖ్యలపై భాజపా సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో గిరిజన వర్సిటీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం స్థలం కేటాయించలేదని కేంద్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ మంత్రి రమేశ్ పోక్రియాల్ పేర్కొన్నారు.

విమానాశ్రయాలు ఏర్పాటు చేయాలి

ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా సవరణ బిల్లుపై జరిగిన చర్చలో తెరాస ఎంపీ బండా ప్రకాశ్ మాట్లాడారు. కొత్తగూడెం, వరంగల్, ఆదిలాబాద్, నిజామాబాద్‌లలో విమానాశ్రయాలు ఏర్పాటు చేయాలని దీమాండ్ చేశారు.

'స్వదేశ్ దర్శన్'గా తెలంగాణకు రూ.183.40 కోట్లు

స్వదేశ్ దర్శన్ పథకం కింద తెలంగాణకు మొత్తం రూ.183.40 కోట్లను విడుదల చేసినట్లు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి ప్రహ్లాద్ సింగ్ పటేల్ తెలిపారు. రాజ్యసభ సభ్యుడు దర్శన్ శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానమిస్తూ.. సంబంధిత రాష్ట్రాల నిధుల వినరాలు వెల్లడించారు. 2015-16లో మహబూబ్‌నగర్ జిల్లా సమగ్రాభివృద్ధి పథకానికి రూ.73.30 కోట్లు, 2016-17లో గిరిజన సర్క్యూట్ (ములుగు- లక్ష్మవరం-మేదారం-తాడ్వాయి-దామెరవాయి-మల్బూర్-బొగత జలపాతం అభివృద్ధి)కి రూ.65.27 కోట్లు, 2017-18లో హెరిటేజ్ సర్క్యూట్‌లకు (బుద్ధిస్ట్‌పాం హెరిటేజ్ సర్క్యూట్, తది తరులకు) రూ.44.83 కోట్లు కేటాయించామన్నారు.

రైతు ఆత్మహత్యలపై సమాచార లేమి

- లోక్‌సభలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

ఈనాడు, దిల్లీ: వ్యవసాయంలో తీవ్రంగా నష్టపోయి రోజుకు 30మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆన్నారు. ఆయన లోక్‌సభలో వ్యవసాయం, రైతు సంక్షేమం పద్దుపై చర్చలో మాట్లాడారు. 'భాజపా నేతృత్వంలోని ప్రభుత్వం వ్యవసాయాన్ని, రైతులను చిన్నచూపు చూస్తోంది. 2018-19 బడ్జెట్‌లో వ్యవసాయానికి రూ.75,753కోట్లు కేటాయించారు. సవరించిన బడ్జెట్‌లో దాన్ని రూ.59వేల కోట్లు చేసి ఆందులో రూ.22వేల కోట్లు వ్యయం చేయలేదు. కేంద్రం వద్ద రైతు ఆత్మహత్యల వివరాలు లేవు. 2016 నుంచి ఎన్‌సీఆర్‌బీలో రైతు ఆత్మహత్యలు నమోదు చేయడం లేదు. కౌలురైతులకు ప్రయోజనం కల్పించలేదు రుణ బ్యాంకు రుణాలు దక్కడం లేదు. పెట్టుబడికి వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. పంటలు దక్కనప్పుడు ఆఖులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. 2022నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని 2016-17 బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. ఈ మూడేళ్లలో సామాజిక, ఆర్థిక సర్వేల్లో ఎక్కడా రైతు ఆదాయం పెరిగినట్లు నమోదుకాలేదు. నిర్మాణాత్మక కార్యక్రమాలు చేపట్టకుండా రైతుల ఆదాయం రెట్టింపు ఎలా చేస్తారో చెప్పాలి. నిజామాబాద్‌లో పసుపుబోర్డు ఏర్పాటు చేస్తామని ఎన్నికల ప్రచారంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ప్రకటించారు. వెంటనే ఏర్పాటు చేయాలి. వ్యవసాయ యంత్రాలు, ట్రాక్టర్లు, ఎరువులు, పురుగుమందులపై జీఎస్‌టీని తొలగించాలి. లేదా తక్కువ శ్లాబుకు పరిమితం చేయాలి' అని ఉత్తమ్ అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ్ ప్రస్తావించిన జీఎస్టీ అంశంపై సభ్యులతోపాటు సభాపతి స్థానంలో ఉన్న భర్తృహరి మెహతాజీ ఆయన్ను అభినందించారు.

పోలీసుశాఖలో భారీగా బదిలీలు?

- కిందిస్థాయి సిబ్బంది వివరాల సేకరణకు ఆదేశాలు

ఈనాడు, హైదరాబాద్: క్షేత్రస్థాయిలో పోలీసుల బదిలీలకు రంగం సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఏఎస్సై ఆ కిందిస్థాయి సిబ్బందికి సంబంధించిన వివరాలను కోరుతూ ఉన్నతాధికారులు మంగళవారం అన్ని జిల్లాల ఎస్పీలు, కమిషనర్లకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాల వారీగా ఈ జాబితా సిద్ధమైన తర్వాత బదిలీలు చేపట్టే అవకాశం ఉంది. పోలీసు వ్యవస్థలో మార్పు తీసుకొచ్చే ఉద్దేశంతోనే కిందిస్థాయి సిబ్బందికి బదిలీలకు బ్రేకులు తొలగించి ట్రాన్సఫర్లు తెలుస్తోంది. పోలీసు శాఖ పనితీరులో కింది స్థాయి సిబ్బంది పాత్ర కీలకం. నేరాల దర్యాప్తు, నిహా, బందోబస్తు వంటివన్నీ వీరి ద్వారానే అమలవుతుంటాయి. ఈ మధ్యకాలంలో వీరి పనితీరు విమర్శలకు దారితీస్తోంది. పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారని, గతంలో మాదిరిగా పనిచేయడం లేదనే అవాలు ఉంది. జబ్‌ వల సిరుర్ కాగజ్‌నగర్‌లో అటవీశాఖ అధికారిణి అనిత పై దాడి జరుగుతున్నా పక్కనే ఉన్న పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించడం వివాదాస్పదమైంది. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని కిందిస్థాయి సిబ్బంది ప్రక్షాళనకు పోలీసుశాఖ నడుం బిగించింది. కానిస్టేబుల్ అయితే ఐదేళ్లు, హెడ్‌కానిస్టేబుల్ నాలుగేళ్లు, ఏఎస్సై మాదేళ్లకు మించి ఒకే దగ్గర పనిచేస్తున్న వారి జాబితా జిల్లాల వారీగా తయారు చేసి పంపాలని ఉన్నతాధికారులు జారీ చేసిన ఆదేశాల్లో పేర్కొన్నారు.

రాజానలను తనిఖీ చేయనున్న డీజీపీ

పోలీసు వ్యవస్థను పటిష్ఠపరిచేందుకు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా డీజీపీ మహేందర్‌రెడ్డి స్వయంగా రాష్ట్రంలోని రాజానలు తనిఖీ చేయనున్నారు. స్టేషన్లలో ఉన్న పరిస్థితి, సిబ్బంది పనితీరును పరిశీలించనున్నారు. జబ్‌వల ఆయన హైదరాబాద్‌లోని పంజాగుట్ట రాజాను ఆర్థరాత్రి ఆకస్మికంగా తనిఖీ చేసిన విషయం తెలిసిందే. దాదాపు 3 గంటలకుపైగా స్టేషన్లో ఉన్న ఆయన సిబ్బంది పనితీరుపై ఆసంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని చందానగర్ పోలీస్‌స్టేషన్‌ను పరిశీలించారు. ప్రజలతో సన్నిహిత సంబంధాలు నెలకొల్పేలా స్టేషన్‌ఘోరస్థ పోలీసింగ్‌కు ప్రాధాన్యం ఇవ్వాలని, అవసరమైన పనులన్నిపై సమకూర్చుతూనే క్షేత్రస్థాయిలో ఐకాక ఆశించిన ఫలితాలు రావడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. స్టేషన్‌ఘోరస్థ పోలీసింగ్‌ను కొందరు సరిగా అర్థం చేసుకోవడం లేదని, పీటర్నిందిని దృష్టిలో ఉంచుకొని డీజీపీనే స్వయంగా పోలీస్‌స్టేషన్లను పరిశీలించనున్నారు. హైదరాబాద్‌లోనైనా, మారుమూల ప్రాంతంలోనైనా బాధితులు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లినప్పుడు ఒకేరకమో సేవలు అందేలా చూసే ఉద్దేశంతో రూపకల్పన చేసిన ఏకరూప పోలీసింగ్ ఎలా అమలవుతుందన్న విషయాన్ని ఆయన పరిశీలించనున్నారు. తొలుత రాజానిలోని మూడు మోడల్ స్టేషన్లలో కొన్ని రాజానలు పరిశీలించిన తర్వాత జిల్లాల పర్యటనకు వెళ్లనున్నారు.

పైసలుంటేనే అంబులెన్స్ కదిలేది

అనుపత్రిలో అసన్నస్థితిలో మైసయ్య

సర్కారీ వైద్యం కోసం వచ్చే నిరుప